# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, ఆగస్టు 22, 2014

**FRIDAY, THE 22ND AUGUST, 2014**

14వ శా.స. 2 వ సమావేశం, వాల్యూం 2 నంబరు -4

**14TH L.A. II – SESSION, VOL—2 NO - 4**

శక సంవత్సరం-1936, శ్రావణం -31

**31-Sravana, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(రెండవ సమావేశము : నాల్గవ రోజు )**

**శుక్రవారం, ఆగస్టు 22, 2014**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | సభాపతిచే ప్రకటన (కోత ప్రతిపాదనల స్వీకరణ గురించి) | ..... | 5 |
| 3. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మరియు సమాధానములు | ..... | 5–38 |
| 4. | వ్యవసాయ బడ్జెట్ సభకు సమర్పణ | ..... | 39–58 |
| 5. | సభ కార్యక్రమము | ..... | 59–61 |
| 6. | స్వల్పకాలిక చర్చ (శాంతి భద్రతలు) | ..... | 61–97 |
| 7. | సభ వాయిదా | ..... | 97 |

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## 14వ శాసనసభ, 2వ సమావేశం

## శుక్రవారం, 22వ తేది ఆగస్టు 2014

(సభ ఉదయం గం.09.00లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

MR.SPEAKER: I have an announcement to make.

**ANNOUNCEMENT**

I am to announce to the House that Cut Motions on Demands for Grants for 2014-2015 will be received up to 5.00 p.m. on 23-8-2014.

**Now, we will go to the Question Hour.**

**Question No.31 (124) Minister for Women Development and Child Welfare.**

ప్రశ్న నెంబరు.124 (31)

**సర్వశ్రీ/శ్రీమతి ఉప్పులేటి కల్పన, ఈశ్వరి గిడ్డి, విశ్వాసరాయి కళావతి, ఆర్.కె.రోజా, గౌరు చరితా రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు.**

**గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) అంగన్‌వాడి వర్కర్ల మరియు సహాయకుల వేతనాలను పెంచే ఏదైన ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) అయితే, ఎప్పటిలోగా వారి వేతనాలను పెంచడమవుతుంది?

ఇ) వారి సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

**మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత) :**

అ) ప్రస్తుతం అంగన్‌వాడి వర్కర్లు (ఎ.డబ్ల్యు.డబ్ల్యు.లు) మరియు అంగన్‌వాడీ సహాయకులకు (ఎ.డబ్ల్యు.హెచ్.లు) చెల్లిస్తున్న గౌరవ వేతనాల రేట్లు ప్రస్తుతం ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| i) అంగన్‌వాడి వర్కర్లు | – ఐసిడిఎస్ క్రింద నెలకు రూ. 3,000/–<br>– సాధారణ రాష్ట్ర ప్రణాళిక నిధుల క్రింద రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నెలకు రూ.1,200/–<br>**మొత్తంః నెలకు రూ.4,200/– లు.** |
| ii) మినీ ఎ.డబ్ల్యు.డబ్ల్యు.లు | – ఐసిడిఎస్ క్రింద నెలకు రూ. 2,250/–<br>– సాధారణ రాష్ట్ర ప్రణాళిక నిధుల క్రింద రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నెలకు రూ.950/–<br>**మొత్తంః నెలకు రూ.3,200/– లు.** |
| iii) అంగన్‌వాడి సహాయకులు (ఎ.డబ్ల్యు.డబ్ల్యు.లు) | – ఐసిడిఎస్ క్రింద నెలకు రూ. 1,500/–<br>– సాధారణ రాష్ట్ర ప్రణాళిక నిధుల క్రింద రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నెలకు రూ.700/–<br>**మొత్తంః నెలకు రూ.2,200/– లు.** |

ఈ సందర్భంగా, మహిళాభ్యుదయ, శిశు సంక్షేమ శాఖ కమీషనరు సాధారణ రాష్ట్ర ప్రణాళిక నిధుల క్రింద ఎ.డబ్ల్యు.డబ్ల్యు.లు, చిన్న ఎ.డబ్ల్యు.డబ్ల్యు.లు మరియు

ఎ.డబ్ల్యు.హెచ్.లకు అదనంగా నెలకు రూ.800/- చొప్పున గౌరవ వేతనాన్ని పెంచాలని ఒక ప్రతిపాదనను సమర్పించారు. ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

ఆ) ఇది వర్తించదు.

ఇ) లేదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు)ః అధ్యక్షులకు, మా ప్రియతమ నాయకులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి, సభలోని నా తోటి శాసనసభ్యులందరికీ నా నియోజకవర్గం ప్రజలందరికీ నమస్కారములు. కార్యకర్తలలో, గ్రామాలలో పేద కుటుంబాలకు తల్లిలాంటి పాత్ర అంగన్‌వాడి పోషిస్తున్నది. ప్రతి కుటుంబంలో తల్లి ఎలాంటి పాత్ర పోషిస్తుందో అలాంటి పాత్రను అంగన్‌వాడీ పోషిస్తూ, గ్రామంలోనున్న పేద పిల్లలకు పౌష్టికాహారలోపం లేకుండా వారి ఆరోగ్యం, ఎదుగుదల, 1 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్, గర్భిణీ స్త్రీల రక్షణ, నర్సింగ్ మదర్స్ సంరక్షణ చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం వారు పోరాడుతున్నారు. ఆర్థికశాఖమంత్రి గారు బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు మాట్లాడుతూ 'ఒక జాతి సాధించిన ప్రగతిని ఆ జాతికి చెందిన స్త్రీ ప్రగతిపై అంచనా వేయబడుతుంది'ని డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన అంశాన్ని గుర్తుచేశారు. ఆ దిశగా మహిళా సాధికారతకు కట్టుబడి ఉంటామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. మ్యానిఫెస్టోలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరుస్తామని, కార్యకర్తల వేతనాలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఈ రోజు మంత్రివర్యులు మాట్లాడుతూ ఆ ప్రతిపాదన పరిశీలిస్తున్నామన్నారు. ఎప్పటిలోగా కార్యకర్తల వేతనాలు పెంచుతామనే విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఫిబ్రవరి 2014లో వారు 13 రోజులు నిరవధిక నిరాహారదీక్షలు, ఉద్యమాలు చేసినపుడు. . . . .

MR.SPEAKER: Please raise your question.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు)ః మేము డిమాండ్ చేసేదేమంటే వారు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నారు. అదే విధంగా ప్రభుత్వ కార్యక్రమం ఏది వచ్చినా వారు ముందుండి చేస్తుంటారు. ఉదాహరణకు బిఎల్‌వోలుగా, ప్రభుత్వ జనాభా గణన పనులు, ఇతర సర్వేలు వారు చేస్తూ ఉంటారు. గతంలో రెండుసార్లు రూ.700/-వేతనాలు పెంచిన ఘనత శ్రీ రాజశేఖర్ రెడ్డి గారికి దక్కింది. అదే విధంగా, టి.డి.పి. హయాంలో వారి వేతనం పెంచకపోగా, హక్కులకోసం పోరాడేవారి మీద లాఠీఛార్జి చేయించడం, భాష్పవాయువు

ప్రయోగించడం, గుర్రాలతో తొక్కించడం కూడా జరిగింది. వారిపై అక్రమ కేసులు కూడా బనాయించారు.

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరం)

ఈ రోజు మేమడుగుతున్నాం సార్. వాళ్ళు చేసే సేవకు కనీస వేతనం పదివేలు ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అప్పుడే వాళ్ళకి న్యాయం చేసినట్లవుతుంది. ఎందుకంటే కూలీలకు కూడా రోజుకు రూ.350/- నుండి రూ.400/- వరకు ఇస్తున్నారు. అలాంటిది, సమాజానికి ఎంతో సేవ చేసే మహిళలకి కనీసం రూ.10,000/-లు కూడా ఇవ్వకపోతే చాలా అన్యాయం అవుతుంది. కాబట్టి ఈ దిశగా గౌరవ మంత్రివర్యులు గారు తగు చర్యలు చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా, ఫిబ్రవరి-14న వాళ్ళు 13 రోజుల పాటు... (బెల్)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంప్లీట్.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు): సార్... నిరవధిక నిరాహార దీక్ష చేసినప్పుడు హెల్పర్స్‌కి, మినీ వర్కర్స్‌కి కూడా ఇంక్రిమెంట్‌లు ఇస్తామన్నారు. ఆ ఇంక్రిమెంట్‌లు ఇస్తారా లేదా అని గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను. అదేవిధంగా వారికి గ్రాట్యుటీ చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తున్నాము. అంతేకాదు, పెన్షన్ రూ.1,000/- ఇప్పిస్తామని చెప్పి, ఆ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అప్పట్లో చెప్పడం జరిగింది. దానిపై ఏమైనా నిర్ణయం తీసుకున్నారా అని అడుగుతున్నాం. చాలా అంగన్‌వాడీ పాఠశాలలను అద్దె భవనాలలో నడుపుతున్నారు. వాటికి కావలసిన అద్దె కూడా ప్రభుత్వమే చెల్లించాలని కోరుతున్నాము. ఒక సూచనను గౌరవ మంత్రివర్యులకు చేయదలచాం. పిల్లలకు సాయంత్రం పూట స్నాక్స్ కింద శనగలు, కుర్‌కురేను పౌష్టికాహారం కింద అందిస్తున్నారు. మేము అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించినప్పుడు ఆ కుర్‌కురేను తినడం జరిగింది. పెద్ద పెద్ద గోనె సంచుల్లో ఉన్నాయి. అవి ఎన్ని రోజుల నుంచి ఉన్నాయో, ఎన్ని రోజులు వస్తాయో తెలియదు గానీ, నోట్లో పెట్టుకుంటే తుప్పుపట్టిన వాసన రావడం జరిగింది. అది పిల్లల ఆరోగ్యానికి మంచిది కాదు కాబట్టి, వాటిని మాన్పించి వాటి బదులు మంచి ఆరోగ్యకరమైన పదార్థాలను అందించే దిశగా మంత్రివర్యులు చర్యలు చేపట్టాలని మేము కోరుతున్నాం.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి): అధ్యక్షా, వాళ్ళు అడిగిన ప్రశ్న వేరు. కాని వాళ్ళేమో రాజకీయాల్లోకి వెళ్ళిపోతున్నారు. ప్రధానంగా అంగన్‌వాడీ వర్కర్ల వేతనాలు పెంచుతారా, లేదా అని అడిగారు. ఆ ప్రశ్నకు మేము సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర విభజన వల్ల మనం ఇబ్బందుల్లో ఉన్నాం. ఒకదాని తరువాత ఒకటిగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఈ విషయంలో చాలా ఖచ్చితంగా ఉన్నారు. గ్రామాల నుండి గౌరవ సభ్యుల నుండి చాలా సమస్యలు మా దృష్టికి వస్తున్నాయి.

ఏవైనా ఆథరైజ్డ్‌గా ఉంటే ఇవ్వండి.  ప్రభుత్వం తరపున ఖచ్చితంగా మేము చర్యలు తీసుకుంటాం. ఇంకా ఇంక్రిమెంట్స్, గ్రాట్యుటీ, అంగన్‌వాడీ భవనాల గురించి ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టులు మొత్తం 254 ఉన్నాయి. ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు 48,399 ఉన్నాయి. అదేవిధంగా మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 6,625 ఉన్నాయి. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు 55,024 ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రక్క రాష్ట్రాల్లో కూడా ఒకసారి పరిశీలించి, వీలైనంతగా వారికి న్యాయం చేయాలని సూచించడం జరిగింది. ఆవిధంగా మేము ముందుకు వెళుతున్నామని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాం.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (పాలకొండ): నాకు మొట్టమొదటిసారిగా అవకాశం ఇచ్చినందుకు మీకు నమస్కారములు తెలియజేసుకుంటున్నాను. అలాగే మా గౌరవ అధ్యక్షులకు, సహచర సభ్యులందరికీ కూడా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీలో ఇచ్చే వేతనాలు రూ.3,200/-లు అని చెప్పడం జరిగింది. కానీ, చాలా మంది వర్కర్స్‌కు రూ.2,200/- మాత్రమే ఇస్తున్నారని నాకు లేఖపూర్వకంగా తెలియజేశారు. అదే విధంగా గత మే నెలనుండి బి.ఎల్.ఓ.ల పనిగంటలు ఉ.9.00 గంటల నుండి సా.4.00ల వరకు పెంచడం జరిగింది. ఇది వారికి చాలా కష్టతరమవుతున్నది. వారి విధులను సక్రమంగా చేసే విధంగా చూడాలి కాబట్టి, వారి పనిగంటలను తగ్గించాలని వారు కోరుతున్నారు. అదే విధంగా ఇందిరమ్మ అమృతహస్తం పథకానికి ఐ.కె.పి. ద్వారా, మీ శాఖ ద్వారా కొంత డబ్బులు ఇవ్వడం జరుగుతోంది. ఇవి సక్రమంగా అందక పోవడంవల్ల వాళ్ళు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి, ఇవి సక్రమంగా అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

...

అలాగే  అమృత హస్తం పథకం కింద గర్భిణీ  స్త్రీలకు, బాలింతలకు  మూడు కేజీల చొప్పున సన్న బియ్యం, కేజీ కందిపప్పు ఇస్తామన్నారు. అయితే  సన్న బియ్యానికి బదులుగా రేషన్ బియ్యమే ఇస్తున్నారని చెబుతున్నారు.  బియ్యం, పప్పులు వాళ్లకే నేరుగా ఇవ్వమని కోరుతున్నారు. అలాగే పెన్షన్లు, రిటైర్‌మెంటు బెనిఫిట్స్ కూడా పెంచాలని కోరుతున్నారు. అంగన్‌వాడీ వర్కర్ల యొక్క వేతనాల, సౌకర్యాల, రిటైర్‌మెంట్ బెనిఫిట్ల పెంపు మరియు సర్వీసు క్రమబద్ధీకరణ  మొదలైనవన్నీ వారు కోరుతున్నారు.  ఇవన్నీ ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టారు కాబట్టి, వాటన్నిటిపై తగిన చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

శ్రీమతి ఆర్.కె.రోజా (నగరి):  అధ్యక్షా,  ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసే సమయానికి రాష్ట్ర విభజన ప్రకటన రావడం జరిగింది.  రాష్ట్ర విభజన జరిగితే రాష్ట్రం డెఫిసిట్‌లో వుంటుందని తెలిసినా కూడా, ఆచరణ సాధ్యం కాని హామీలను తమ మేనిఫెస్టోలో

పొందుపరచి, ఇవ్వాళ, ప్రతి దానికీ బడ్జెట్ లోటు వుందని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయడం సబబు కాదు. ఈ అంగన్‌వాడీ వర్కర్లకు న్యాయం చెయ్యాలంటే లోటు బడ్జెట్ అని చెబుతున్నారు. ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత అంగన్‌వాడీ వర్కర్ల మీద, హెల్పర్ల రాజకీయ కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్న పరిస్థితి వుంది.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ రీడ్ ది క్వశ్చన్ అండ్ రెయిజ్ యువర్ సప్లిమెంటరీస్.....

శ్రీమతి ఆర్.కె.రోజా (నగరి): ఆ రోజున తమ ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల్ల వేతనాలు పెంచుతామని, సర్వీసులను క్రమబద్దీకరిస్తామని క్లియర్‌కట్‌గా చెప్పి ఇవ్వాళ పరిశీలిస్తామంటే అన్యాయం చెయ్యడమే. ఇది ఎంత వరకు న్యాయం అధ్యక్షా? అలాగే గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అంగన్‌వాడీ వర్కర్లకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామని, ఇళ్లు కట్టిస్తామని చెప్పి జీవో నెం.7 ను విడుదల చేయడంజరిగింది. ఆ జీవో అప్పుడు అమలు చేయలేదు. ఆ జీవో ప్రకారం కనీసం ఇప్పుడైనా వాళ్లకు ఇళ్లు కట్టించి యిచ్చే ప్రయత్నం చేస్తారా లేక దానిని కూడా ఎన్నికల వాగ్దానంలాగా గాలికొదిలేస్తారా లేక దానిని కూడా పరిశీలిస్తామని చెబుతారా, ఏం చేస్తారో చెప్పాలని గౌరవ మంత్రి గారిని నేను కోరుతున్నాను.

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలు)

(వైయస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం): చంద్రబాబు నాయుడుగారు పదేళ్ల క్రితం ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మాటిచ్చారట? మధ్యలో ఈ పదేళ్ల కాలంలో ఏం చేశారండీ మీరు? ఏంటమ్మా మాట్లాడడానికి కూడా ఒక పద్ధతి ఉండాలి కదా? రోజాగారూ, మొన్నటి వరకు మీరు తెలుగుదేశం పార్టీలో వున్నారు. తెలుగుదేశం పార్టీలో వున్నప్పుడు, రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలిగా వున్నారు. అది మరచిపోతున్నారు మీరు.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, వుయ్ స్టేజ్ వాకౌట్ ఆన్ దిస్ ఇష్యూ. మేము సింపుల్‌గా స్ట్రెయిట్‌గా అడిగిందేమంటే, మీరు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు కాబట్టి అంగన్‌వాడీ వర్కర్ల వేతనాలు పెంచడానికి ప్రభుత్వపరంగా ఏమి చేస్తారని మేం అడిగాం (ఆ సందర్భంగా తెలుగుదేశం ఎన్నికల మేనిఫెస్టోకి సంబంధించిన జిరాక్స్ ప్రతులను సభలో చూపించారు). మీ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చారు. కాని బడ్జెట్‌లో దానికి సంబంధించి ఎటువంటి ప్రతిపాదనలూ చేయలేదు. గౌరవ మంత్రి గారిని మా సభ్యులు

దానిగురించి ప్రశ్నిస్తే రాష్ట్రం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో వుంది కాబట్టి పరిశీలిస్తామంటున్నారు. దానికి ప్రొటెస్ట్‌గా వుయ్ ఆర్ స్టేజింగ్ వాకౌట్ అధ్యక్షా (ఆ సందర్భంగా సభలో వున్న వైఎస్సార్సీపీ సభ్యులందరూ వాకౌట్ చేసి బయటికి వెళ్లిపోయారు.)

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావుపేట): అధ్యక్షా, గౌరవ సభ్యురాలు రోజా గారిని నేను ఒకటి అడుగుతున్నాను. రోజా గారు ఒకప్పుడు రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రానికి పట్టిన శని అన్నారు. ఆ మాట మరచిపోయి ఇప్పుడు ప్రతిపక్షంలో వున్నారు కాబట్టి, ఏదో మాట్లాడాలని ఇలా మాట్లాడుతున్నారు. అట్లాగే ప్రతిపక్ష సభ్యులు కూడా ప్రతిపక్షంలో వున్నారు కాబట్టి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదో మాట్లాడాలని మాట్లాడుతున్నారు. వాళ్లంతా ఒకప్పుడు రాజశేఖర రెడ్డి గారిని విమర్శించిన వాళ్లే. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యంగా నేను ఎమ్మెల్యే అయిన తరువాత నేను గమనించిందేమిటంటే అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించబడుతున్న భవనాలు చాలా చోట్ల శిథిలావస్థలో వున్నాయి. అక్కడ చిన్న చిన్న శిశువుల సంరక్షణ చేపడుతున్నారు కాబట్టి శిథిలావస్థ భవనాలనుంచి వాటిని మంచి భవనాలకు మార్చాలని నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీవారు క్వశ్చన్స్ అడిగారు. మంత్రి గారు పూర్తిగా సమాధానం చెప్పకుండానే వాళ్లు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. అంటే వాళ్ల నాయకత్వం ఎలాంటి పరిస్థితిలో వుందో అర్థం చేసుకోవాలి. మేం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టామని అన్నారు. అవును. మేం తప్పనిసరిగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన మాట నిజమే. అంగన్‌వాడీ వర్కర్స్‌కి వేతనాలు పెంచాల్సిన అవసరం తప్పనిసరిగా వుంది. అట్లాగే అంగన్‌వాడీ వర్కర్స్ కూడా సక్రమంగా పనిచేసి, పేదవారికి సహాయపడవలసిన అవసరం కూడా ఉంది. అయితే మేం ఒక్కొక్కటి చొప్పున అన్ని డిపార్టుమెంట్లను రివ్యూ చేసుకుంటూ వస్తున్నాము. వారికసలు తెలియదు. ఐఏఎస్ ఆఫీసర్లు లేరు. ప్రిన్సిపల్ సెక్రటరీలు ఒక్కొక్కరు పది డిపార్టుమెంట్ల చొప్పున చూస్తున్న పరిస్థితి వుంది. ఇవన్నీ రివ్యూ చేస్తున్నాము. మీరు మాకు చెప్పవలసిన అవసరం లేదు. మేము ఏదైతే మ్యానిఫెస్టోలో ఇచ్చామో, తప్పనిసరిగా చంద్రబాబు నాయుడుగారు వాటిని అమలుచేస్తారు. మీరుకూడా అందుకు సహకరించవలసి వుంటుంది. మొట్టమొదటి సమావేశం నాలుగవరోజే మీరు అమలు చేయలేదు కాబట్టి, మేం వాకౌట్ చేసి వెళ్లిపోతామంటే ప్రజలు నవ్వుతున్నారు. మీరు తెలుసుకోండి ముందు. మీరు తెలుసుకొని ప్రవర్తిస్తే మీకు మేలు జరుగుతుందని నేను సలహా ఇస్తున్నాను.

శ్రీమతి పీతల సుజాత(చింతలపూడి): అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్లు కేంద్ర ప్రభుత్వ గైడ్‌లెన్స్ ప్రకారం కేవలం హానరోరియం వర్కర్స్ మాత్రమే. ఇక గౌరవ సభ్యురాలు అడిగిన వివరాల ప్రకారం సొంత భవనాలలో నడుపబడుతున్న అంగన్‌వాడీ కేంద్రాలు 1234. కమ్యూనిటీ హాల్స్‌లో నడుపబడుతున్నవి 8, 147. అద్దె భవనాల్లో నడుపబడుతున్నవి 34,053

వున్నాయి. మేం ప్రభుత్వంలోకి వచ్చి రెండు నెలలు పూర్తయింది. మేం ఒకటి తరువాత ఒకటి చొప్పున రివ్యూ చేసుకుంటూ వస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అన్నీ పటిష్టం చెయ్యాలనే పట్టుదలతో వున్నారు. మే ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామన్న ఉద్దేశంతోనే ప్రజలు మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. వాళ్లు అంతా దోచుకుంటారన్న ఉద్దేశంతోనే వాళ్లను అక్కడ కూర్చోబెట్టారు. మేం కమిట్‌మెంట్‌తో పని చేసి మా హామీలను నిలబెట్టుకుంటామన్న ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఒక కమిట్‌మెంటుతో పని చేయడానికి సిద్ధంగా వున్నాము. రాష్ట్రం విడిపోయిన తరువాత ఆర్థిక పరిస్థితి డెఫిసిట్‌లో వుంది కాబట్టి ఒక దాని తరువాత ఒకటి చొప్పున మా హామీలను నిలబెట్టుకుటాము.

...

ప్రతిపక్ష నాయకులు అది గుర్తుపెట్టుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయాక శేషాంధ్రప్రదేశ్‌కు లోటు ఉంది. దానికి అనుగుణంగానే ఒక్కొక్కటి అమలుచేస్తున్నాం. ప్రత్యేకంగా అంగన్‌వాడీ వర్కర్లకు మేము మేనిఫెస్టోలో పెట్టామో, వాటినన్నింటిని తప్పనిసరిగా చేస్తాం. మాకు అంగన్‌వాడీ వర్కర్ల మీద ప్రేమ, అభిమానం ఉన్నాయి. ప్రభుత్వ కార్యక్రమాల్లో వారు చురుగ్గా పాల్గొంటున్నారు కాబట్టి ప్రభుత్వం వారి సేవలను గుర్తించింది. అందుకు అనుగుణంగా మేం ముందుకు వెళతాం. అంగన్‌వాడీ వర్కర్లకు ఇండ్ల స్థలాల మంజూరు విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అందుకు ముఖ్యమంత్రిగారు కూడా సిద్ధంగా ఉన్నారు.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు(టెక్కలి): అధ్యక్షా, ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన విషయం ఒకటి ఉంది. ఈ రాష్ట్రంలో అంగన్‌వాడీ వర్కర్లు సరైన భవనాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి చోట్ల అధికారులు స్థలం కేటాయిస్తే ఉపాధి హామీ పథకం కింద భవనాలు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తుంది. దానిని ఉపయోగించుకోవాలని కోరుతున్నాను.

**ప్రశ్న నెంబరు.64(32):**

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎం .ఎల్.ఏ.**

**గౌరవనీయులైన దేవాదాయశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) 2015, జూలై నుండి ప్రారంభమవుతున్న గోదావరి పుష్కరాలను సందర్శించే కోట్లాది భక్తులకు సమకూరుస్తున్న సదుపాయాల వివరాలు ఏమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాలరావు):**

అ) 2015, జూలై నుండి ప్రారంభమయ్యే గోదావరి పుష్కరాలకు వచ్చే కోట్లాది భక్తులకు స్నానఘట్టాలను మెరుగుపరచడం, ఉండడానికి ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, తాగునీరు సదుపాయాలు, స్నానఘట్టాలకు వెళ్ళే రోడ్ల మెరుగుదల, ప్రత్యేక బస్సులు, ప్రత్యేక రైళ్ల ఏర్పాట్లు, వైద్యం వంటి అన్ని సదుపాయాలను సమకూర్చడమవుతుంది.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్): అధ్యక్షా, గోదావరి పుష్కరాలు 2015 జూలై 15వ తేదీన ప్రారంభమవుతున్నాయి. గతంలో జరిగిన పుష్కరాలకు రాజమండ్రిలో 12 రోజులలో సుమారు రెండు కోట్ల మంది పుణ్యస్నానాలు చేయడానికి, కర్మకాండలు నిర్వహించడానికి వచ్చారు. ఇపుడు ఇంకా మెరుగైన రవాణా సౌకర్యాలు పెరగడం, ప్రచారం కూడా బాగా పెరగడంతో రాబోయే పుష్కరాలకు దాదాపు ఐదారు కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశముంది. గత పుష్కరాల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఒక చిన్న సంఘటన కూడా జరగకుండా భారతదేశంలో మొట్టమొదటిసారిగా బ్రహ్మాండంగా నిర్వహించారు. అయితే ఇపుడు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలను మెరుగుపరచాల్సిన అవసరముందని మంత్రిగారు గమనించారా? ఎందుకంటే ముఖ్యంగా రాజమండ్రి, కొవ్వూరు గోదావరి నదికి రెండువైపులా ఉన్నాయి. అలాగే పశ్చిమ గోదావరిలో పోలవరం నుంచి నర్సాపురం వరకు, తూర్పు గోదావరి జిల్లాలో పురుషోత్తపట్నం నుంచి అంతర్వేది వరకు గోదావరి నదికి రెండువైపులా భక్తులు పుణ్యస్నానాలు చేస్తారు. గోదావరి నదికి రెండువైపులా చాలా చారిత్రాత్మక దేవాలయాలున్నాయి. వాటిలో కొన్నింటిని పునర్నిర్మించినా ఇంకా అనేక దేవాలయాలను చక్కగా తీర్చిదిద్దాల్సిన అవసరముంది. ఆ విషయాన్ని గమనించారా? మహారాష్ట్రలోని నాసిక్‌లో గత పుష్కరాల సందర్భంలో కేవలం ఇరవై, ముప్పై వేల మంది మాత్రమే పుణ్యస్నానాలు చేశారు. వచ్చే సంవత్సరం జరగనున్న పుష్కరాలకు మహారాష్ట్ర ప్రభుత్వం పెద్దయెత్తున ప్రచారం చేస్తున్న విషయాన్ని గమనించారా? ఎందుకంటే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణాలో కూడా పుష్కరాలకు ఏర్పాట్లు చేశారు. నేనొకటే కోరుతున్నాను. రాజమండ్రి, కొవ్వూరులో పుణ్యస్నానాలు చేసే భక్తుల కోసం గతంలో 32 రోడ్లు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ పెట్టారు. ఇపుడు మరికొన్ని రోడ్లను విశాలం చేయాల్సిన అవసరముందనే విషయం గమనించారా? రాజమండ్రి నగరంనుంచి వస్తున్న మురికినీరు రాజమండ్రి నగరానికి మంచినీటిని అందించే పథకానికి ఎగువన ఉన్నది. ఎపుడైనా తాగునీరు కలుషితమై అంటువ్యాధులు తీవ్రంగా ప్రబలే అవకాశముంది. మురుగునీటిని మళ్లించే కార్యక్రమం ఏమైనా చేస్తారా? ఇక్కడే సభలో మున్సిపల్ శాఖ మంత్రి గారు కూడా ఉన్నారు కాబట్టి ఆ విషయం కూడా స్పష్టం చేయాలని కోరుతున్నాను. అలాగే మంచినీటి పైపులైన్లు కూడా మార్చాల్సిన అవసరంతోబాటు మంచినీటి సరఫరా మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. అలాగే ఐదారు కోట్ల మంది భక్తులు పుష్కరాలకు వచ్చే అవకాశం

ఉన్నందున కొత్త ఘాట్ల నిర్మాణం చేయాల్సిన అవసరముంది. అందుకోసం ఎలాంటి చర్యలు చేపడతారో తెలియజేయాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు(తాడేపల్లిగూడెం): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినవన్నీ ప్రభుత్వం పరిశీలిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అందుకోసం మంత్రుల బృందంతో కమిటీని వేసింది. ఈ కమిటీ అధికారులతో కలిసి రాజమండ్రిని సందర్శించి సమీక్షించింది. అలాగే ఉభయ గోదావరి జిల్లాలలో నాతోబాటుగా, స్థానిక శాసనసభ్యులు, దేవాదాయ కమీషనర్, ఇతర అధికారులు పర్యటించి పరిశీలించడం జరిగింది. దేవాలయాల పునరుద్ధరణ విషయంలో గౌరవసభ్యులు చెప్పిన విషయాలను పరిగణనలోకి తీసుకుంటాం. పుష్కరాలకు ఐదారు కోట్ల మంది భక్తులు రావచ్చునని అంచనా ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా కొత్తగా మరికొన్ని స్నానఘట్టాలను ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఆ సమావేశంలో మంత్రుల బృందం జరిపిన సమీక్షలో పార్కింగ్, శానిటేషన్‌తోబాటు గౌరవసభ్యులు ప్రస్తావించిన మురుగునీటి అంశాన్ని కూడా పరిశీలించడం జరిగింది. ఈ విషయంలో గౌరవసభ్యులు సూచించిన ప్రతి విషయంలో కూడా శ్రద్ధ పెట్టి పూర్తి సదుపాయాలతో రాబోయే పుష్కరాలను ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్): అధ్యక్షా, భారీ ఎత్తున నిర్వహించనున్న పుష్కరాలకు వివిధ శాఖలైన నీటిపారుదల, రోడ్లు భవనాలు, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖల మధ్య సమన్వయంకోసం ఏవరైనా ప్రత్యేకాధికారిని నియమించి కార్యాచరణ ప్రణాళిక అమలుచేసే అవకాశముందా? దానిని ఏమైనా పరిశీలించారా? ఎందుకంటే ఎగ్జిక్యూషన్‌లో ఉన్నతాధికారి ఉండాల్సిన అవసరముంది. ఆ అంశమేమైనా పరిశీలిస్తారా?

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు(తాడేపల్లిగూడెం): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన సూచనలను పరిశీలించి ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుంది.

**ప్రశ్న నెం.119 (33)**

**సర్వశ్రీ/శ్రీమతి... కోన రఘుపతి, ఈశ్వరి గిడ్డి, ఆదిమూలపు సురేష్, ఎం.ఎల్.ఏ.లు**

**గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) రాష్ట్రంలోని విద్యార్థులకు చాలినంత సంఖ్యలో పాఠ్యపుస్తకాలను, యూనిఫాంలను సరఫరా చేయని విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే అందుకు గల కారణాలేమిటి?

**మానవ వనరుల శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):**

అ) లేదండీ. 2014-15 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ/జడ్‌పిపి/ ఎంపిపి/ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 46,06,822 మంది విద్యార్థుల కోసం ప్రభుత్వం మొత్తం 2.94 కోట్ల పాఠ్యపుస్తకాలను సరఫరా చేయడమైంది. విద్యార్థులు ముందుగా సంసిద్ధులు కావడానికి వీలుగా 7 నుంచి 10వ తరగతుల వారికి పాఠ్యపుస్తకాలను పాఠశాలల ముగింపు రోజుననే విద్యార్థులకు సరఫరా చేయడమైంది. 1 నుంచి 6వ తరగతి వరకు పాఠశాలలు తిరిగి ప్రారంభమైన తరవాత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడమైంది.

2013-14 సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో (ప్రభుత్వ/జడ్‌పిపి/ ఎంపిపి) 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న బాలలకు తగినన్ని యూనిఫాంలను పంపిణీ చేయడం జరిగింది. 2014-15 సంవత్సరానికి యూనిఫాంల సరఫరా ప్రాసెస్‌లో ఉంది. 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న 33,24,989 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలను సరఫరా చేయడమవుతున్నది. రూ.132.99 కోట్ల బడ్జెట్‌ను కేటాయించడమైంది. పాఠశాలల నిర్వహణ కమిటీలకు 50 శాతం బడ్జెట్‌ను ఇదివరకే విడుదల చేయడమైంది. ఈ కమిటీలు పాఠశాలలకు యూనిఫాం క్లాత్‌ను సరఫరా చేయడం కోసం ఆప్కోకు ఇండెంట్ పెడుతున్నాయి. ఇది ఆగస్టు 2014లో ప్రారంభమైంది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

...

శ్రీ కోన రఘుపతి (బాపట్ల): అధ్యక్షా, ఇంకా ఇప్పటికి కూడా ఇంగ్లీషు మీడియం స్కూళ్లకు టెక్స్ట్‌బుక్స్ అందని మాట వాస్తవమా, కాదా అనే విషయాన్ని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఇంకా కొన్ని చోట్ల సిలబస్ మారినప్పటికీ, పాత సిలబస్ పుస్తకాలనే కొన్ని స్కూళ్లకి సరఫరా చేసినట్లు గమనించాము. సర్వశిక్షా అభియాన్ క్రింద ప్రభుత్వం యూనిఫారాలు ఇస్తోంది. గతంలో పత్రికల్లో కూడా దీని మీద కథనాలు వచ్చాయి. సరియైన గైడ్‌లైన్సు ఇవ్వకుండా ఆప్కో పేరు మీద మనం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ దళారులు దాంట్లో ప్రవేశించి కంపెనీల పేర్ల మీద కొటేషన్లు ఇవ్వడం, తక్కువ నాణ్యత కలిగిన క్లాత్‌ని ఇవ్వడం అక్కడ జరుగుతోంది. దీని మీద చాలా కథనాలు కూడా వచ్చాయి. ఆ క్లాత్ సరఫరా చేసేటప్పుడు క్లాత్

మీద స్పష్టంగా కంపెనీ పేరు ఉండాల్సి వున్నప్పటికీ ఆ జాగ్రత్తలు తీసుకోలేదు. ఆప్కోని ఖచ్చితంగా ప్రోత్సహించాలి. రూ.133 కోట్లు ప్రభుత్వం నుంచి ఆప్కోకు నిధులు వస్తున్నాయి. ఇప్పటికే 50 శాతం నిధులను విడుదల చేశామని చెబుతున్నారు. ఆ క్రమంలో ఆ నిధులు ఆప్కోకు వెళ్లాయా లేదా అనేది గౌరవ మంత్రి గారిని పరిశీలించాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

ఆప్కో నుంచి ప్రస్తుతం ఎటువంటి ఫిర్యాదులు రానప్పటికీ గతంలో తక్కువ నాణ్యత కలిగిన బట్టలు ఇవ్వడం జరిగింది. రెండు జతల బట్టలకు గాను క్లాత్ ఇచ్చి, ఆ రెండు జతల కుట్టుకూలికి గాను రూ.80/- ఇస్తున్నారు. ఇది చాలా తక్కువ. అదే క్రమంలో క్వాలిటీ సరిగా లేని కారణంగా విద్యార్థులు ఆ రెండు జతల బట్టలతో సంవత్సరకాలం ఉండాలంటే కష్టమవుతోంది. చాలా సందర్భాల్లో ఆ క్లాత్ సరిగా లేక, బట్టలు సరిగా వేసుకోలేక ఇతర బట్టల్లో వచ్చినప్పుడు టీచర్లు ఆ విద్యార్థులను చితకబాదిన సందర్భం కూడా మనం పత్రికల్లో చూస్తున్నాం. నేను మీద్వారా మంత్రి గారిని కోరేది ఒక్కటే. వారు సమాధానం చెబుతున్నట్లుగా ఆప్కోకే దీనిని ఇచ్చి మంచి క్వాలిటీ క్లాత్ వచ్చే విధంగా చూడాలి. ఆ క్లాత్ కుట్టుకూలికి ఒక్కో జతకు రూ.40 ఇస్తున్నారు. అది చాలా తక్కువ. దానితో చాలా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి దానిని కూడా పెంచే ఆలోచన చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.శ్రావణ్ కుమార్ (తాడికొండ)ః అధ్యక్షుల వారికి నమస్కారం. గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా ఈ సంవత్సరం ఏడో తరగతికి ముందుగానే పుస్తకాలు సరఫరా చేశారు. మిగతా తరగతులన్నింటికి కూడా సకాలంలోనే ఈ సంవత్సరం ఇచ్చారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఈ పుస్తకాల సరఫరా మీద గానీ, దుస్తుల సరఫరా మీద గానీ అనేక రకాల ఆరోపణలు సభ్యులు చెప్పినట్లుగా ఉన్నాయి. ఈ సంవత్సరం ఆప్కోకు ఇచ్చామని చెబుతున్నారు. ఆప్కోకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం మంచి నిర్ణయం చేసిందని మంత్రి గారికి తెలియచేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరూ పేదవాళ్లు కాబట్టి ఖచ్చితంగా వారందరికీ సమయానుకూలంగా దుస్తులు సరఫరా చేయాలని, గతంలో అవకతవకలు జరిగాయని పత్రికల్లో వచ్చాయని ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. అవకతవకలు జరిగిన మాట కూడా వాస్తవం. ప్రింటింగ్ లోపాలు గానీ, ప్రింటింగ్ సరిగా రాకపోవడం గానీ, ప్రింటింగ్‌లో ఒక పాఠ్యాంశానికి బదులుగా మరొక పాఠ్యాంశం ఉండటం ఇవన్నీ మనం చూశాము. వీటన్నింటి దృష్ట్యా మంత్రివర్యులను నేను కోరేది ఒక్కటే. సభ దృష్టికి కూడా తీసుకు వస్తున్నాను. గతంలో జరిగిన లోపాల మీద ఏదైనా ఎంక్వైరీని అధికారుల ద్వారా గానీ, లేదా శాసన సభ ద్వారా గానీ వేస్తారా, వేసినట్లైతే నిర్దిష్ట కాల పరిమితిలో ఈ ఎంక్వైరీని పూర్తి చేసి పేదవాళ్లకు చెందాల్సిన పుస్తకాలు సక్రమంగా అందేలా చూడాలని, నాణ్యతా లోపం గల బట్టల విషయంలో స్పష్టంగా కఠినంగా వ్యవహరించాలని బాధ్యుల మీద చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి)ః అధ్యక్షా, సభ్యులు రఘుపతి గారు, శ్రావణ్ గారు చెప్పిన విషయాలను సీరియస్‌గానే తీసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా దీని మీద గతంలో కొన్ని ఆరోపణలు వచ్చిన మాట వాస్తవం. ముఖ్యంగా పుస్తకాలను సకాలంలో సరఫరా చేయలేదని, యూనిఫారమ్స్‌లో క్వాలిటీ లేదని, కుట్లు సరిగా వేయకపోవడం వలన కుట్లు ఊడిపోవడం లాంటి ఫిర్యాదులు వచ్చాయి. వాటిని తప్పకుండా రివ్యూ చేయవలసిన అవసరం ఉంది. అయితే దాంట్లో సమస్య ఏమిటంటే ఎస్ఎస్ఏ గైడ్‌లైన్సు ప్రకారం భారత ప్రభుత్వం దీనిని మానిటరింగ్ చేస్తోంది. రెండు జతలకు స్టిచింగ్ ఛార్జీలకు గాను రూ.80/- కూడా భారత ప్రభుత్వం నిర్ణయించింది. నాణ్యతకు సంబంధించి చెక్ చేయడానికి డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్‌లూమ్స్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఉంది. వాళ్లు కూడా చెక్ చేస్తున్నారు. మిగతా ఎలిగేషన్స్ మీద ఎంక్వైరీ వేస్తే బాగుంటుందని సభ్యులు అడిగారు. తప్పకుండా పరిశీలించి ఏవైనా మేజర్ డీవియేషన్స్ ఉంటే తప్పకుండా ఎంక్వైరీ చేయిస్తాము. దానితోపాటు ఇది ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మంచి కార్యక్రమం కాబట్టి భవిష్యత్తులో మంచి మెసేజ్ ఇచ్చే విధంగా పిల్లలను ప్రోత్సహించేందుకు గాను ఇన్‌టైములో పాఠ్యపుస్తకాలు సప్లై చేయడం గానీ, అలాగే ప్రైవేటు యూనిఫారమ్స్ చూడటానికి చక్కగా ఉన్నాయి. కానీ మనం ఇచ్చే యూనిఫారమ్స్ టిపికల్‌గా లోక్వాలిటీగా కనిపిస్తున్న మాట వాస్తవం. దీనిని భవిష్యత్తులో ఇంప్రూవ్ చేయడానికి భవిష్యత్తులో ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ వేసి ఏ విధంగా దీనిని ఇంప్రూవ్ చేస్తే బాగుంటుందో ఆలోచిస్తున్నాము. తప్పకుండా భవిష్యత్తులో దీనిని మంచిగా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

**ప్రశ్న నెం.77 (34)  శ్రీ గొల్లపల్లి సూర్యారావు, ఎం.ఎల్.ఎ.,**

**గౌరవనీయులైన దేవాదాయశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ః**

అ) దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అర్చకుల వేతనాలను పెంచాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) దీప, ధూప, నైవేద్యాల కోసం చెల్లిస్తున్న మొత్తాన్ని పెంచాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా ;

ఇ) అయితే, పెంచాలనుకునే మొత్తమెంత ; ఎప్పటిలోగా ఆ మొత్తాన్ని చెల్లిస్తారు?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పి.మాణిక్యాల రావు)ః**

అ) ఈ విషయంలో అందిన విజ్ఞాపన పరిశీలనలో ఉన్నది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 కోట్ల మంది తెలుగు ప్రజలున్నారు. మనం నిత్యం దేవుళ్లు, దేవతలు కలిపి సుమారు మూడు కోట్ల మందిని ఆరాధిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో మనకు, మనం విశ్వసించిన ఆధ్యాత్మిక శక్తులకు మధ్య పనిచేస్తున్న వాళ్లను అర్చకులని మనం పిలుస్తుంటాము. వారి యొక్క జీవన స్థితిగతుల గురించి నేను ప్రశ్న అడిగాను. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 6000 మంది అర్చకులున్నారు. అర్చకులకు సంబంధించి చాలా కాలం నుంచి చట్టంలో 65-A అనే క్లాజు ఉంది. ఆ క్లాజును గత ప్రభుత్వాలు గానీ, గతంలో ఉన్న పాలకులు ఎప్పుడూ 65 - A క్లాజు ద్వారా అర్చకులు సంభవిస్తున్న హక్కు భుక్తాలు గానీ, శాలరీస్ గానీ, జీత భత్యాలు గానీ వాటినేమి ఇంప్లిమెంటు చేయలేదు. నిరంతరం ఉదయం నుంచి సాయంత్రం వరకూ దైవ సన్నిధిలో మన పక్షాన రిప్రజెంట్ చేసే అర్చకుల స్థితిగతుల గురించి మన ప్రభుత్వం వారికిచ్చే శాలరీస్‌లో గానీ ఇతర ధూప,దీప, నైవేద్యాల సందర్భంగా వారికి మనం ఇవ్వవలసిన విషయాలు గానీ.....

MR.SPEAKER: Please come to the point.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః బహుశా దేవాలయాల్లో మనం పూజించే ఆధ్యాత్మిక శక్తులు ఆనందంగా సంతోషంగా నిరంతరం ధూప,దీప, నైవేద్యాలతో ఉన్నారంటే దానికి కారణం అర్చకులే. మన భారత భూమి కర్మ భూమి. ఈ భూమి మీద ఎప్పుడైతే పూజలు, పురస్కారాలు, దైవాలకు జరుగుతుంటాయో అప్పుడే మనమంతా సుభిక్షంగా ఉంటామనే నానుడి వేదాల నుంచి మనం నేర్చుకున్నాము.

MR.SPEAKER: Please raise your question.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః ఒకప్పుడు అర్చక వెల్ఫేర్ ఫండ్ అనేది ఒకటుండేది. ఈ వెల్ఫేర్ ఫండ్ నుంచి అర్చకులు మరణించిన సందర్భంలో గానీ వ్యక్తిగతంగా వాళ్ల పిల్లల వివాహాలు, చదువుల సందర్భంలో గానీ ఇతరత్రా సందర్భాల్లో గానీ అర్చక వెల్ఫేర్ ఫండ్ ద్వారా వారికి ఆర్థిక సాయం అందించేవారు. 65-A క్లాజు తప్పకుండా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అర్చకులకు ఉపయోగపడే విధంగా చట్టసభల్లో మనం తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

...

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (పీలేరు)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు చాలా బీద బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన వారు. మనం దర్శనాల నిమిత్తం దేవాలయాలకు వెళ్లినప్పుడు, తృణమోపణమో మనమిచ్చే కానుకుల మీద జీవించే వారే రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నారు. ముఖ్యంగా అర్చకులు అత్యంత దయనీయ స్థితిలో చాలా బీదరికంలో జీవిస్తున్నారు. ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న దూపదీప నైవేద్య కార్యక్రమం పథకం ద్వారా రెండు వేలో, రెండు వేల అయిదు వందలో చెల్లిస్తున్నారు. ఆ మొత్తంలో వెయ్యో, పదిహేను వందలో జీతంగా ఇస్తున్నారు. ఆ ఇచ్చే జీతం కూడా సక్రమంగా రావడం లేదు. చాలా దేవాలయాల్లో ఈ దూపదీప నైవేద్యం కార్యక్రమం అమల్లో లేదు. నేను మంత్రి గారిని తమరి ద్వారా అడిగేదేమంటే భూములు లేని, మాన్యాలు లేని దేవాలయాన్నింటిలో కూడా, దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే అన్ని దేవాలయాలకు కూడా మీరు దూపదీప నైవేద్య కార్యక్రమాన్ని వర్తింపజేస్తారా?

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు(తాడేపల్లిగూడెం) ః అధ్యక్షా, 65-ఏ గురించి ఏదైతే సభ్యులు ప్రస్తావించారో ఈ అర్చక వెల్ఫేర్ ఫండ్ కొనసాగుతుంది. వంద కోట్ల నిధి వెల్ఫేర్ ఫండ్‌లో ఉంది. గత సంవత్సరం రూ.10 కోట్లను అర్చకులకు వారి అవసరాల నిమిత్తం కేటాయించడం జరిగింది. అలాగే, జీతభత్యాలకు సంబంధించి గతంలో జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.261/2002ను అనుసరించి ఏవైతే 6ఏ, 6బి దేవాలయాలు ఉన్నాయో, వాటన్నింటికీ కూడా ఆ పరిధిలో జీతాలను ఇవ్వడం జరుగుతోంది. ఇవి కాకుండా 5603 దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులకు అప్పట్లో దాతలు ఇచ్చిన భూమిని సాగు చేసుకొని దాని ఆదాయాన్ని అనుభవిస్తూ వారు ఆ అర్చకత్వం చేస్తున్నారు. వారి విషయంలో ప్రభుత్వం తరఫు నుంచి ఇంకే రకంగా ఇచ్చే అవకాశం లేదు. అలాగే సభ్యులు అడిగిన దూపదీప నైవేద్యానికి ఇచ్చే రూ.2500లకు సంబంధించి కొన్ని నార్మ్స్ ఉన్నాయి. 30 సంవత్సరాలు దాటి ఉన్న దేవాలయాలు, ఆదాయం లేని దేవాలయాలకు మాత్రమే చట్ట ప్రకారం ఇచ్చే అవకాశం ఉంది. దాని కారణంగా మా పరిశీలనలోకి వచ్చిన అంశాలన్నింటినీ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తూ ఈ పెంపు విషయంలో కూడా పరిశీలిస్తున్నాం ఏదైనా అవకాశం ఉంటే తప్పనిసరిగా పెంచడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

**ప్రశ్న నెం.165 (35)**

**సర్వశ్రీ/శ్రీమతి... చెవిరెడ్డి భాస్కర రెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఆళ్ళ రామకృష్ణా రెడ్డి, ఎమ్.సునీల్ కుమార్, ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్యవిద్యశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) రాష్ట్రంలో కొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ) అయితే, రాష్ట్రంలో కొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ప్రారంభించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

ఇ) ప్రభుత్వం ప్రతి జిల్లాలో కొత్త వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తున్న విషయం వాస్తవమేనా? అయితే, ఆ వివరాలేమిటి?

ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా.కామినేని శ్రీనివాస్)

అ) అవునండీ.

ఆ) విశాఖపట్టణంలో విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ (సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి) నిర్మాణం పురోగతిలో ఉంది.

విజయవాడ మరియు అనంతపురంలలో ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్‌వై) పథకం క్రింద సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలను మంజూరు చేయడమైంది.

ఇ) ఈ తేదీ నాటికి ఎటువంటి కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (చంద్రగిరి)ః అధ్యక్షా, సూపర్ స్పెషాలిటీ అసుపత్రులకు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గానీ, టెక్నాలజీ గానీ, మెడికల్ ఎక్స్‌పెన్సెస్ గానీ now it is becoming a skyrocket. ఇవి సాధారణ ప్రజానీకానికి అందుబాటులో లేవు. సాధారణ ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకురావడానికి మీ దగ్గర ఏమైనా కాన్సెప్ట్ మోడ్ ఉన్నదా అని అడుగుతున్నాను. రెండవది, కొత్త బిల్డింగులను కట్టాలంటున్నారు లోటు బడ్జెట్ అంటున్నారు. దీనికన్నా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా అని అడుగుతున్నాను. మంత్రిగారు ఈమధ్య చెప్పారు, పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ విధానం ద్వారా అన్ని సదుపాయాలు కలిగిన ఆసుపత్రులకు తీసుకురావాలని చెబుతున్నారు. ఆ విధంగా తీసుకురావాలంటే యూనిఫామ్ హెల్త్ కేర్‌కు సంబంధించిన ఫార్ములను మీరేమైనా తయారు చేశారా అని అడుగుతున్నాను. మూడవది, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో క్రొత్త కోర్సులను, సూపర్ స్పెషాలిటీ కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన మీకేమైనా ఉందా? అని అడుగుతున్నాను.

స్పెషలిస్ట్ వైద్యులు, సూపర్ స్పెషాలిటీ వైద్యులు, టెక్నికల్ స్టాఫ్, ప్రస్తుతం పూర్తి స్థాయిలో అందుబాటులో లేదనుకొంటున్నాం. ఆ డెఫిషియన్సీని పూడ్చడానికి మీ దగ్గర ఏమైనా ప్రణాళిక ఉన్నదా అని అడుగుతున్నాను.

రెండు మూడు జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లోనూ కిమ్స్ గానీ మెడికల్ కాలేజీలు గానీ ఉన్నాయి. ఉన్నటువంటి మెడికల్ కళాశాలలను ఇంప్రూవ్ చేయడానికి మీ దగ్గర ఏమైనా ఒక ప్రణాళిక ఉన్నదా అని అడుగుతున్నాను. ఆరోగ్య శ్రీ పథకానికి రూ.500 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. మీరు మరొక మాటను చెప్పారు. ఏమని చెప్పారంటే వంద జబ్బులను ఈ పథకంలోకి తీసుకొస్తాం, రెండు నుండి రెండున్నర లక్షల వరకు వైద్య ఖర్చులను చెల్లిస్తామని చెప్పారు. అయితే వంద జబ్బులను ఈ పథకంలో చేర్చి, రెండు నుండి రెండున్నర లక్షలకు వైద్య ఖర్చులను పెంచినప్పుడు గత సంవత్సరపు బడ్జెట్లో రూ.540 కోట్లు కేటాయించారు, ప్రస్తుతం కేటాయించిన కేవలం రూ.500 కోట్లతో ఏ విధంగా సాధ్యమవుతుందని అడుగుతున్నాను. బడ్జెట్‌లో రూ.1040 కోట్లను మీరు కేటాయించారు. కానీ ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కట్టాలంటే.. (మైక్ కట్ అయ్యింది.)

శ్రీ ఆళ్ళ రామకృష్ణారెడ్డి (మంగళగిరి): అధ్యక్షా, ముందుగా నాకు మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు తమరికి సభకు...

(ఈ దశలో సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గారు మైక్ కట్ అయినప్పటికీ మాట్లాడుతున్నారు)

మిస్టర్ స్పీకర్ : భాస్కర్‌రెడ్డి గారు దయచేసి మీరు కూర్చోండి. వారు మాట్లాడాలి, మీరు దయచేసి కూర్చోండి. ప్లీజ్.. రామకృష్ణారెడ్డి గారు మాట్లాడండి.

(అంతరాయం)

If you are not utilising the time, what can I do for that? డా.ఆకుల సత్యన్నారాయణ గారు మాట్లాడండి.

డా.ఆకుల సత్యన్నారాయణ (రాజమండ్రి సిటీ): అధ్యక్షా, ఉభయ గోదావరి జిల్లాలకు రాజమండ్రి ప్రధాన కేంద్రంగా ఉండి, మెడికల్ ఫెసిలిటీస్ కొరకు ఉభయ గోదావరి జిల్లాల నుండి ప్రజలు రాజమండ్రికి రావడం జరుగుతోంది. రాజమండ్రిలో ప్రభుత్వ అసుపత్రి ఉన్న పరిస్థితి గానీ, అక్కడ అందుబాటులో ఉన్న మెడికల్ ఫెసిలిటీస్ గానీ సరిగ్గా లేనందు వలన తమరి ద్వారా గౌరవ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. రాజమండ్రి పట్టణంలో

ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రజలందరూ కోరుతున్నారు. దీని పైన దృష్టిని కేంద్రీకరించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆళ్ళ రామకృష్ణారెడ్డి (మంగళగిరి): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు తమరికి సభకు ముందుగా ధన్యవాదాలను తెలియజేసుకుంటూ, విజయవాడలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరలో ఏర్పాటు చేస్తామని గౌరవ మంత్రివర్యులు ఇప్పుడే చెప్పారు. అయితే గతంలో అనేక వార్తా పత్రికల్లో మేము చదవడం జరిగింది. మంత్రివర్యులు మా మంగళగిరి నియోజకవర్గానికి విచ్చేసి అక్కడున్న టిబీ శానిటోరియాన్ని, ఆ ప్లేస్ అంతటినీ కూడా చూసి ఇది అనువుగా ఉందని చెప్పి వెళ్లారని వార్తా పత్రికల్లో చదివాము. అలాంటి పరిస్థితుల్లో ఎందుకు మళ్లా మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న టిబీ శానిటోరియంను విజయవాడకు తరలిస్తున్నారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. ఒకవేళ టిబీ శానిటోరియం స్థలాన్ని గనుక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చే పరిస్థితి ఉంటే, మరి ఎంతో మంది రోగులకు, పేదలకు వైద్య సేవలను అందించిన ఆ టిబీ శానిటోరియాన్ని తిరిగి మరలా ఎక్కడైనా ప్రారంభిస్తారా అని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

...

డా. కొండపల్లి అప్పలనాయుడు(గజపతి నగరం): అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించిన గౌరవ సభాపతి గారికి మరియు నా తోటి సహచర సభ్యులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన మన ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకానికి మెరుగైన వైద్యం అందించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని సంకల్పించడం చాలా హర్షించదగ్గ పరిణామం. గత పది సంవత్సరాల కాలంలో ప్రైమరీ హెల్త్ అనేది పూర్తిగా నిర్లక్ష్యించబడ్డది. మీరు కూడా ఒక వైద్యులు. చికిన్‌గున్యా లాంటి వ్యాధులు ఉన్నట్టుగా చరిత్ర పుటల్లో మనం ఎప్పుడో చదువుకున్నాం. కానీ గత పది సంవత్సరాల కాలంలో చికిన్‌గున్యా వ్యాధి రాష్ట్ర ప్రజలను పట్టిపీడించిన సంఘటనలను మనం కళ్లారా చూడడం జరిగింది. ముఖ్యంగా చూసినట్లైతే నిరుపేదలు మా జిల్లాలో అధికంగా ఉన్నారు. వైద్య సదుపాయాలు సకాలంలో అందకపోవడం వల్ల పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మా జిల్లాలో సుమారు 550 పడకల ఆసుపత్రులు ఉన్నాయి. వైద్య సదుపాయాలు మెరుగుపర్చేందుకు అవసరమైన భూమి కూడా మా జిల్లాలో లభ్యమవుతుంది. కాబట్టి వచ్చే ఆర్థిక సంవత్సరంలోనైనా ఒక మెడికల్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం పరిశీలించి సత్వర నిర్ణయం తీసుకోగల్గితే జిల్లాలోని పేద ప్రజానీకానికి సకాలంలో మెరుగైన వైద్యం అందే అవకాశాలు పుష్కలంగా ఉంటాయనే విషయాన్ని మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ కామినేని శ్రీనివాస్(కైకలూరు): అధ్యక్షా, మన దురదృష్టమేమిటంటే, ఈ రాష్ట్ర విభజన జరిగిన కారణంగా రాష్ట్రానికే తలమానికంగా నిల్చినటువంటి జంటనగరాలైన హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లో ఉన్న ఉస్మానియా, గాంధీ మెడికల్ కళాశాలలు మరియు ఆసుపత్రులు, మెటర్నిటీ ఆసుపత్రి, ఛాతికి సంబంధించిన ఆసుపత్రి, చిన్న పిల్లలకు సంబంధించిన నీలోఫర్ ఆసుపత్రి మరియు మానసిక రోగులకు సంబంధించిన మెంటల్ హెల్త్ ఆసుపత్రి తదితర పెద్ద ఆసుపత్రులు సుమారు 6,000 పడకల సామర్థ్యం గల్గిన ఆసుపత్రులు తెలంగాణ రాష్ట్రం క్రిందకు పోవడం జరిగింది. తద్వారా మనకు తీరని అన్యాయం జరిగింది. తద్వారా సూపర్ స్పెషాలిటీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లను కూడా నూతనంగా ఏర్పడిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోల్పోవడం జరిగింది.

అధ్యక్షా, రూ.2,150.00 కోట్ల వ్యయంతో విజయవాడ నగరంలోనే గాకుండా రాష్ట్రవ్యాప్తంగా పేరొందిన సిద్ధార్థ మెడికల్ కళాశాల నందు మరియు రూ.150.00 కోట్ల వ్యయంతో అనంతపురం జిల్లా కేంద్రంలో రెండు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అందు నిమిత్తం మన గౌరవ ముఖ్యమంత్రి గారు భారత ప్రధాన మంత్రి గారికి కొత్తగా శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల, తిరుపతి పట్టణం నందు, కె.జి.హెచ్. వైజాగ్ నందు, గుంటూరు నందు, రంగరాయ మెడికల్ కళాశాల, కాకినాడ మరియు కర్నూలు మెడికల్ కళాశాల నందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయమని ఇప్పటికే భారత ప్రధాన మంత్రి గారిని లేఖ ద్వారా కోరడం జరిగింది. అలాగే విమ్స్ (Visakhapatnam Institute of Medical Sciences), వైజాగ్ నందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి ఇప్పటికి నాలుగు సంవత్సరాలైంది. కానీ ప్రారంభానికి నోచుకోకపోవడం మన దురదృష్టం. అయినప్పటికీ ఆ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపైన ప్రభుత్వం దృష్టిసారించి వైద్య సదుపాయాలను కల్పించి త్వరలో ప్రారంభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలనేదే ప్రభుత్వ ఆలోచన. అందుకు తగ్గట్టుగా గౌరవ ముఖ్యమంత్రి గారు సూచనలు చేయడం జరిగింది. గత పది సంవత్సరాల కాలంలో జరిగిన ప్రభుత్వ తప్పిదాలు తిరిగి పునరావృతం కాకుండా వైద్యపరంగా మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పించాలనేదే ప్రభుత్వ ధ్యేయం. పి.పి.పి. పద్ధతిన శానిటేషన్ వ్యవస్థను మెరుగుపర్చడం జరుగుతుంది. అంతే గాకుండా ఆసుపత్రుల్లో అవసరమైన బెడ్‌షీట్స్, అవసరమైన మరమ్మతులు, డయాగ్నోస్టిక్స్ తదితరాలన్నీ పి.పి.పి. పద్ధతిని అవలంబించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో కూడా మెడికల్ సీట్లు పెంచాలని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని రాజమండ్రి నందు ఉన్న ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడుస్తోన్న ఆసుపత్రిని తప్పకుండా మెరుగుపర్చడం జరుగుతుంది. గౌరవ సభ్యులు తెలియజేసినటువంటి అన్ని

అంశాలను పరిగణనలోకి తీసుకుని వైద్య పరంగా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని మీ ద్వారా సభకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం నార్త్): అధ్యక్షా, సభకు నమస్కారం. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి గారు జిల్లాకు విచ్చేసిన సందర్భంలో విమ్స్, వైజాగ్‌కు రూ.60.00 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందనే హామీ ఇవ్వడం జరిగింది. విమ్స్ ఆసుపత్రి వైజాగ్ నందు అద్భుతంగా నిర్మించబడి గత పది సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధికి గానీ, ప్రారంభానికి గానీ నోచుకోకుండా ఉంది. కేవలం బిల్డింగ్స్ మాత్రమే కనబడుతున్నాయి. కానీ అక్కడ ఎటువంటి వైద్య పరికరాలు లేవు. కేవలం వాచ్‌మెన్, ఇద్దరో, ముగ్గురో సెక్యూరిటీ గార్డ్స్ తప్ప మరెవరూ అక్కడ కనబడటం లేదు. విమ్స్ ఆసుపత్రి నిరుపయోగంగా పడి ఉందనే విషయాన్ని మా జిల్లా శాసనసభ్యులు మరియు జిల్లాకు చెందిన గౌరవ మంత్రులు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లిన కారణంగా రూ.60.00 కోట్లు అందు నిమిత్తం మంజూరు చేశారు. కానీ ఆ విషయాన్ని నిన్నటి బడ్జెట్‌లో పొందుపర్చినట్టు నాకు కనిపించలేదు. ఒకవేళ ఆ విషయం నిజమైతే బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని సవరించి సత్వరమే విమ్స్‌కు నిధులను కేటాయించి సౌకర్యాలు కల్పించవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

డాక్టర్ కామినేని శ్రీనివాస్(కైకలూరు): అధ్యక్షా, విజయనగరం జిల్లా కేంద్రంలో 550 పడకల సామర్థ్యం కల్గిన ఒక మెడికల్ కళాశాల ప్రభుత్వపరంగా ఉంది. మరొక ప్రైవేట్ మెడికల్ కళాశాల కూడా అక్కడ ఉంది. ఆ కళాశాలను అవసరమైతే పి.పి.పి. పద్ధతిన అభివృద్ధిపర్చే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. అదే విధంగా మరో 550 పడకల సామర్థ్యం కల్గిన ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి గాను దాదాపు 27 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా అందుబాటులో ఉంది. ఆ భూమిలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశం కూడా ప్రభుత్వానికి ఉంది. అలాగే వైజాగ్ విమ్స్ నందు ఈ సంవత్సరం ఏడు స్పెషాలిటీస్‌తో ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుంది. సంబంధిత ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి గారు కూడా విమ్స్, వైజాగ్‌ను సందర్శించి అన్ని అంశాలను పరిశీలించి రావడం జరిగింది. తప్పకుండా ప్రభుత్వపరంగా సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని మీద్వారా సభకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**MR.SPEAKER: Question No. 51 (36) Minister for H.R.D.**

**ప్రశ్న నెంబర్: 51 (36)**
**శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే**

**గౌరవనీయులైన మానవ అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-**

అ) నెల్లూరు జిల్లాలోని కోవూరు మండలంలోగల డిగ్రీ కళాశాల విద్యార్థులు భవనాల కొరత వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి తేబడిందా;

ఆ) సదరు కళాశాలకు కొత్త భవనాలను మంజూరు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా;

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):**

అ) అవునండి. ప్రస్తుతం తాత్కాలిక ప్రతిపాదికన కోవూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు తరగతులను నిర్వహిస్తున్నారు.

ఆ) రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్షా అభియాన్ (ఆర్‌యుఎస్‌ఏ) క్రింద నెల్లూరు జిల్లా, కోవూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మౌలిక సదుపాయాల గ్రాంట్ల మొత్తం ఆర్థిక సహాయం కోసం కళాశాల విద్యా కమీషనరు ప్రతిపాదనలను సమర్పించారు. అది పరిశీలనలో ఉంది.

ఇ) నెల్లూరు జిల్లా, కోవూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్షా అభియాన్ (ఆర్‌యుఎస్‌ఏ) క్రింద మౌలిక సదుపాయాల గ్రాంట్ల కోసం రూ. 2 కోట్ల మొత్తాన్ని ప్రతిపాదించడమైనది.

* * *

అధ్యక్షా, నెల్లూరు జిల్లా కోవూరు నందలి ప్రభుత్వ డిగ్రీ కళశాలకు సంబంధించిన అంశాలను గౌరవ సభ్యులు ప్రశ్న రూపంలో అడగడం జరిగింది. నేను కూడా "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం నెల్లూరు జిల్లా కోవూరు నందలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించడం జరిగింది. నిజంగానే గౌరవ సభ్యులు చెప్పినట్టుగానే పరిస్థితి కనబడింది. ప్రభుత్వ హైస్కూలు, జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల మూడింటినీ కోవూరు నందు ఒకే ప్రాంగణం నందు షిఫ్ట్ సిస్టమ్ ప్రకారం నడుపుతున్నారు. పరిస్థితి దారుణంగా ఉంది. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా ప్రభుత్వ భవనాలు నిర్మించాలంటే తప్పనిసరిగా

ఐదు ఎకరాల భూమి అవసరమవుతుంది. కానీ మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో మూడు విద్యా సంస్థలు కోవూరులో నడుస్తున్నాయి. కొత్తగా భవనాల నిర్మాణం అక్కడ చేపట్టేందుకు ప్రభుత్వ నిబంధనలు ఒప్పుకోవు కాబట్టి ఇప్పటి వరకు ప్రభుత్వ గ్రాంట్ భవనాల నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. అయితే కొత్తగా రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్షా అభియాన్ (ఆర్‌యుఎస్‌ఏ) క్రింద కోవూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భవనాల నిర్మాణం నిమిత్తం రూ.2.00 కోట్ల ప్రభుత్వ గ్రాంట్ కోసం ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. త్వరలోనే సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి(కోవూరు): థ్యాంక్యూ సార్, గౌరవ మంత్రి గారు స్వయంగా "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం జిల్లాకు వచ్చి కోవూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించడం జరిగింది. 1949వ సంవత్సరంలో కోవూరు నందు ఒక సెకండరీ ఎడ్యుకేషన్ స్కూల్‌గా ప్రస్తుత డిగ్రీ కళాశాల ఉండేది. తరువాత 1953వ సంవత్సరంలో పాఠశాలను ప్రారంభించారు. 1963వ సంవత్సరంలో అక్కడే ప్రభుత్వ జూనియర్ కళశాలగా అవతరించింది. తదుపరి 2008వ సంవత్సరంలో నేను కోవూరు నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఉన్న కాలంలో అక్కడే షిఫ్ట్ పద్ధతిన నడిపించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని డిగ్రీ కళాశాలను ప్రారంభించింది. ప్రస్తుతం ఒకే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నందు దాదాపు 650 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 315 మంది విద్యార్థులు, అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 142 మంది విద్యార్థులు షిఫ్ట్‌ల వారీగా విద్యనభ్యసిస్తున్నారు. జూనియర్ కళాశాలను ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, డిగ్రీ కళాశాలను మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నడిపిస్తున్నారు. అక్కడి విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు లేనందున చెట్ల క్రింద కూర్చోని విద్యనభ్యసిస్తూ అత్యంత దారుణమైన పరిస్థితుల్లో విద్యార్థులున్నారు. అక్కడ ఇబ్బందికరమైన వాతావరణం మనకు కనబడుతోంది. 1950 వ సంవత్సరంలో విద్యాసంస్థలో చదివే విద్యార్థులు ఆటలాడుకోవడానికి గాను ఒక దాత మూడున్నర ఎకరాల భూమిని విరాళంగా ఇవ్వడం జరిగింది. నేను శాసనసభ్యుడిగా ఉన్న కాలంలో జిల్లా కలెక్టర్ గారిని కోరిన కారణంగా ప్రభుత్వం ముందుకువచ్చి కోవూరు నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే యు.జి.సి. నిబంధనలు వర్తింపుకావని గౌరవ మంత్రి గారు చెప్పిన విధంగానే డిగ్రీ కళాశాల పూర్తి స్థాయిలో నడవడానికి అనుమతులు ప్రభుత్వం నుండి రావడం లేదు. కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేసేదేమిటంటే, ఈరోజున నెల్లూరు జిల్లా మునిసిపల్ కార్పొరేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్నటువంటి కోవూరు నందు ఉన్న పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకవసరమైనటువంటి మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించవలసిందిగా కోరుతున్నాను. సత్వరమే అవసరమైన నిధులను మంజూరుచేసి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించవలసిందిగా ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. గత ప్రభుత్వాల

నిర్లక్ష్య వైఖరి కారణంగానే విద్యార్థులు చెట్ల క్రింద కూర్చోని చదువులు నేర్చుకునే పరిస్థితి దాపురించింది. తక్షణమే నిధులు మంజూరుచేసి, కోవూరు నందలి ప్రభుత్వ పాఠశాల, కళాశాలలను అభివృద్ధి పరచాలని తమరిద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు(భీమిలి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి అన్ని అంశాలను పరిష్కరించే నిమిత్తం ప్రభుత్వం ఇప్పటికే రూ. 2.00 కోట్లు రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్షా అభియాన్ (ఆర్‌యుఎస్‌ఏ) క్రింద మంజూరుచేయాలని ప్రతిపాదించడం జరిగింది. త్వరలోనే నిధులు మంజూరవుతాయి. గౌరవ సభ్యులు చెప్పినట్టుగా రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోని కోవూరు నందు పాఠశాల, జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూడు ఒకే ప్రాంగణంలో నడుస్తున్నాయి. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీ కోటేశ్వరరావు గారితో నేను నిన్నే మాట్లాడటం జరిగింది. ఇంకో విషయమేమిటంటే, మిడ్ డే మీల్ కూడా అదే ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. కాబట్టి తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పినట్టుగా ప్రయారటైజ్ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అధ్యక్షా, మన రాష్ట్రంలో కొత్తగా 31 డిగ్రీ కళాశాలల మంజూరుకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 31 డిగ్రీ కళాశాలకు బిల్డింగ్స్ గానీ, ఫ్యాకల్టీ గానీ కల్పించలేదు. కేవలం డిగ్రీ కళాశాలలు మాత్రమే మనకు మంజూరైనాయి. రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్షా అభియాన్ (ఆర్‌యుఎస్‌ఏ) క్రింద త్వరలోనే నిధులు మంజూరు చేసి 31 డిగ్రీ కళాశాలను రాష్ట్రమంతటా విస్తరింపజేయడం జరుగుతుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

...

**మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నెంబరు. 95 (37) రవాణా శాఖ మంత్రిగారు..**

**<u>ప్రశ్న నెంబరు: 95 (37)</u>**
**శ్రీ చిర్ల జగ్గిరెడ్డి.**

**గౌరవనీయులైన రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.**

అ) చమురు అన్వేషణ ఏజన్సీలకు చెందిన అధిక లోడు భారీ వాహనాలు తిరగడం వల్ల తూర్పు గోదావరి జిల్లా కోనసీమ ప్రాంతంలోని రోడ్లు, కల్వర్టులు తరచుగా దెబ్బతింటున్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా.

ఆ) అయితే గత 5 సంవత్సరాలుగా జరిగిన నష్టంతోపాటు ఆ విధంగా దెబ్బ తిన్నట్టి రోడ్లు, కల్వర్టుల వివరాలేమిటి ?

ఇ) చమురు అన్వేషణ ఏజన్సీల నుండి ప్రభుత్వానికి అందిన నష్ట పరిహారం, దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులకు మరమ్మత్తులు నిర్వహించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యల వివరాలేమిటి ?

**రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ శిద్ధా రాఘవరావు):**

అ ) అవునండీ. చమురు అన్వేషణ ఏజన్సీలకు చెందిన లోడు గల భారీ వాహనాలు తిరగడం వల్ల అమలాపురం అధికార పరిధిలోని రోడ్లు, భవనాల డివిజను కోనసీమ ప్రాంతంలో రోడ్లు , కల్వర్టులు దెబ్బతింటున్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీనికి అదనంగా చాలా వరకు భూమి అడుగు పొరలు స్వభావ రీత్యా చాలా నిస్సారవంతంగా, బలహీనంగా (బి.సి.నేలలు) ఉన్న కారణంగా ఇక్కడ చాలా ఎక్కువ నష్టాలు కలుగుతున్నాయి.

ఆ ) చమురు అన్వేషణ ఏజన్సీలకు చెందిన వాహనాలు తిరగడం వల్ల దెబ్బతిన్న రోడ్డు మొత్తం పొడవు 218.191 కి.మీ. ఇందులో 77.930 కి.మి.కు ఇదివరకే మెరుగు పరచడమయింది / మెరుగు పరచడమవుతుంది. మిగిలిన 140.261 కి.మీ.కు రాకపోకలు సజావుగా సాగడానికి మరమ్మత్తులు అవసరమవుతున్నది. గత 5 సంవత్సరాలలో దెబ్బతిన్న రోడ్లు , కల్వర్టుల వివరాలను అనుబంధం I , II, III లో చూపడమయింది.

ఇ) ఇంత వరకు చమురు అన్వేషణ ఏజన్సీల నుండి ప్రభుత్వానికి అందిన నష్ట పరిహారం రూ.85.00 లక్షలు. 2011-12 నుండి 2013-14 వరకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడమయింది. అయితే, దెబ్బతిన్న రోడ్లు / కల్వర్టులన్నింటినీ మరమ్మత్తు చేయడం కోసం పెద్ద మొత్తాలు అవసరం అవుతాయి. రోడ్లను రాకపోకలకు వీలైన స్థితిలో ఉంచడానికి రాష్ట్ర నిధులతో మరమ్మత్తులు నిర్వహించడమవుతున్నది.

ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున ఈవిధమైన సమస్యలు వస్తున్నాయి. సాయిల్ కూడా లూజ్ సాయిల్. సిఎస్ఆర్ సిస్టంలో అంతకు మునుపు కూడా మీటింగ్ జరిగింది. మా శాఖ అధికారులకు సూచనలు చేసి కలెక్టర్ గారితో మాట్లాడి ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని దానికి సంబంధించిన సమస్యలు ఏ విధంగా పరిష్కారం చేయాల్సి ఉంటుందో భవిష్యత్‌లో ఏ విధమైన అభివృద్ధికి అవసరం ఉందో ఆవిధంగా ముందుకు వెళ్లి పని చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాం.

మిస్టర్ స్పీకర్ ః సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గారు.

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (కొత్తపేట)ః అడిగిన ప్రశ్నకు మంత్రిగారు అవునండి అని సమాధానం ఇచ్చారు. మీ అందరికి తెలుసు కోనసీమ ప్రాంతం ముఖ్యంగా ఈ చమురు సంస్థల చేతుల్లో పడింది. ఇటీవల 20 నుండి 22 మంది వరకు చనిపోయిన పరిస్థితిని కూడా చూశాం. పరిమితికి మించి భారీ వాహనాలు తిరుగుతున్న మాట వాస్తవమని స్వయాన మంత్రిగారు ఒప్పుకున్నారు. ఆ తరహా వాహనాలు రోడ్లపై తిరుగుతుంటే ఈ ప్రభుత్వం ఎందుకు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తుందని ఈ సందర్భంగా మీ ద్వారా వారిని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్షం వైపు నుండి గతంలో మేము అధికారంలో లేమంటూ వ్యాఖ్యానాలు వినిపించాయి.)

వినే ఓపిక కూడా లేకపోతే ఎలా? స్వయానా 22మంది చనిపోయారని కూడా చెబుతున్నా మీకు పట్టింపు లేదు. ఆ ప్రాంతపు మీ శాసన సభ్యులను అడగండి. రోడ్లు ఏవిధంగా ఉన్నాయో చెబుతారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంతో వారు కలిసిపోయారు కనుకనే ఆ పరిస్థితి వచ్చింది. గతంలో ఆ ప్రాంతానికి చెందిన శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు గారు రాష్ట్ర మంత్రిగా పనిచేసిన సమయంలో తెగిపోయిన మా కోనసీమ ప్రాంతపు రోడ్లు, తెగిపోయి ఇప్పటికీ అలాగే ఉన్నాయి. చమురు సంస్థల వలన ఏర్పడిన నష్టాల్లో ముఖ్యంగా వార్షికాదాయం కనీసం రూ.3లక్షలు కూడా లేనటువంటిది నువ్వులపాలెం గ్రామం.

ఆ చిన్న గ్రామం మీదుగా పరిమితికి మించి లోడుతో వాహనాలు ప్రయాణించిన కారణంగా గడచిన 5 సంవత్సరాల కిందట తెగిపోయిన రోడ్డును ఇప్పటికీ వేయలేదు. మంత్రి గారు మాట్లాడుతూ, వాహనాలు తిరగడం వల్ల దెబ్బతిన్న రోడ్డు మొత్తం పొడవు 218.191 కి.మీ.గా కోట్ చేస్తున్నారు. కోనసీమలో సుమారు 1050కి.మీల వరకు రోడ్లు దెబ్బతినగా కేవలం 1 లేదా 2 రోడ్లు మాత్రమే దెబ్బతిన్నట్లుగా మంత్రిగారు సూచిస్తున్నారు. కోనసీమ ప్రాంతానికి చెందిన మీ పార్టీకి చెందిన ఈ సభలో ఉన్న మీ పార్టీ శాసన సభ్యులను అడగండి అని మీ ద్వారా వారిని కోరుతున్నాను. అది ఎంతవరకు సబబు అని కూడా ఈ సందర్భంగా మీ ద్వారా వారిని అడుగుతున్నాను.

ఆఖరుగా మరో విషయం మనవి చేసుకుంటున్నాను. ఈ కోనసీమ ప్రాంతంలో గతంలో భారీ వాహనాలు తిరిగేందుకు అనుమతులు ఉండేవి కాదు. గతంలో మా తండ్రి గారు ఆ ప్రాంత శాసనసభ్యులుగా పనిచేసిన సందర్భంలో స్థానిక ప్రజల సహకారంతో, ప్రభుత్వంతో వారు తీసుకొన్న చొరవ కారణంగా 20టన్నుల బరువు కలిగిన వాహనాల రాకపోకలకు అనుమతులు ఇవ్వడం జరిగింది.

తదుపరి ఎటువంటి అనుమతులు లేకుండా చమురు సంస్థలకు చెందిన భారీ వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. ఈ రోజుల్లో సేద్యానికి వస్తూ పోతూ ఇనుప డ్రమ్ చక్రాలు కలిగిన వ్యవసాయపు ట్రాక్టర్స్‌తో రహదార్లపై రైతులు తిరిగితే ఆ రైతులపై ప్రభుత్వం కేసులు నమోదు చేస్తున్నారు. ఆర్‌అండ్‌బీ వాహనాలు మరియు చమురు సంస్థల భారీ వాహనాల రాకపోకలు సాగిస్తున్న కారణంగా రోడ్లు పాడవుతుంటే ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తోందని అడుగుతున్నాను. మరో ముఖ్యమైన విషయమేమనగా రోడ్లు మరియు భవనాల శాఖకు చెందిన ఏవైతే అవసరమైన బ్రిడ్జిలు ఉన్నాయో అటువంటి బ్రిడ్జిలు గడచిన 5సంవత్సరాలుగా నిర్మించలేదు. టెండర్లు పిలిచినప్పటికీ టెండరు వేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఎప్పుడో 2008వ సంవత్సరపు విలువల గల అంచనా వ్యయ రేట్లతో, పదే పదే టెండరు పిలుస్తున్నప్పటికీ టెండరు వేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదనే విషయాన్ని కూడా తమ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఎప్పటిలోగా పనులు పూర్తి చేయగలరని కూడా తమ ద్వారా వారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారూ,

శ్రీ సిద్ధా రాఘవరావు (దర్శి): గత 10సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సరిగా పని చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొని ఉంది.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులచే అంతరాయం )

నేను చెప్పేది వినాల్సిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వాల పనితీరు వల్లనే రోడ్లు పాడైనాయి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలే పూర్తయింది. దీనిపై అధికార్లతో పూర్తిస్థాయిలో పరిశీలనచేయించి, సమాచారం తెలుసుకొని పాడైన రోడ్లను చక్కగా అభివృద్ధి పరుస్తాం. పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జిల టెండర్ విధానాలను కూడా మార్పుదల చేసి బ్రిడ్జిల నిర్మాణ పనులు పూర్తిచేయగలం. భవిష్యత్‌లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్ర స్థాయిలో పనులన్నీ పూర్తిచేసే బాధ్యత మేము తీసుకోబోతున్నాం.

**మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నెంబరు: 74 (38). మినిస్టర్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్.**

**ప్రశ్న నెంబరు.74**

**శ్రీ గొల్లపల్లి సూర్యారావు – ఎమ్మెల్యే.**

**గౌరవనీయులైన రవాణా, రోడ్లు, భవనాలశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా.**

అ ) తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కల్లుపుతూ సఖినేటిపల్లి , నర్సాపురం మధ్య వంతెన నిర్మాణం కోసం గత 10సంవత్సరాల కాలంలో 2 సార్లు భూమి పూజ చేసిన విషయం వాస్తవమేనా?

ఆ ) అయితే పనులను చేపట్టకపోడడానికి గల కారణాలు ఏమిటి ?

ఇ ) అయితే, ఆ వివరాలేమిటి ?

**రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ శిద్దా రాఘవరావు ):**

అ) లేదండీ, భూమి పూజను ఒకసారి మాత్రమే చెయ్యడమయుంది.

ఆ ) బిఓటి (అన్యుటి ) ప్రాతిపదిక కింద చేపట్టేందుకు ఈ పనిని మెస్సర్స్ మైటాస్ వశిష్ట వారధి లిమిటెడ్‌కు అప్పగించడమయింది. అయితే నిర్ధిష్టపరచిన సమయం లోపల రాయితీదారు ఫైనాన్షియల్ క్లోజర్‌ను సాధించనందున ప్రభుత్వం ఈ కాంట్రాక్టును రద్దు చేసింది. రాయితీ దారు ప్రభుత్వ చర్యను సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసి 20-04-2011 తేదీన స్టే ఉత్తర్వులు పొందారు. పరిష్కారం కోసం ఈ కేసు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నది.

ఇ ) అవునండీ.

ఈ ) ప్రభుత్వం కాంట్రాక్టును రద్దు చేస్తూ బిఓటి (అన్యూటి ) ప్రాతిపదికపై ఈ పనికి టెండర్లను తిరిగి పిలిచేందుకు ఉత్తరువులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసినందున ఇప్పటి వరకు టెండర్లును తిరిగి పిలవ లేదు. అడ్వకేటు జనరల్ ద్వారా హైకోర్టులో ఈ విషయాన్ని వ్యవహరించడం జరుగుతున్నది. ఈ కేసు తుది విచారణకు వచ్చి రిట్ పిటీషన్‌లో తాత్కాలిక స్టేను వీలైనంత త్వరగా తొలగించిన మీదట, ఈ పని కోసం తాజాగా టెండర్లను పిలవవచ్చును.

మిస్టర్ స్పీకర్ : శ్రీ జి. సూర్యారావు గారు.

శ్రీ జి.సూర్యారావు (రాజోలు): అధ్యక్షా, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలను కలుపుతూ వశిష్ట నదిపై నిర్మించే ఈ వంతెన నిర్మాణం అనేది ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు మొట్ట మొదటి ప్రతిపాదన. సుదీర్ఘమైన 60సంవత్సరాల

అనంతరం ఈనాడు గౌరవ మంత్రిగారి సమాధానం ఈ నూతన ఆంధ్రప్రదేశ్‌లో మరింత ఆశాజనకంగా ఉంది. ఇది చిరకాల కోరిక. ఆంధ్రప్రదేశ్ ఆనాటి మొదటి తరం ప్రజా జీవితంలో పనిచేసిన స్వర్గీయ రుద్రరాజు రామలింగ రాజు గారి నేతృత్వంలో అంకురార్పణ జరిగింది. ప్రతినిత్యం రకరకాల పనులతో సుమారు 12వేల మంది ప్రజానీకం ఆ వంతెనపై రాకపోకలు కొనసాగిస్తుంటారు. చెబితే ఆశ్చర్యపోతారు సంవత్సరానికి రూ.99.09 కోట్ల ఆదాయం వచ్చిన చరిత్ర కూడా ఉంది. సఖినేటిపల్లి, నర్సాపురం, రాజోలు మండల ప్రజల చిరకాల కోరిక నెరవేర్చేందుకు వంతెన నిర్మాణాన్ని చేస్తారని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

..

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ.

శ్రీ సిద్దా రాఘవ రావు(దర్శి)ః గౌరవ సభ్యులు సూర్యారావు గారు అడిగినట్లు స్టే వెకేట్ కాగానే తప్పకుండా టెండరు పిలిచి, ఇటు సకినేటిపల్లి.. నర్సాపూర్ బ్రిడ్జి చాలా ముఖ్యమైన బిడ్జి. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలను కలుపుతున్న బ్రిడ్జి. అందువల్ల తప్పకుండా ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకుని, తప్పకుండా కోపరేట్ చేస్తామని తెలియజేస్తున్నాను.

**MR. SPEAKER: Question No.114 (39). Minister for Medical & Health.**

**Question No.114 (39):**

**శ్రీ రాజన్న దొర పీడిక, ఎం.ఎల్.ఎ.**

అ) రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, గత 3 సంవత్సరాల నుండి ఇప్పటివరకు నమోదైన డెంగ్యూ వ్యాధి కేసుల జిల్లా వివరాలేమిటి?

ఇ) విజయనగరం జిల్లా, సాలూరు నియోజకవర్గంలోని ప్రజలు సదరు వ్యాధి తీవ్రతతో ఆందోళన పడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఈ) పేదలకు ఈ చికిత్స ఎక్కువ భారంగా ఉన్నందున డెంగ్యూ వ్యాధిని ఆరోగ్యశ్రీ క్రిందకు తీసుకురావాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్ )ః**

అ) లేదండీ, అయితే, అనంతపురం జిల్లాలో మాత్రమే వ్యాధి వ్యాప్తి కొద్దిమేర ఎక్కువగా ఉంది.

ఆ) ఒక వివరణ పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) లేదండీ.

విజయనగరం జిల్లాలో 2012-2013 సంవత్సరంలో 16 కేసులు, 2013-2014 వ సంవత్సరంలో విజయనగరం జిల్లాలో తక్కువగా ఏడు కేసులు మాత్రమే ఉన్నాయి.

ఈ) లేదండీ.

5 శాతం వరకే కాంప్లికేటెడ్ కేసులు వస్తాయి. వాటికి మాత్రం ఆరోగ్యశ్రీలో ట్రీట్‌మెంట్‌కి ప్రొవిజన్స్ ఉన్నాయి.

**శాసనసభ్యులు శ్రీ రాజన్నదొర పీడిక గారు అడిగిన**
**ప్రశ్న నెం. 114 (ఎస్) లోని (బి) ఖండానికి సమాధానం**

| వరుస సంఖ్య | జిల్లా పేరు | 2012 | 2013 | 2014 (15-08-2014 నాటికి) |
|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 19 | 84 | 03 |
| 2 | విజయనగరం | 16 | 15 | 07 |
| 3 | విశాఖపట్నం | 163 | 157 | 25 |
| 4 | తూర్పు గోదావరి | 18 | 34 | 05 |
| 5 | పశ్చిమ గోదావరి | 101 | 20 | 02 |
| 6 | కృష్ణ | 139 | 130 | 04 |
| 7 | గుంటూరు | 151 | 17 | 02 |
| 8 | ప్రకాశం | 188 | 12 | 0 |
| 9 | నెల్లూరు | 18 | 68 | 15 |
| 10 | చిత్తూరు | 329 | 07 | 05 |
| 11 | కడప | 34 | 03 | 05 |
| 12 | అనంతపురము | 51 | 07 | 109 |
| 13 | కర్నూలు | 110 | 11 | 06 |
| **మొత్తం** | | **1337** | **565** | **188** |

శ్రీ పి. రాజన్న దొర(సాలూరు): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సభా సమక్షంలో పట్టికను ఉంచారు. రెండున్నర సంవత్సరాల్లో 2000 కి పైగా కేసులు వచ్చాయంటే, ఎంత అలార్మింగ్ ఉందో తమరికి అర్థమవుతుంది. లేదని చెప్పడంవలన సమంజసం కాదని తమరికి మనవి చేస్తున్నాను. తమరు డాక్టరు కాబట్టి తమరికి తెలుసు. అది టైఫాయిడ్ అయినా, మలేరియా అయినా, ఫలేరియా అయినా, డయేరియా అయినా, డాక్టరుగారి దగ్గరికి ఏ వ్యాధితో వెళ్లినా సరే డెంగ్యూవ్యాధి లక్షణాలతో వచ్చారనే టెస్ట్‌లు చేస్తారు. వీటికోసం మినిమం రూ.50,000 నుంచి రూ.4 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ఇటువంటి వ్యాధిని కూడా ఆరోగ్రశ్రీ లో పెట్టకపోతే పేదలు, ముఖ్యంగా హరిజనులు, గిరిజనులు, బడుగు బలహీనవర్గాలవారు ఏవిధంగా తట్టుకోగలరు? గత ప్రభుత్వంలో కూడా సి.ఎం. సహాయనిధి నుంచి రూ.4 లక్షల వరకు ఇప్పించాను. మంత్రిగారు చెప్పారు కాబట్టి నేను లిస్ట్ చదవటం లేదు. ఇప్పటికే మా సాలూరు నియోజకవర్గంలోనే ఏడుగురు ఉన్నారు. విజయనగరం జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో కె. స్నేహ అనే చిన్నారి డెంగ్యూ వ్యాధితో బాధపడి చనిపోయింది. కె.జి.హెచ్., కార్పోరేట్ హాస్పటల్స్ అన్నీ తిరిగి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చనిపోయింది. ఇటువంటి పేదలను మన ప్రభుత్వం ఆదుకోకపోతే ఎలా అధ్యక్షా. (గౌరవ సభాపతికి ఒక న్యూస్ పేపర్‌ను చూపిస్తూ) తమరి దృష్టికి తేవడానికి ఈ వార్తను చూపిస్తున్నాను. దీని గురించి తమరు పరిశీలించండి. ఆరోగ్యశ్రీలో డెంగ్యూ వ్యాధి లేనప్పటికీ గత ప్రభుత్వం సి.ఎం.సహాయ నిధి నుంచి నిధులు ఇవ్వడంజరిగింది. మరి ఈ ప్రభుత్వం కూడా ఆరోగ్యశ్రీలో ఈ వ్యాధిని చేర్చండి, లేదా సి.ఎం. సహాయనిధి నుంచి ఇవ్వండి. వాళ్లను ఆదుకోండి. తమ ద్వారా మూడు ప్రశ్నలను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

MR. SPEAKER: Please time is up.

శ్రీ పి. రాజన్న దొర(సాలూరు): అధ్యక్షా,

(1) లక్షలాది రూపాయలను డెంగ్యూ వ్యాధికి డిమాండ్ చేస్తున్న కార్పోరేట్ ఆసుపత్రులను ఎలా నియంత్రిస్తారు? ప్రతీ ఆసుపత్రిలో ఒకే రేటు ఉండేవిధంగా ఏవిధమైన చర్యలు తీసుకుంటారు?

(2) డెంగ్యూ బారిన పడుతున్న పేద పేషెంట్లను ప్రభుత్వం ఎలా ఆదుకొంటుంది?

(3) దీనికి సంబంధంలేకపోయినా తమరి ద్వారా మా హాస్టటల్ పరిస్థితి గురించి చెబుతున్నాను అధ్యక్షా. మా హాస్పటల్ చాలా చిన్నది. సి.హెచ్.సి. దాంట్లో పుట్టిన పిల్లలందరికీ జాండీస్ వస్తుంది. ఆ జాండీస్ రావడం వలన విజయనగరం పంపిస్తున్నాం. లేకపోతే ప్రైవేటు హాస్పటల్స్‌కి వెళ్లడం వలన మినిమం రూ.25 వేల నుంచి 30 వేల వరకు ఈ జాండీస్ టెస్ట్‌లకే

అవుతుంది. అందుకోసం ఫొటోథెరపీ యూనిట్స్‌ని కూడా మా సాలూరు హాస్పటల్‌కి సప్లై చేయాలని గౌరవ మంత్రిగారికి తమరి ద్వారా మనవి చేసుకొంటున్నాను అధ్యక్ష.

మిస్టర్ స్పీకర్ః మినిస్టరు గారూ డెంగ్యూని కూడా ఆరోగ్యశ్రీలో ఇంక్లూడ్ చేశారని అనుకొంటున్నాను.

డా. కామినేని శ్రీనివాస్(కైకలూరు)ః లేదు అధ్యక్షా. డెంగ్యూలో ఐదు శాతమే కాంప్లికేషన్, సెప్టిక్‌షాక్‌కు వస్తే రూ. 60,000, ప్లేట్‌లెట్ కౌంట్స్ తగ్గితే రూ.30,000, అలాగే అదర్ కాంప్లికేషన్స్‌కు రూ.44,000 ఉన్నాయి. డెంగ్యూ ఫీవర్ వచ్చిన వాళ్లందరికీ కాంప్లికేషన్ కాదు, ఐదు శాతం మాత్రమే వెళ్తారని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చాక, దీనికి ప్రెవెంటివ్ మెజర్స్‌ని కూడా తీసుకున్నాం. అందువల్ల ఈ సంవత్సరం బాగా కంట్రోల్ చేశాం.

**MR. SPEAKER: Question No.5 (40) Minister for Medical & Health**:

**సర్వశ్రీ శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణ బాబు, ఎం.ఎల్.ఏ.లు.**

అ) సరైన పరికరాలు, సౌకర్యాలు లేని కారణంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న రోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) విశాఖపట్టణంలోని కెజిహెచ్‌లో పరిస్థితులను మెరుగు పరచడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి( డా. కామినేని శ్రీనివాస్)ః**

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) విశాఖపట్టణంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో గల సూపర్ స్పెషాలిటీ బ్లాకును నిర్వహణలోకి తీసుకొచ్చి, మెరుగుపరచడానికి రూ.30 కోట్ల మంజూరు కోసం పరిపాలన మంజూరును ఇవ్వడమయింది.

విశాఖపట్టణంలో గల కింగ్ జార్జ్ ఆసుపత్రిలోని రోగుల వినియోగం కోసం అల్ట్రాసోనో స్కాన్ + కార్డియాక్ ప్రోబ్ (ఇకో), అనుబంధ ఉపకరణాలతో సహా జిఐ ఎండోస్కోపి సూట్ కోసం ఎపిసితో వి 10200 డి మాడ్యులర్ ఎలక్ట్రో సర్జరీ వర్క్ స్టేషన్, సింగిల్ ఫైబర్ ఇఎంజితో రెండు చానల్స్ ఎన్‌సివి & ఇఎంజి మిషన్ మొదలైన వాటిని కొనుగోలు చేయడానికి విశాఖపట్టణంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి అభివృద్ధి సంఘం అధ్యక్షునికి ఇటీవల అనుమతిని ఇవ్వడమయింది.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్(విశాఖపట్నం సౌత్): అధ్యక్షా, 1823వ సంవత్సరంలో కెజిహెచ్ హాస్పటల్ ప్రారంభమయింది. దీనినే పెద్దాసుపత్రి అని అంటారు. 1037 బెడ్‌లతో, 2000 మంది అవుట్ పేషెంట్స్‌తో, ప్రతీరోజూ 130 అడ్మిషన్స్, అలాగే ఎమర్జెన్సీస్ 110, ప్రతీరోజూ కూడా 70 సర్జరీలు చేస్తూ, ఈ ఆసుపత్రిలోకి పేషంట్సుగా వచ్చే వాళ్లు గాని, పేషెంట్సుతోపాటు వాళ్ల బాగోగులను చూసుకోవటానికి వచ్చేవాళ్లందరితో కలిపి సుమారు పదివేల మంది ఉంటారు. అటువంటి ఈ హాస్పిటల్‌కి హ్యూమన్ రీసోర్స్‌లో డాక్టర్స్‌తో కలిపి, సిబ్బంది అంతా కలిపి సుమారుగా 1300 మంది వరకు ఉన్నారు. అటువంటి హాస్పటల్‌కు ఈరోజు జబ్బు చేసింది. నేను చెప్పే విషయం కాదు అధ్యక్షా, ఇది పేపర్లలో కూడా వస్తున్నాయి. (సభ్యులు ఒక న్యూస్ పేపర్‌ని గౌరవ సభాపతికి చూపించారు) " కెజిహెచ్‌లో పసికందు మాయం, మనుషులు తినలేరు, కెజిహెచ్‌లో రోగులకు పెట్టే భోజనం ఘోరం, అక్రమాల్లో పెద్దాసుపత్రి, కెజీహెచ్, రోడ్డెక్కిన పెద్దాసుపత్రి పరువు " ఇలా అనేక రకాల కథనాలతో పరువును తీస్తున్నాయి. దీంట్లో ప్రభుత్వం తప్పిదం కూడా ఉంది. ఎందుకంటే ఈరోజు చాలా రకాలుగా పెద్దాసుపత్రుల్ని నిర్లక్ష్యం చేశాయి. ఎందుకంటే Bureau of Indian Standards for Hospitals అని Government of India రిలీజ్ చేసినా, ఏమాత్రం కూడా దాంట్లో కనిపించవు. ముఖ్యంగా చూసుకుంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి ఒక్క విషయాన్ని తెలియజేయాలి. పెద్దలు శ్రీ నారాచంద్రబాబునాయుడుగారు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిల్‌గేట్స్ మన రాష్ట్రాన్ని సందర్శించినప్పుడు హైదారాబాదును అలాగే కొన్ని గ్రామాలను చూసి ఏమన్నారంటే Andhra Pradesh is having inexhaustible pool of talents, and Hyderabad is having in-continual environment , where such talents can be finical of glory అని ఆ రోజుల్లో చెప్పడం జరిగింది. అంటే ఎవరైనా సరే, ఒక వైద్యుడు అయినా సరే, ఒక ఇంజనీర్ అయినా సరే, అతనికి ఒక ఎక్విప్‌మెంట్ ఇవ్వాలి. టెక్నాలజీ ఇవ్వాలి. ఆ ప్లాట్‌ఫాంను కల్పిస్తే గాని అతనియొక్క నైపుణ్యాన్ని చూపించలేడు. ఇప్పుడు పెద్దాసుపత్రులలో ఉన్న డాక్టర్స్ అందరూ కూడా వరల్డ్ బెస్ట్ డాక్టర్స్. కానీ అక్కడ మాత్రం ఫెయిల్యూలర్ అవుతున్నారు. కారణం అక్కడ టెక్నాలజీ లేదు. అదే డాక్టర్స్ ప్రైవేటు హాస్పటల్స్‌కి వెళ్లి, వాళ్ల సర్వీసు ఇచ్చి, కొన్ని కోట్ల రూపాయలను ఆయా యాజమాన్యాలు సంపాదిస్తున్నాయి. దీనిని బట్టి తెలిసింది ఏమంటే పెద్దాసుపత్రులలో టెక్నాలజీని ప్రొవైడ్‌చేయాలని మరీ మరీ కోరుతున్నాను.

ఇంకో విషయం నర్సెస్‌కి సంబంధించినది. నర్సెస్ అనగానే ఈ రోజు Florence of the Nightingale గుర్తొస్తారు. Nurses are the Hospitality of the Hospital అంటారు. ఇది అక్షరాలా సత్యం. ఈ నర్సస్ ఈ ఆసుపత్రిలో సుమారు 1200 మంది ఉండాలి, కాని, ఆన్ రోల్‌లో కేవలం 240 మంది మాత్రమే ఉన్నారు. వార్ ఎమర్జెన్సీలో వీరిని రిక్రూట్‌మెంట్ చేయాలి. లేదంటే కొన్ని ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్‌ని థర్డ్ ఇయర్‌లో ఇంటర్న్‌షిప్‌ని ఈ హాస్పటల్‌కి అటాచ్‌చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

నాల్గవ విషయం ఏమంటే, హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ కూడా చాలా ఇబ్బందిగా ఉంది. ఈ హాస్పటల్‌లో మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, జనరల్ హాస్పటల్, సూపర్ స్పెషాల్టీ ఉన్నాయి. ఇంతమంది ఉన్నదానికి ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ని స్పెషల్ ఆఫీసర్‌గా ఈ అడ్మినిస్ట్రేషన్‌ను చూసుకొనేందుకు వీలుగా నియమించాలని కోరుతున్నాను.

లాస్ట్ పాయింట్ మీకు తెలియజేసేదేమంటే ఈరోజు అర్బనైజేషన్ జరగడం వల్ల చాలా మంది పేదవాళ్ళు కూడా ఫ్యాటల్ యాక్షన్ జరిగేటప్పుడు, చనిపోతారని తెలిసుండీ కూడా అటువంటి వాళ్లని కెజిహెచ్‌లో జాయిన్ చేయకుండా ప్రైవేట్ హాస్పటల్‌లో జాయిన్ చేస్తున్నారు. కెజిహెచ్‌లో జాయిన్ చేస్తే, ఏమమ్మా, కెజిహెచ్‌లో పడేశావా? ఈ రకంగా చంపేస్తావా? అని పక్కింటి వాళ్లు సూటిపోటి మాటలంటారని, ఇటువంటి సూటిపోటి మాటలకు పడకుండా ప్రైవేట్ హాస్పటల్‌లో జాయిన్ చేస్తున్నారు. కానీ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిన తర్వాత కూడా వాళ్లు బట్టకట్టలేని పరిస్థితి వస్తుంది. అందుకే ఢిల్లీ హైకోర్టు ఒక ఆర్డరును పాస్ చేసింది. ఇటువంటి ఎకనామికల్ బ్యాక్‌గ్రౌండ్ పీపుల్ అందిరికీ కూడా 37 ప్రైవేటు మెడికల్ హాస్పటల్స్‌ను పరిగణించి వాటిలో ఫుల్‌ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని, 25 శాతం అవుట్ పేషెంట్స్‌కి, 10 శాతం ఇన్‌పేషెంట్స్‌కి, దానికి ఒక నోడల్ ఆఫీసర్‌ని, వెబ్‌సైట్‌ని పెట్టి ఖాళీ ఉండే బెడ్స్ లిస్ట్‌ని కూడా వెబ్‌సైట్‌లో ఉంచమని చెప్పి హైకోర్టు ఆర్డరు ఇచ్చింది. ఒక పది హాస్పటల్స్ సుప్రీం కోర్టుకు వెళితే.......

(మైక్ కట్ చేయబడింది)

....

మిస్టర్ స్పీకర్ః రామకృష్ణ బాబు గారూ,

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు(విశాఖపట్నం ఈస్ట్)ః అధ్యక్షా, కె.జి.హెచ్.హాస్పిటల్ ఉత్తరాంధ్ర జిల్లాలకి తలమానికం. ఈనెల నాల్గవ తేదీన గౌరవ మంత్రివర్యులు కె.జి.హెచ్ హాస్పిటల్‌కు సంబంధించి సమీక్ష జరిపారు. ఈ కె.జి.హెచ్.హాస్పిటల్‌కు 1923 సంవత్సరానికి ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌ని ఏర్పాటుచేయడం జరిగింది. ఇప్పుడు అది శిథిలావస్థకు చేరింది. రూ.30 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. ఐదు కోట్ల రూపాయలు

యు.జి.పి.కి శాంక్షన్ చేయడంజరిగింది. జి.వి.ఎం.సి. వారు రెండు కోట్ల రూపాయల పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మిగతా మూడు కోట్లు కూడా మంజూరు చేయాలని కోరుతున్నాను.

మా మూడు జిల్లాలకు కె.జి.హెచ్.హాస్పిటల్ చాలా అవసరం. నర్సింగ్ స్టాఫ్, వార్డ్ బాయ్స్ చాలా తక్కువ మంది ఉన్నారు. కె.జి.హెచ్.లో 27 వెంటిలేటర్లు ఉంటే, వాటిలో 13 వెంటిలేటర్లు మాత్రమే పనిచేస్తున్నాయి. 14 వెంటిలేటర్లు పనిచేయడం లేదు. ఈ 14 వెంటిలేటర్లను 'వేలా' అనే ఒక తమిళనాడుకు చెందిన కంపెనీ సరఫరా చేసింది. వాటిని సర్వీసింగ్ చేయడానికి, మెయింటెనెన్స్ చేయడానికి కూడా ఆ కంపెనీ వాళ్ళు రావడంలేదు. ఒక్కోదానికి మరమ్మత్తులు చేయడానికి సుమారు రూ.4 లక్షల నుండి రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందని అంటున్నారు. కొత్తవి కొంటే ఒక్కోదానికి రూ.11 లక్షల నుండి రూ.13 లక్షలు అవుతుంది. గత ప్రభుత్వ పాలకులు ఈ ప్రభుత్వాసుపత్రులను నిర్వీర్యం చేయడం వలన ఈ వైఫల్యాలు జరిగాయి. సి.టి.స్కాన్ లేదు. ట్రామా కేర్ వారికి 10 నెలల నుండి జీతాలు లేవు. తక్షణమే మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః ఇంకా ఏమైనా చెప్పదలిస్తే మంత్రిగారికి లిఖితపూర్వకంగా పంపించండి. మినిస్టరు గారు.

డాక్టర్ కామినేని శ్రీనివాస్(కైకలూరు)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు కె.జి.హెచ్. హాస్పిటల్ విశాఖపట్నంను సింబలైజ్ చేస్తుంది. ఈరోజు దాని పరిస్థితి గురించి చెప్పుకోవడానికి కూడా సిగ్గుగా ఉంది. గత ప్రభుత్వం సొంతం నెగ్లెక్ట్ చేసింది. అక్కడ 1400 మంది పేషెంట్లు ఉంటే, 240 మంది నర్సులున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10,000 మంది నర్సుల పోస్టులు ఖాళీగా వున్నాయి. త్వరలోనే వాటిని భర్తీ చేస్తాం. అలాగే, నిన్ననే రిలీజ్ చేసిన జీ.ఓ. ప్రకారం ట్రామాకేర్ వారికి రూ.2.7 కోట్లు రిలీజ్ చేసాం. వాళ్ళు కూడా నిన్ననే జాయినయ్యారు. తప్పకుండా ఈ ప్రభుత్వ ఆసుపత్రుల్ని అభివృద్ధి పరచాలని, డయాగ్నొస్టిక్ సర్వీసెస్‌తోపాటు, అన్ని సర్వీసులను, ప్రభుత్వాసుపత్రుల పనితీరును మెరుగుపరిచేందుకు గాను గౌరవ ముఖ్యమంత్రి గారు త్వరలోనే ఒక సమావేశం నిర్వహించడం ద్వారా మావంతు ప్రయత్నంగా కృషిచేస్తాము.

* * *

**మిస్టర్ స్పీకర్ః 2014-2015 సంవత్సరానికి వ్యవసాయ అనుబంధ రంగాల వివరణ పట్టిక సమర్పణ. వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు...**

# వ్యవసాయ బడ్జెట్ ఉపన్యాసము
# (2014-15)

**గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు** : గౌరవనీయులైన అధ్యక్షా మరియు సభ్యులారా !

- తమ అనుమతితో 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ తొలి బడ్జెట్ సమర్పిస్తున్నాను
- గౌరవ శాసనసభ్యులకు శుభాభివందనాలను తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మొట్టమొదటి వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించుటకు నాకు ఈ అవకాశము కలిగించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుచున్నాను.
- రైతులు ఎదుర్కొంటున్న సామాజిక మరియు ఆర్థిక పరిస్థితులను వ్యవసాయమునకు అనుకూలంగాను, లాభసాటిగాను మరియు సుస్థిరపరుచుటకు ఈ ప్రభుత్వం దృఢనిశ్చయంతో ఉన్నది.

గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు** వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు వారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త మరియు నోబుల్ బహుమతి గ్రహీత అయిన నార్మన్ బోర్లాగ్ చెప్పిన "**ఏదైన వేచివుండగలదేమో, కాని వ్యవసాయం విషయంలో ఉపేక్ష పనికిరాదు** "(Everything else can wait, Agriculture can't) అను సూక్తిని సవినయంగా మనవిచేస్తున్నాను.

**వ్యవసాయము :**

ఆంధ్రప్రదేశ్ "భారతదేశ ధాన్యాగారము" గా వర్ణించబడినది మరియు ఆంధ్రప్రదేశ్ జనాభాలో దాదాపుగా 62% వ్యవసాయముపై ఆధారపడి ఉన్నారు.

**వ్యవసాయ రంగంలో క్లిష్టపరిస్థితిః**

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం వ్యవసాయ భూమి విస్తీర్ణం 63.54లక్షల హెక్టార్లు కాగా అందులో వరి, నూనెగింజలు, పప్పుధాన్యములు, ప్రత్తి, మొక్కజొన్న ప్రధాన పంటలుగా పండించబడుతున్నవి. వ్యవసాయ మరియు అనుబంధ రంగముల పెరుగుదల రేటు నేరుగా ఆర్థికవ్యవస్థ మీద మరియు స్థూల రాష్ట్ర ఉత్పత్తి మీద ప్రభావం కలిగి ఉంటుంది. మన ప్రభుత్వం క్లిష్ట పరిస్థితిలో ఉన్న వ్యవసాయ రంగమును గత ప్రభుత్వం నుండి వారసత్వంగా పొందినది. స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి వ్యవసాయ మరియు అనుబంధ రంగముల వాటా 2003-04 సంవత్సరములో 54.33% గా ఉండగా అది 2012-13 కాలములో 49.28% కి తగ్గింది.

ప్రధానపంటల ఉత్పాదకత కుంటుపడినది. గత దశాబ్దకాలంలో వ్యవసాయ ఖర్చు అత్యధికంగా పెరిగి తదనుగుణంగా రైతుల ఆదాయంలో పెరుగుదల లేకపోవుటవలన రైతులు నిరంతర ఒడిదుడుకులకు మరియు అప్పులకు గురయినారు.

గత 10 సంవత్సరాల కాలంలో ద్రవ్యోల్బణము రేటు 4.43 నుండి 9.56గా నమోదైనది. దీని మూలంగా రైతుల ఆదాయం గణనీయంగా తగ్గినది. దీనికి ఇతర ముఖ్య కారణాలుః కూలీ ఖర్చులు పెరుగుట, వనరుల ధరలు పెరుగుట మరియు ఇతర వస్తువుల ధరలు కూడా గణనీయంగా పెరుగుటవలన ఈ పైన ఉదహరించిన కారణాలన్నీ కలిపి రైతును విపరీత దారిద్ర్య పరిస్థితులకు దారి తీయడంవలన, బలవంతపు మరణములు 1994-2003లో 310 నుండి 2004-14లో 1943కు పెరిగినవి. వ్యవసాయరంగం లోని సంక్షోభమును తూర్పుగోదావరి జిల్లాలో 85050ఎకరాలలో పంట విరామము 2011 ఖరీఫ్ కాలంలో ప్రకటించడం ద్వారా తేటతెల్లమైనది.

2004-09 సంవత్సరములో గత ప్రభుత్వము సంయుక్త ఎ.పి.రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అంచనా ఖర్చు రూ.127.10 కోట్ల వ్యయముతో క్లౌడ్ సీడింగ్ ఆపరేషన్స్‌లను ఎలాంటి గమనించదగ్గ ఫలితములు లేకుండా నిర్వహించినది.

గత దశాబ్దకాలంలో రైతులు మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల వలన ఉత్పత్తులకు తగిన ప్రతిఫల మద్దతు ధరను పొందలేకపోయినారు. గిరాకీ లేని సమయంలో వారి ఉత్పత్తులను నిల్వ చేసుకొనుటకు వారికి అనుకూలమైన నిల్వ సౌకర్యములు సరిపోయినంతగా ఏర్పాటు కాలేదు.

వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ సౌకర్యము తద్వారా ఉత్పత్తుల విలువ పెంచే సదుపాయాలను ఏర్పాటు చేయలేదు.

**గౌరవ అధ్యక్షా !**

ప్రతికూల మరియు సంక్లిష్ట పరిస్థితుల ద్వారా వెనుకబడిన వ్యవసాయ రంగమును లాభసాటిగా మరియు సుస్థిరంగా అభివృద్ధి చేయుటకు ఈ ప్రభుత్వం దృఢనిశ్చయంతో ఉంది.

ఈ ప్రభుత్వం సాగు ఖర్చు తగ్గించుటలోను, ఉత్పాదకత పెంచడంలోనూ, వ్యవసాయ విస్తరణను పటిష్టపరచడంలోనూ సరియైన వ్యవసాయ యాంత్రీకరణ చేపట్టడంలోనూ మరియు భూసార సంరక్షణ సరైన మోతాదులో ఎరువులు వాడడంద్వారా రైతులకు ఆదాయాన్ని పెంచేదిశగా దృష్టి కేంద్రీకరిస్తుంది.

డా|| జాషువా సరిగా చెప్పారు.

**"వాని రెక్కల కష్టంబు లేనినాడు, సస్యరమ పండి పులకింపసంశయించు**
**వాడు చెమటోడ్చి ప్రపంచమునకు, భోజనము బెట్టు వాడికి భుక్తిలేదు "**

–గుర్రం జాషువా

**వ్యూహాలు మరియు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 'అన్నదాతల 'దయనీయ పరిస్థతి పరిశీలనలోనికి తీసుకొని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పథకమును ప్రకటించి సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర విభజన వలన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ నిర్ణయము తీసుకున్నది. మనకు కొత్త రాష్ట్రమును రాజధాని మరియు తగువిధమైన ఆర్థిక వనరులు లేకుండా సంక్రమించుకొన్నాము. క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిలో ఉన్నప్పటికీ రైతులకు చేదోడుగా ఉండి వారిద్వారా వ్యవసాయ ఉత్పత్తులు పెంచి మన రాష్ట్రం యొక్క ఆర్థికస్థితిని పునర్నిర్మించడానికి దోహదపడే విధంగా ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ఈ సందర్భంగా సాహసోపేతమైన 'రుణమాఫీ 'అమలు చేస్తూ ప్రతి రైతు కుటుంబానికి రూ.1.5లక్షలు రుణమాఫీ చేసినందుకు, రాష్ట్ర రైతుల తరపున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రూ.5000కోట్ల రూపాయలు పంట రుణమాఫీకి ప్రతిపాదించబడినది. క్షేత్రస్థాయి బట్టి మిగిలిన వనరులను సమకూర్చడం జరుగుతుంది. 2014-15 సంవత్సరంలో మన మొట్టమొదటి వ్యవసాయ బడ్జెట్‌లో వ్యవసాయ మరియు అనుబంధ రంగములకు పెద్దపీట వేస్తూ ప్రణాళికలో

రూ.6735.44కోట్లు మరియు ప్రణాళికేతర బడ్జెట్‌లో రూ.6373.95కోట్లు కేటాయించదలిచాము.

క్లిష్టపరిస్థితిలో ఉన్న వ్యవసాయ రంగ అభివృద్ధికి, సంరక్షణకు ఈ ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. జాతీయ సుస్థిర వ్యవసాయ మిషన్ (NMSA ) క్రింద మా ప్రభుత్వం భూసార పరీక్షలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తూ , భూచేతన కార్యక్రమం ద్వారా మరియు ఇక్రిశాట్ (ICRISAT ) వారి సహకారంతో ప్రతి గ్రామంలో భూసార పోషక లోపాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి రైతులకు రాయితీద్వారా సూక్ష్మపోషకాలను అందజేయుటకు మరియు ప్రతి రైతుకు సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చుటకు నిర్ణయించడమైనది.

ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో రిమోట్ సెన్సింగ్ డేటా, జిఐఎస్ (Geographical Information System) మరియు జిపిఎస్ (Geographical Positioning System) ల మరియు భూసార మ్యాపింగ్ ద్వారా సరైన మోతాదులో ఎరువులను సిఫారసు చేయడం జరుగుతుంది.

గత కొద్ది సంవత్సరాలుగా ఉత్పాదకతలో అభివృద్ధి లేదు. ఉత్పాదకత పెంచుటకు ముఖ్యంగా వరి, వేరుశనగ, కంది పంటలకు ఉత్పత్తిలో అత్యధిక ప్రగతి సాధించిన రాష్ట్రాలతో సమానముగా కొత్త వంగడాలు మరియు శాస్త్రీయ పద్ధతుల అనుకరణతో ఉత్పాదకత స్థాయిని పెంచడం జరుగుతుంది. 2013-14 సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 116.64లక్షల మెట్రిక్ టన్నులు. 2014-15 సంవత్సరంలో 127.04 మెట్రిక్ టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నాము. మా ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థ అయిన ఇక్రిశాట్ (ICRISAT ) మరియు ఇతర ప్రొఫెషనల్ సంస్థలద్వారా కరువు మరియు వర్షాధార ప్రాంతాలలో ఉత్పాదకత, సుస్థిరత పెంచే ప్రయత్నం చేస్తుంది.

2014-15 సంవత్సరంలో నాణ్యమైన మరియు ధృవీకరించిన విత్తన సరఫరా చేయుటకు, రాయితీ ఇవ్వడానికిగాను రూ.212కోట్లు ప్రతిపాదించడమైనది.

వ్యవసాయ యాంత్రీకరణకు ప్రాధాన్యమిస్తూ 2014-15 సంవత్సరంలో వ్యవసాయ యంత్రపరికరాల సరఫరా, సస్యరక్షణ యంత్రాలు మరియు ఇతర వ్యవసాయ యాంత్రీకరణ కిరాయి కేంద్రాలు, సేవాకేంద్రాలకు సబ్సిడీ నిమిత్తము రూ.90కోట్లు ప్రతిపాదించాము.

పెరుగుతున్న సాగు ఖర్చు రైతులకు సమస్యగా మారింది. అందువలన సరియైన పర్యవేక్షణ ద్వారా జీవన ఎరువులు, సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించి తద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించవచ్చు.

లక్ష రూపాయల లోపు పంటరుణాలు తీసుకున్న రైతులకు పూర్తి వడ్డీ రాయితీ, లక్ష నుండి 3 లక్షల రూపాయల లోపు రుణాలు తీసుకున్న రైతులకు పావలా వడ్డీ కొరకు రూ.230 కోట్లు ప్రతిపాదించబడినది. ఈ రాయితీ సకాలంలో రుణం చెల్లించిన రైతులకు వర్తిస్తుంది.

**అధ్యక్షా!**

ప్రస్తుత తరుణంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆహార మరియు పోషక ఆహార భద్రత మరియు జీవనోపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.

ఈ లక్ష్యము సాధించుటకు మరియు 76 లక్షల మంది రైతులకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు అందచేయుటకు ఒక క్రొత్త ఒరవవడితో "పొలం పిలుస్తోంది" అనే విస్తరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

వ్యవసాయంలో విస్తరణ విభాగాన్ని పటిష్టపరచుటకుగాను ఆదర్శరైతులను తొలగించి, వ్యవసాయ విద్యార్హత కలిగిన బహుళ ప్రయోజక విస్తరణ అధికారులను (MPEOs) నియమించుటకు నిర్ణయించడమైనది.

జాతీయ వ్యవసాయ విస్తరణ మరియు సాంకేతిక మిషన్ (NMAET) ద్వారా అన్ని వ్యవసాయ అనుబంధ శాఖలు, పరిశోధన సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన ఏజెన్సీ మరియు రైతు సంస్థలతో అనుసంధానం కలిగి ఉంటుంది. 2014-15 సంవత్సరమునకు గానూ రూ.62.21కోట్లకు కార్యాచరణ ప్రణాళికను ఆమోదించడమైనది.

2014-15సంవత్సరంలో జాతీయ ఆహార భద్రత మిషన్‌లో (NFSM) ముతకధాన్యాలు మరియు వాణిజ్యపంటలు కూడా చేర్చడమైనది. ప్రస్తుత సంవత్సరంలో వరి పంటను నేరుగా విత్తే విధానం, డ్రమ్‌సీడర్, సామూహిక ప్రదర్శన క్షేత్రాలు, అంతర పంటలు మరియు వరిచేల గట్లపై కంది పంటను వేయు కార్యక్రమాలలో దాదాపు 3.6లక్షల హెక్టార్ల లక్ష్యంగా పెట్టుకొని, తద్వారా మన రాష్ట్ర ఉత్పాదకతను పెంచడానికి దృష్టి కేంద్రీకరించడమైనది. ఇందుకుగాను 2014-15సంవత్సరానికి రూ.153.23కోట్లు కేటాయించడమైనది.

జాతీయ నూనెగింజల మరియు ఆయిల్‌పామ్ మిషన్ ద్వారా నూనెగింజలు, ఆయిల్‌పామ్ మరియు చెట్ల నుండి నూనె తీసేపంటల్లో ఉత్పత్తిని పెంచడానికిగాను ఈ సంవత్సరం రూ.59.28కోట్లు ప్రతిపాదించడమైనది.

ప్రస్తుత సంవత్సరానికి గాను కేంద్రప్రభుత్వ సహాయంగా రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం ద్వారా మన రాష్ట్రానికి వ్యవసాయ అనుబంధ శాఖలకు రూ.237.08కోట్ల రూపాయలు కేటాయించారు. రాష్ట్ర విభజనవలన డి.ఎన్.ఏ.ఫింగర్ ప్రింటింగ్ మరియు జన్యుమార్పిడి పంటల పరీక్షాకేంద్రం (DNA Lab) మరియు జీవ క్రిమిసంహారక నాణ్యత నియంత్రణ పరీక్షా కేంద్రాలను (B P Lab) విత్తనములు మరియు జీవక్రిమి సంహారక నాణ్యత పరిరక్షించుటకు మన రాష్ట్రంలో ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమైనది.

వర్షాధార ప్రాంత అభివృద్ధి కార్యక్రమము, జాతీయ సుస్థిర వ్యవసాయ మిషన్‌లో ఒక ముఖ్యమైన అంశము. ప్రాంతాలకు అనుగుణంగా పంటల సరళి, సహజ వనరులను పరిరక్షించుకోవటానికి ఈ సంవత్సరం రూ.169.71కోట్లు కేటాయించడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెరుగుపరిచిన జాతీయ వ్యవసాయ బీమా పథకం (Modidfied National Agriculture Insurance Scheme) మరియు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకము (Weather Based Crop Insurance Scheme) ల క్రింద 13 జిల్లాల్లో ఈ సంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌లో అమలుపరుచుటకు నోటిఫికేషన్ జారీ చేయడమైనది.

**ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం:**

ప్రధానంగా ఈ విద్యాలయం వ్యవసాయంలో మరియు అనుబంధ శాఖలలో విద్య, పరిశోధన మరియు విస్తరణ, వ్యవసాయ ఇంజనీరింగ్, సాంకేతిక పరిజ్ఞానం, హోమ్ సైన్స్ రంగాలలో వ్యవసాయాన్ని లాభసాటి గాను మరియు సుస్థిరపరచుటకు కార్యక్రమాలు చేపడుతుంది.

వివిధ పంటలలో అనువైన యాంత్రీకరణ పరికరాలను రూపొందించటం మరియు క్షేత్రస్థాయిలో ప్రదర్శన క్షేత్రాలు, శాస్త్రవేత్తలచే రైతుల పొలాల్లో సందర్శన మరియు చీడపీడల నిర్ధారణ మరియు రైతుల శిక్షణ ప్రణాళికలో చేర్చబడింది.

మన రాష్ట్రంలో పండించే ముఖ్య పంటలైన వరి, మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ, ప్రత్తి మరియు చెరుకులలో ఉత్పాదకతను పెంచడానికి, అనువైన అధిక దిగుబడినిచ్చే వంగడాలను మరియు వాతావరణం మరియు జీవన ఒడిదుడుకులను తట్టుకొనే రకాలను రూపొందించి ఉత్పాదకతను పెంచడానికి కృషి చేయటం జరుగుతున్నది.

వ్యవసాయ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువమంది రైతులకు అందేవిధంగా శాస్త్రవేత్తలచే పంటపొలాలను పరిశీలింపచేసి క్షేత్రస్థాయి ప్రదర్శనలు, ప్రయోగాలు ముమ్మరము చేసి తద్వారా రైతులకు వ్యవసాయ పరిజ్ఞానం పెంపొందించుటకు ప్రణాళికను రూపొందించుట జరిగింది.

రాష్ట్రం విడిపోవడం వలన ప్రస్తుతం ఉన్న విశ్వవిద్యాలయం హైదారాబాద్‌లో ఉన్నందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం జాతీయస్థాయి గుర్తింపు కలిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదించినది. ఇందుకుగాను మొదటి విడతగా రూ.50కోట్లు కేటాయించడమైనది.

ప్రస్తుతం ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 192.92కోట్ల రూపాయలు ఈ ప్రణాళికలో ప్రతిపాదించడమైనది.

**ఉద్యానశాఖః**

మన రాష్ట్రంలో ఉద్యాన పంటలు 16.26లక్షల హెక్టార్లలో సాగు చేయబడుతూ సంవత్సరానికి 255.69లక్షల మెట్రిక్ టన్నుల పంటను ఉత్పత్తి చేయుచున్నారు. దేశంలో ఆయిల్‌పామ్, టొమేటో, మిరప, పసుపు మరియు మామిడి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో మరియు పూల ఉత్పత్తిలో రెండవస్థానంలో ఉన్నది. ఉద్యాన రంగం విభిన్నమైన పంటల సాగుకు అవకాశం కల్పిస్తూ వ్యవసాయరంగం నుండి విడదీయలేని అంశముగా ఆవిర్భవించి, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను నెలకొల్పుటకు పెద్దమొత్తంలో నైపుణ్యం కలిగిన మరియు నైపుణ్యంలేని కూలీలకు ఉద్యోగ అవకాశాలను కల్పించుచున్నది. ఉద్యానరంగం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 5.16శాతం కలిగి ప్రధాన అభివృద్ధి రంగంగా గుర్తించడమైనది.

ఈ ప్రభుత్వం మన రాష్ట్రంలో తోటల పెంపక అభివృద్ధి కొరకు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ఈ క్రింద తెలిపిన వ్యూహాల ద్వారా అమలు చేయతలపెట్టినది.

1. పాతతోటల పునరుద్ధరణ, సేంద్రీయ వ్యవసాయం, అధిక దిగుబడులనిచ్చు హైబ్రిడ్ రకాలను సరఫరా చేయుట, టిష్యూ కల్చర్ మొక్కల సాగును ప్రోత్సహించుట మరియు అంతర పంటల సాగుద్వారా అధిక దిగుబడులను సాధించి సుస్థిర అభివృద్ధికి దోహదపడుట.

2. బిందుసేద్యం ద్వారా ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుట.

3. సమగ్ర సస్యరక్షణ మరియు సమగ్ర పోషక యాజమాన్యాలను ఆచరించి పంటల నాణ్యత పెంచడము.

4. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానములైన హరిత గృహములు మరియు ప్యాకింగ్ ద్వారా నాణ్యమైన పంటను సాధించుట.

5. పంటకోత అనంతర యాజమాన్య మౌలిక సదుపాయలైనటువంటి ప్రీ కూలింగ్ మరియు శీతల గిడ్డంగులు, మాగబెట్టు గదులు, రిఫ్రిజిరేటర్ వ్యాన్ మరియు తాజా కూరగాయలు అమ్ముకునే వాహనములను నెలకొల్పుట.

6. అగ్రి ఎక్స్‌పోర్ట్ జోన్‌లను పునరుద్ధరించుట ద్వారా ప్రాసెసింగ్, మార్కెటింగ్ మరియు ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతులయ్యే విధంగా చేయుట.

7. వ్యవసాయ కూలీలను మరియు వనరులను సమర్థవంతంగా వినియోగించుటకు ప్రత్యేక పంట క్లస్టర్‌లను ఏర్పాటుచేసి, మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయుట.

ఈ ప్రభుత్వం ఆన్‌ఫామ్ వాటర్ మేనేజ్‌మెంట్ పథకం క్రింద బిందు సేద్యమును పెద్ద ఎత్తున చేపట్టుటకు రూ.348.33కోట్ల నిధులను సమకూర్చుటకు ప్రతిపాదించడమైనది.

2014–15 ఆర్థిక సంవత్సరంలో రూ.34.80 కోట్లతో కేంద్రప్రభుత్వ సహకారంతో "సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్" పథకమును అమలు చేయుచున్నాము. దీని క్రింద వివిధరకాల పథకములు అనగా కొత్తతోటల సాగు విస్తీర్ణము పెంచుట, హైబ్రిడ్ కూరగాయలు, పూలసాగు మొదలుగునవి చేపట్టుటకు నిర్ణయించడమైనది.

"జాతీయ నూనెగింజలు మరియు ఆయిల్‌పామ్ మిషన్" పథకం ద్వారా 2014–15 ఆర్థిక సంవత్సరంలో రూ.33.60కోట్ల నిధులతో అధిక విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టుట జరుగుచున్నది.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కెవివై) పథకం ద్వారా రూ.34.46కోట్లతో సగటు దిగుబడులను పెంచే పథకాలు అనగా హైబ్రిడ్ కూరగాయ విత్తన సరఫరా, పందిళ్లు, తీగపందిళ్లు, కోత పరికరాలు చేపట్టుచూ రైతు పంట ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహించుట జరుగుతుంది.

**డా|| వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీః**

ఈ విశ్వవిద్యాలయము హార్టికల్చర్ మరియు దానికి సంబంధిత రంగాలలో విద్య, పరిశోధన మరియు విస్తరణ రంగాలలో సేవలందించుటకు నిర్దేశింపబడినది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కొత్తగా ఏర్పడిన దృష్ట్యా ఈ విశ్వవిద్యాలయము కూరగాయల పెంపకం, పూలపెంపకం, ద్రాక్షతోటల పెంపకం, ఇతర పండ్లమీద పరిశోధన మరియు నాణ్యమైన మొక్కలు ఉత్పత్తి చేయుటకు ప్రతిపాదించబడిన పరిశోధన కేంద్రములను బలోపేతం చేయుటకు ప్రణాళిక యాపొందించబడినది.

ఈ విశ్వవిద్యాలయము రక్షితసాగు, వ్యవసాయ యాంత్రీకరణ, పంటకోత ముందు మరియు అనంతర యాజమాన్యము, నాణ్యత నియంత్రణ, బయోటెక్నాలజీ మొదలగు రంగాలలో పరిశోధనా కేంద్రములను అభివృద్ధి చేయుటకు ప్రతిపాదన చేస్తున్నది.

**వ్యూహంః**

కేటాయించబడిన బడ్జెట్ విద్యను నేర్పించుటకు, క్రొత్త వంగడాలు / హైబ్రిడ్ల కొరకు పరిశోధనలు నిర్వహించుటకుగాను మరియు రాష్ట్రంలోని ఉద్యాన రైతులను సామాజికంగా, ఆర్థికంగా వృద్ధిలోనికి తెచ్చుటకు వివిధ ప్రాంతాల ప్రత్యేక సమస్యలు పరిష్కరించి సమర్థవంతంగా ఉత్పత్తి పెంచుటకు ఉపయోగించబడుతుంది.

**ముఖ్య ఉద్దేశ్యముః**

వివిధరకాల ఉద్యాన పంటలలో కొత్త రకములను విడుదల మరియు పరిశోధన ద్వారా అభివృద్ధి చేయబడిన టెక్నాలజీలు రైతులకు అందించుటవలన ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యాన పంటలలో 15 నుండి 20 శాతం వరకు దిగుబడులు పెరుగుతాయి. 2014-15 సంవత్సరములో రూ.30.61కోట్లు, డా.వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్శిటీకి కేటాయించబడ్డాయి.

**పట్టుపరిశ్రమః**

ఆంధ్రప్రదేశ్‌లో పట్టు పరిశ్రమ ఒక సుస్థిరమైన మరియు ఆర్థికపరమైన విభాగము. ఇది గ్రామీణ ప్రాంతాలలో అనుకూలమైన లాభసాటి పంట. ఆంధ్రప్రదేశ్ పట్టు ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్నది. పట్టుపరిశ్రమలో ముఖ్యమైన అంశములైన పట్టుపురుగుల పెంపకము మరియు రీలింగ్ వంటి పట్టు ఉత్పత్తికి సంబంధించిన పనులలో 60% మహిళలు పాల్గొనుచున్నారు. మన ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్‌ను పట్టువస్త్రముల ఉత్పత్తి మరియు ఎగుమతుల్లో ముందంజలో నడిపించుటకు కృషి చేస్తున్నది.

ఈ లక్ష్యమును సాధించుటకు పట్టు పరిశ్రమ శాఖ ఈ క్రింది ప్రణాళికను రూపొందించినది.

- ఈ–గవర్నెన్స్ ద్వారా ప్రధాన కార్యాలయమును ఎలక్ట్రానిక్ అనుసంధానము చేసి సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు బాధ్యతాయుతమైన పాలన చేయుట ద్వారా అన్ని యూనిట్లకు ఈ–మెయిల్ సర్వీసు, రైతులకు/రీలర్లకు మరియు పట్టు నేతగాళ్లకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా ప్రోత్సాహకాలను బదిలీచేయుట, ఎస్.ఎమ్.ఎస్.ద్వారా పట్టుగూళ్ల ధరలను అందుబాటులో ఉంచుట.

- బైవోల్టైన్ మల్బరీ మరియు టస్సర్ పట్టు నాణ్యత మరియు పరిమాణము మెరుగుపరచి అనంతపురము, చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాలలో "సిల్కు హబ్" లను ఏర్పాటు చేయుట.

- పెట్టుబడులను పెంచి మల్బరీ తోటల విస్తీర్ణము పెంచుట.

- శిక్షణ మరియు ప్రచారం ద్వారా మల్బరీ తోటల పెంపం ప్రయత్నాలను బలోపేతం చేయుట.

- క్లస్టర్ విధానం ద్వారా మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకము, పట్టు రీలింగ్/ట్విస్టింగ్, పట్టు నేత రంగాలను ప్రోత్సహించుట.

- ఇతర ప్రభుత్వ పథకాలైన బిందు సేద్యం, నాబార్డు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకము మొదలైన వాటితో కలసి పనిచేయుట ద్వారా మెరుగైన ఫలితాలు సాధించుట.

- 2014-15 సంవత్సరంలో రూ.122.92కోట్లు బడ్జెట్ కల్పించబడినది.

**పశుసంవర్ధకశాఖః**

**'ఒక దేశం గొప్పదనం అక్కడ పశువులను పోషించే విధానం చూసి నిర్ణయించవచ్చు'** అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ.

దేశంలో పశుసంవర్ధక రంగం తగినంత గౌరవాదరణలు పొందుతున్న రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఉత్తమ ఉదాహరణగా నిలుస్తుంది.

ఒంగోలు, పుంగనూరు జాతుల ఆవులు; గోదావరి జాతి గేదెలు; నెల్లూరు జాతి గొర్రెలు; ఆశీల్ జాతి కోళ్లను కలిగిన రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రఖ్యాతి గాంచిందని ఈ ప్రతిష్టాత్మకమైన సభలో చెప్పడానికి నేను గర్విస్తున్నాను.

మన రాష్ట్రంలోని 126.65లక్షల కుటుంబాలలో 46.45లక్షల కుటుంబాలు (36.68%)పశుపోషణ సంబంధిత వృత్తులలో ఉన్నాయి. మన రాష్ట్రంలో ఎంతో విలువైన పశుసంపద ఉంది. దేశములో ఆవులు (15వ స్థానం), గేదెలు (5వ స్థానం); గొర్రెలు(2వ స్థానం); కోళ్లు (3వ స్థానం)లో ఉన్నవి. భారతప్రభుత్వం 2012-13లో ఆమోదించిన అంచనాల ప్రకారం రాష్ట్ర విభజన తర్వాత కూడా మనం కోడిగుడ్ల ఉత్పత్తిలో దేశంలో మొదటిస్థానంలోనూ, మాంసం ఉత్పత్తిలో 4వ స్థానంలోనూ; పాల ఉత్పత్తిలో 6వ స్థానంలోనూ ఉన్నాం.

రాష్ట్ర స్థూల వార్షిక ఉత్పత్తి(జియస్‌డిపి)లో 6.74% అనగా రూ.33,600కోట్లు పశుసంవర్ధక రంగం నుంచి లభిస్తోంది. వచ్చే అయిదేండ్లలో రాష్ట్ర స్థూల వార్షిక ఉత్పత్తికి రూ.60వేల కోట్లు భాగం పంచుకొనేలాగా ఈ రంగం 10% నుంచి 12% వార్షిక వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా వేస్తున్నాం.

1994-2004 మధ్య రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన వివిధ వినూత్న వ్యవస్థాగత విధానాల ద్వారా పశుపోషణలో ఉన్న గ్రామీణ పేదరైతు కుటుంబాల సామాజిక, ఆర్థిక జీవన ప్రమాణాలను అభివృద్ధి చేశామని ఈ ప్రతిష్టాత్మకమైన సభలో ప్రకటించడానికి నేను గర్విస్తున్నాను. ఉదాహరణకు దేశవాళీ ఆవులు, గేదెలలో జాతి నాణ్యత పెంచేందుకు కృత్రిమ గర్భోత్పత్తి పథకం ద్వారా రాష్ట్రంలో పశువుల జాతి నాణ్యత చెప్పుకోదగినంతగా మెరుగైంది.

పాడిపశువుల జాతి అభివృద్ధి రంగంలో రాష్ట్రమంతటికీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించడానికి 1999లో స్థాపించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపశుగణాభివృద్ధి సంస్థ దేశంలోనే మొదటి సంస్థ. గోపాలమిత్ర పథకం ద్వారా రైతుల ఇంటిముంగిటకే కృత్రిమ వీర్యధారణ సౌకర్యాన్ని విస్తరించడం ద్వారా రాష్ట్రంలో పశువుల జాతి అభివృద్ధి ప్రక్రియ ఊపందుకుంది. 1999-2000 కాలంలో కృత్రిమ వీర్యధారణ కేంద్రాలు ఎక్కడా లేవు. ఈ కేంద్రాలు 2003-04కు 1116కు విస్తరించాయి. గ్రామ వికాస్ యోజన ద్వారా స్వచ్ఛంద సంస్థ జెకె ట్రస్టుకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిన 150 కేంద్రాలలో ఈ పథకం అమలును అప్పగించాం. తద్వారా సంకరణకు వీలైన నాణ్యతకల పాడిపశువుల సంఖ్య 5%పెరిగింది.

పశుగణ ఆరోగ్య విభాగంలో పాడిపశువుల పోషణలో ఆర్థికంగా ఎంతో ప్రభావం చూపే గాలికుంటు వ్యాధి నివారణకు, గొర్రెలు, మేకలలో నట్టల నివారణకు వ్యాధినిరోధక టీకాల ఉచిత పంపిణీకి దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రం అమలు చేసింది. జన్మభూమి పథకం కింద నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలలో చెప్పుకోదగినంతగా నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు బదిలీ చేశాం.

పై కార్యక్రమాల ద్వారా పశుసంవర్ధక శాఖ గ్రామ స్థాయి వరకూ విస్తరించగలిగినా, గత పది సంవత్సరాలలో పాడిపశువులలో దిగుబడులు తక్కువగా ఉండటం, గ్రామాలలో సరైన భవన సౌకర్యాలు లేకపోవడం, పశుగణ ఉత్పత్తులకు లాభదాయక ధరలు లభించకపోవడం, పశుగ్రాసం, దాణాల సరఫరాకు సంబంధించిన వనరుల కొరత, బడ్జెట్ కేటాయింపులలో లోపం వంటి సమస్యలున్నాయి.

2014-15సంవత్సరానికి పశుసంవర్ధక రంగానికి ప్రణాళికా వ్యయం కింద రూ.196కోట్లు, ప్రణాళికేతర వ్యయం కింద రూ.527.32కోట్లు మొత్తం రూ.723.32కోట్లు కేటాయించాలని ప్రతిపాదించడమైనది.

సాధారణ ప్రణాళిక కింద రూ.15కోట్లు, గ్రామీణ సౌకర్యాల అభివృద్ధి నిధి(ఆర్.ఐ.డి.ఎఫ్) కింద రూ.50కోట్లు, కేంద్ర ప్రభుత్వ సహాయంతో నడిచే రాష్ట్ర పథకాల అమలుకు రూ.131కోట్లు కేటాయించాలని ప్రతిపాదించాం. ఈ విధంగా మొత్తం 2014-15 సంవత్సరానికి మొత్తం 196కోట్లు పశుసంవర్ధకశాఖను అభివృద్ధి చేయడానికి వినియోగిస్తాం.

సునందిని(దూడల పోషణ)పథకం ద్వారా ఎస్సీ ఉప ప్రణాళిక కింద పశుగణాల యజమానులుగా ఉన్న ఎస్సీ కుటుంబాల అభివృద్ధికి రూ.10కోట్లు, పాడిపశువులు/మినీ గొర్రెల యూనిట్ల సరఫరా ద్వారా గిరిజన ఉపప్రణాళిక కింద గిరిజన కుటుంబాల అభివృద్ధికి

రూ.3.82కోట్లు ఖర్చు చేయాలని ప్రతిపాదిస్తున్నాం. ఇతర వర్గాలకు రూ.1.19కోట్లు ప్రతిపాదించడమైనది.

పశువైద్యశాలల్లో సౌకర్యాలను అభివృద్ధి చేయడం కూడా ఒక ముఖ్యమైన భాగం. పశువైద్యశాలలకు నూతన భవనాల నిర్మాణాన్ని ఆర్ఐడిఎఫ్(RIDF) కింద చేపడుతున్నాం. ఈ పథకం అమలు చేయడానికి రూ.50కోట్లను ఖర్చు చేయాలని ప్రతిపాదిస్తున్నాం.

కేంద్రప్రభుత్వం సహాయంతో అమలు చేసే రాష్ట్ర పథకాల కింద 2014-15 సంవత్సరంలో జాతీయ పశుగణ ఆరోగ్య, వ్యాధి నియంత్రణా కార్యక్రమం, జాతీయ పశుగణాభివృద్ధి మిషన్ (National Livestock Mission) మరియు జాతీయ పాడిపరిశ్రమాభివృద్ధి ప్రణాళికలను అమలుచేయాలని ప్రతిపాదిస్తున్నాం.

జాతీయ పశుగణ, ఆరోగ్య, వ్యాధినియంత్రణ కార్యక్రమం క్రింద 2014-15లో రూ.32.40కోట్లు వ్యయం చేయాలని ప్రతిపాదించాం.

పశుగణ ఉత్పత్తి వ్యవస్థలలో పరిణామాత్మక, నాణ్యమైన అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర పశుగణాభివృద్ధి మిషన్, జిల్లా పశుగణాభివృద్ధి మిషన్ల ద్వారా జాతీయ పశుగణాభివృద్ధి మిషన్‌ను అమలు చేస్తున్నామని, ప్రతిష్టాత్మకమైన ఈ సభలోని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ కార్యక్రమం అమలు చేయడానికి రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటయ్యాయి. రూ.138.91కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు భారతప్రభుత్వానికి సమర్పించాము. 2014-15 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పై ప్రతిపాదనల నుంచి రూ.83.85కోట్ల కేటాయింపు జరిగింది.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకము క్రింద రూ.51.84కోట్లు పశుసంవర్ధక శాఖకు మరియు రూ.17కోట్లు పాడిపరిశ్రమకు కేటాయించడమైనది. ఎన్ఎంపిఎస్ (National Mission for Protein Supplementation) క్రింద రూ.11.37కోట్లు కేంద్ర ప్రభుత్వము కేటాయించడమైనది.

పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంబంధమైన కార్యక్రమాలను అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(SERP) మరియు ఇతర సంబంధిత శాఖలతో కలిసి సమన్వయంతో పనిచేస్తుంది.

**మత్స్యశాఖ:**

మత్స్య పరిశ్రమవల్ల ప్రజలకు ఆహారము, ఆదాయము, ఉపాధి, వినోదము మరియు ఆరోగ్యము లభిస్తాయి. మత్స్య పరిశ్రమే వృత్తిగా మన రాష్ట్రంలో సుమారుగా 4.04 లక్షల మత్స్య కారులు జీవిస్తున్నారు. చేపలు, రొయ్యలు మొదలగు జీవుల ఉత్పత్తి పెంచుట, మరియు మత్స్యకారుల సంక్షేమం కొరకు పథకాలు అమలు చేయుట, మత్స్యశాఖ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు.

ఆంధ్రప్రదేశ్ యావత్ భారతదేశంలో చేపల మరియు రొయ్యల ఉత్పత్తిలో మొదటిస్థానంలో ఉండుట మరియు మొత్తము మత్స్య ఉత్పత్తుల విలువలో కూడా యావత్ భారత దేశంలో మొదటి స్థానంలో ఉండుట మనకు ఎంతో గర్వ కారణం. మత్స్య పరిశ్రమ 2013-14 సంవత్సరమునకు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 5.42% వాటా (స్థిర విలువ ) కలిగి వున్నది. 2013-14 సంవత్సరంలో ఉత్పత్తి చేయబడిన మత్స్య ఉత్పత్తులు 17.68 లక్షల టన్నులు.

ఆంధ్రప్రదేశ్‌లో 2013-14 సంవత్సరములో సముద్ర మత్స్య ఉత్పత్తి ఎగుమతుల ద్వారా సుమారు రూ.12వేల కోట్లు ఆర్జించినది. భారతదేశము నుండి ఎగుమతి కాబడిన మత్స్య ఉత్పత్తుల విలువలో 40% అందజేస్తూ ఆంధ్రప్రదేశ్ మనందరికీ గర్వకారణమైనది.

2014-15 సంవత్సరమునకు మత్స్యరంగమునకు రూ. 60.07 కోట్ల బడ్జెట్ ప్రతిపాదించడమైనది. దీనిలో ప్రణాళికేతర వ్యయము రూ. 46.95 కోట్లుగా మరియు ప్రణాళికా వ్యయము రూ. 13.11కోట్లుగా సాధారణ మత్స్యకారులకు, షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల మత్స్యకారుల అభివృద్ధికై వివిధ పథకముల అమలుకు కేటాయించబడినది.

రాష్ట్ర ప్రభుత్వము 2014-15 సంవత్సరమునకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకము క్రింద చెరువులో చేపపిల్లల విడుదలకు, మత్స్యకారుల సహకార సంఘాల చెరువులలో చేప పిల్లల పెంపకమునకు నర్సరీల ఏర్పాటుకు, చేపల విక్రయమునకు వాహనముల సరఫరా మరియు చేపల మార్కెట్‌లలో అదనపు వసతులు కల్పించుటకు రూ.14.85కోట్లు కేటాయించబడినది.

జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ద్వారా వివిధ పథకముల అమలు కొరకు సుమారు రూ.20.17కోట్లు వినియోగించుటకు ప్రతిపాదించబడినది. ఇందులో పెద్ద జలాశయాలలో చేప పిల్లలు వదులుటకు రూ. 3కోట్లు నిర్దేశించడమైనది.

సుస్థిరమైన పద్ధతుల ద్వారా చేపల మరియు రొయ్యల ఉత్పత్తిని పెంచుటకు రాబోయే 5 సంవత్సరాలకు రూ.3325కోట్లు వ్యయం చేయుట ద్వారా మొత్తము ఉత్పత్తి 17.68లక్షల టన్నుల నుండి 33.66 లక్షల టన్నుల ఉత్పత్తిని 2018-19 సంవత్సరం లోపు సాధించుటకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడమైనది. ఇందుకు అవసరమయ్యే నిధులను రాష్ట్ర సాధారణ ప్రణాళిక, కేంద్ర ప్రాయోజిత పథకము, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధులు మొదలగునవి వినియోగించబడును.

## శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయము

పశువైద్య విద్య, పరిశోధన మరియు విస్తరణ ద్వారా రాష్ట్రంలో పశుగణాభివృద్ధి, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తూ దీర్ఘకాలిక వృద్ధిని ప్రోత్సహించడం తిరుపతిలో ఉన్న శ్రీ వేంకటేశ్వరా పశువైద్య విశ్వవిద్యాలయం లక్ష్యం.

ఈ విశ్వవిద్యాలయము ద్వారా మొత్తము 23 సంస్థలు అనగా 3 పశువైద్య కళాశాలలు, 1 మత్స్య కళాశాల, 1 డైరీ టెక్నాలజీ కళాశాల, 7 పాలిటెక్నిక్ కళాశాలలు మరియు పరిశోధన, విస్తరణ కొరకు 11 సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేయుచున్నవి.

ఈ విశ్వవిద్యాలయము పశుసంవర్ధక, మత్స్య మరియు డైరీ సైన్సులకు సంబంధించిన పట్టభద్రులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను, పశుసంవర్ధక మరియు మత్స్య డిప్లొమా విద్యార్థులను తయారు చేస్తుంది.

అంతేగాక పలు పరిశోధన కార్యక్రమాలు అనగా ఒంగోలు, పుంగనూరు పశుజాతుల సంరక్షణ, నీలి నాలుక మరియు కుళ్లు గిట్టల వ్యాధి నిరోధక టీకాల అభివృద్ధి, అధునాతన పశు పోషణ విధానాలు మొదలగు కార్యక్రమాలను చేపడుతుంది.

విశ్వవిద్యాలయ నిర్వహణకు 2014-15 బడ్జెట్ అంచనాలలో రూ. 112.80కోట్లు కేటాయింపు ప్రతిపాదిస్తున్నాం.

## ఇందిరాగాంధీ పశుగణ అధునాతన పరిశోధనా కేంద్రం (ఐజిసిఎఆర్ఎల్)

రాష్ట్ర విభజన వల్ల నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణ రంగంలో టీకాల ఉత్పత్తి సౌకర్యాలను కోల్పోయింది. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో కడప జిల్లా

పులివెందుల వద్ద ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ రిసెర్చ్ ఆన్ లైవ్‌స్టాక్‌ను టీకాల ఉత్పత్తి మరియు వ్యాధి నిర్ధారణ సౌకర్యాల కేంద్రంగా నెలకొల్పాలని ప్రతిపాదించాం.

వ్యాధి పరిశోధన, ఘనీకృత వీర్య ఉత్పత్తి, పిండ బదిలీ, పశుగ్రాస గిడ్డంగులు, రైతులకు శిక్షణ తదితర కార్యక్రమాలను ఈ కేంద్రం చేపడుతుంది. వీటితోపాటు శ్రీ వేంకటేశ్వర పశుగ్రాస విశ్వవిద్యాలయంతో కలిసి పరిశోధనలు కూడా చేపడుతుంది.

పై కార్యక్రమాల కోసం 2014-15లో రూ.15.18 కోట్లు ప్రతిపాదించాము.

**వ్యవసాయ మార్కెటింగ్ః**

రైతులు మార్కెటింగ్ యార్డుకు తెచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మరియు విక్రయాల గురించి, రైతులు వారి ఉత్పత్తులను లాభదాయకంగా ఉండే ధరకు విక్రయించునట్లుగా నిర్ధారణ చేయటమే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ యొక్క ముఖ్య ఉద్దే శ్యము.

మన రాష్ట్రంలో 190 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటిలో 19 పండ్ల మార్కెట్‌లు, 22 కూరగాయల మార్కెట్లు మరియు 17 ప్రత్తి మార్కెట్లు , ఈ శాఖ ద్వారా 80 రైతుబజార్లు నడుపబడుతున్నాయి.

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా అమలు చేయు అంశములు ఏమనగాః

- అదనపు గోదాముల సౌకర్యం కల్పించుట
- భూసార పరీక్షా కేంద్రాలను పటిష్టపరచటం
- వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు వసతులు కల్పించటం
- వ్యవసాయ విజ్ఞానాన్ని అందించే వ్యవసాయ మరియు అనుబంధ సంస్థలను సమన్వయపరచటం
- మార్కెట్ యార్డులు మరియు చెక్‌పోస్టులు ఆధునికీకరించుట
- ఈ శాఖ సరుకుల ఎగుమతికి ఈ-ట్రేడింగ్ ప్రవేశపెట్టింది.
- రాష్ట్రంలోని 140 మార్కెట్ కమిటీల క్రింద 210 గోదాములను మొదటి విడతగా గిడ్డంగుల అభివృద్ధి నియంత్రణ సంస్థ (డబ్ల్యుడిఆర్ఎ) క్రింద గుర్తించి తద్వారా రైతులు తమ సరుకును నిల్వ వుంచి రుణము పొందు వీలు కల్పించుట.

- రైతు బంధు పథకము ద్వారా రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్ కమిటీ గోదాములలో నిల్వ వుంచి, ఆ సరకుపై రుణము పొందు సౌకర్యము కల్పించుట.
- సంచార రైతుబజార్లను ప్రవేశపెట్టడం జరిగింది. అంతేగాక మరిన్ని కొత్త రైతు బజార్లను స్థాపించుటకు కూడా ప్రతిపాదించడమైనది.
- ఎన్నిక చేయబడిన రైతు బజార్లు మరియు పండ్ల మార్కెట్ యార్డులలో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేసి, రైతులు పండించిన కూరగాయలు, పండ్లు నిల్వ వుంచుటకు సదుపాయం కల్పించుట.
- వ్యవసాయ, ఉద్యానవన మరియు పరిశ్రమ శాఖల అనుసంధానం చేయుట.

**సహకారంః**

సహకార డిపార్టుమెంట్ బలమైన, అనుకూలమైన, ప్రజాస్వామిక మరియు సుస్థిర సహ కార సంస్థలను నిర్మించుటకు చట్టబద్ధతను కలిగించి, సభ్యుల ఆర్థిక సంక్షేమం మరియు సంఘ ములు ప్రజాస్వామికంగానూ మరియు సర్వసత్తాకంగా పనిచేయునట్లుగా నియంత్రణ చేస్తుంది. ఈ ఎపిసిఎస్ యాక్ట్, 1964 క్రింద 26,830 సంఘములు మరియు ఎం.ఎ.సిఎస్ యాక్ట్, 1995 క్రింద 40,439 సంఘములు మన రాష్ట్రంలో ఉన్నవి. డిపార్టుమెంట్ రాష్ట్రంలో ఒక రెగ్యులేటరీ సహకారం సంఘంగా వ్యవహరిస్తుంది. ప్రధానమైన పనులు సంఘం రిజిస్ట్రేషన్లు, ఆడిట్ నిర్వహణ, చట్టపరమైన విచారణ /పర్యవేక్షణ, ఎ.పి.సి.ఓ.బి (APCOB) మొదలగువాటి క్రింద రైతులకు రుణం కల్పించుట మీద పర్యవేక్షణ చేయుట మొదలగునవి రైతు సంఘాల సభ్యుల ఇష్ట ప్రకారం పెద్ద మొత్తంలో లాభం చేకూర్చు నిమిత్తం పనిచేసింది. ఈ డిపార్టుమెంట్ యొక్క ముందస్తు ప్రణాళిక డిపార్టుమెంట్ అభివృద్ధి మీద ప్రత్యేక శ్రద్ధను ఉంచడం, పిఎసిఎస్ (PACS)సుస్థిరత మీద నియంత్రణను నిర్ధారణ చేసి ఇతర సంఘములను నిర్వహణ చేయడం మరియు ఇతర ఆదాయ వనరులను, ఇతర డిపార్టుమెంట్ల పథకములతో విలీనం చేయడం.

**వ్యవసాయ మిశ్రమ సహకారాభివృద్ధి ప్రాజెక్టు (ఐసిడిపి)ః**

ఇది కేంద్ర ప్రభుత్వ సహకారంతో నడుపబడుచున్న పథకం. ఈ పథకం ముఖ్య ఉద్దేశం సొసైటీలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు.

ఈ డిపార్టుమెంట్ కంప్యూటరైజేషన్ వృత్తి, నైపుణ్యాతల కార్యకలాపాలు పిఎసిఎస్ యొక్క గోడౌన్లను, వేర్‌హౌస్ అభివృద్ధి మరియు నియంత్రణ అధికారంతో రైతులకు ప్లెడ్జ్ రుణ

సౌకర్యం కలిగిస్తూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్) మల్టీ సర్వీస్ కేంద్రాలుగా ఎదుగుటకు ప్రోత్సహిస్తోంది. నిర్వాహణేతర క్రెడిట్ సర్వీసులు అనగా ఎరువులు, విత్తనములు, మరియు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్స్ పంపిణీ, అన్ని వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలను మార్కెట్ యార్డు స్థాయిలో పర్యవేక్షించుటకుగాను మిశ్రమ రైతు సేవాకేంద్రాల ద్వారా అన్ని సేవ లను పొందునట్లుగా అభివృద్ధి చేస్తుంది.

ఈ సంవత్సరానికిగాను ఈ శాఖకు రూ.156.కోట్లు ప్రతిపాదించడమైనది.

**వ్యవసాయ పరపతిః**

ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయ మరియు అనుబంధ రంగాల రైతులు మరియు పారిశ్రా మికవేత్తలు, వివిధ బ్యాంకుల ద్వారా రుణములను వినియోగించుకుంటున్నారు. అందుకుగాను బ్యాంకర్స్ వీరందరికీ రుణ సదుపాయము కల్పిస్తున్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి బ్యాంకర్స్ కమిటీలో (SLBC) వ్యవసాయము మరియు అనుబంధ రంగాలకు రూ.56,019.16 కోట్ల రుణాలు ఇచ్చుటకు ఆమోదించినారు.

**విద్యుత్తు రాయితీః**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సజావుగా సాగిపోవుటకు విద్యుచ్ఛక్తి రంగం కీలకం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14.54 లక్షల రైతులు విద్యుచ్ఛక్తిని వినియోగిస్తున్నారు. ప్రభుత్వం రైతులకు 7గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరాను అందించుటకు కృతనిశ్చయంతో ఉన్నది. దీనిని 9గంటలు పెంచుటకు కృషి చేస్తున్నాము. 5434 వ్యవసాయ ఫీడర్లను ఏర్పాటు చేసి రైతులకు నిరంతర విద్యుత్ సరఫరాల సమీక్ష జరుగుతుంది. అన్ని వ్యవసాయ ఫీడర్లు అందరు గ్రామీణ /మిశ్రమ ఫీడర్లుగా ఒక శ్రేణిలో క్రోడీకరించబడుతాయి. తద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించుటకు వీలవుతుంది. పనిచేయని ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవాటిని డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఖర్చులతో 24గంటలలోపు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆవిధంగా ఏ ఒక్కరైతుకూ అసౌకర్యం కలగదు. ఒక సింగిల్ టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి రైతులకు సంబంధించిన అన్ని ఫిర్యాదులు స్వీకరించబడతాయి.

ప్రభుత్వం హై-ఓల్టేజీ డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను 50వేల పంపు సెట్ల కొరకు ప్రస్తుత సంవ త్సరంలో రూ.210కోట్లతో విస్తరిస్తుంది. తద్వారా ఫీడర్ చివరివరకూ నాణ్యమైన విద్యుత్తు అందించుటకు వీలవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 36వేల ఐఎస్ఐ మార్కులేని పంపుసెట్లు ఉన్నాయి. ప్రస్తుతమున్న ఐఎస్ఐ మార్కు లేని పంపుసెట్లు 'ఎనర్జీ ఎఫిషియంట్ ఐఎస్ఐ' పంపు సెట్లతో దశలవారీగా రైతులకు అదనపు ఖర్చు లేకుండా అమర్చడం జరుగుతుంది. రాష్ట్రంలో

కొత్త వ్యవసాయక కనెక్షన్లకు సోలార్ పంపుసెట్ వాడకం ప్రోత్సహించబడును. వాటికిగాను ప్రతి సంవత్సరం 10వేల కొత్త సోలార్ పంపు సెట్లను వచ్చే ఐదు సంవత్సరాలలో స్థాపించుటకు ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. దీనివల్ల డిస్కమ్స్ రైతులకు పగటివేళ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం జరుగుతుంది. 2014-15 సంవత్సరానికిగాను ప్రభుత్వం ఈ బడ్జెట్లో రైతులకు ఉచిత విద్యుత్తు అందించుటకు రూ.3188.00కోట్లను ప్రతిపాదించడం జరిగింది.

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం :**

ఈ పథకం ద్వారా సంవత్సరంలో వందరోజుల నైపుణ్యేతర కూలీలకు పని కల్పించే లక్ష్యంగా ఉద్దేశించబడినది. ఈ చట్టం ద్వారా వ్యవసాయానికి ఈ పథకాన్ని సమన్వయపరచి తద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించుచూ గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచుటకు దోహదపడేవిధంగా పథకాలను రూపకల్పన చేయుచున్నాము.

ఈ పథకం ద్వారా నీటి పారుదల సౌకర్యం, మెట్టభూముల్లో ఉద్యానవన తోటల పెంపకం, వ్యక్తిగత, సామూహిక ప్రదేశాలను అభివృద్ధి చేయుటకు ఉపయోగించబడును. నీటి సంరక్షణ పనులు మరియు నేలలో తేమ పరిరక్షణ పనులు, సామాజిక భూములలో చేపట్టి తద్వారా వర్షపునీటిని వృధాకాకుండా కాపాడుటకు ఉపయోగించవచ్చును. ఈ పథకం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి సామర్థ్యమును, జీవన ఎరువుల ఉత్పత్తులకు మరియు పంటకోతల తర్వాత సౌకర్యములకు, వ్యవసాయక ఉత్పత్తి నిల్వ గిడ్డంగలు నిర్మించుటకు సమన్వయపరచవచ్చును.

ఈ సంవత్సరములో ఈ పథకం ద్వారా రూ. 1386.30 కోట్లతో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సమన్వయపరచటానికి తగు ప్రణాళికలు రూపకల్పన ప్రతిపాదనలు చేయబడినాయి.

**ముగింపుః**

ఈ ప్రభుత్వం వ్యవసాయరంగానికి మరియు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతని స్తుందని ఈ బడ్జెట్ ద్వారా ప్రస్ఫుటం అవుతుంది. మేము తీసుకునే ప్రతి చర్య మన రాష్ట్ర వ్యవ సాయ ఉత్పాదకత పెంచుటకు, వాతావరణ పరిస్థితులకు తట్టుకునే విధంగా, ఒడిదుడుకులు లేకుండా స్థిరంగా అభివృద్ధిపథంలో ఉంచడానికి, పరిశోధనా స్థానాల భాగస్వామ్యంతో పనిచే యడం జరుగతుంది. ఇక్రిశాట్ (ICRISAT) వంటి ప్రఖ్యాతి గాంచిన సంస్థల సేవలను వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో వినియోగించుకుంటాము.

ఈ ప్రభుత్వం రైతుల సమస్యలు శాస్త్రీయ పద్ధతిలో పరిశీలించి విస్తరణ విభాగాన్ని పటిష్టపరచి, క్రొత్త వంగడాలు రూపకల్పన చేసి, ప్రాంతాలకనుగుణంగా పంటల సరళి మరియు పంటమార్పిడి చేసి, తగిన యాంత్రీకరణను ప్రవేశపెట్టి, రైతుల పెట్టుబడుల ఖర్చు తగ్గించి, దిగుబడి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుంది.

"భూసార ఆరోగ్యపత్రం" ద్వారా భూసార ఫలితాలను రైతు సోదరులకు తెలియజేసి తదనుగుణంగా సిఫారసు చేయబడిన ఎరువులను అవసరం మేరకే వాడి భూసారాన్ని సంరక్షించుకునే విధంగా ప్రభుత్వం చేయూతనిస్తుంది.

వ్యవసాయంతోపాటు వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యాన, పశుసంవర్ధక, నీటి పారుదల, అటవీ, పట్టు, మత్స్య, మార్కెటింగ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వ యంద్వారా రైతుల ఆదాయాన్ని పెంచి రాష్ట్ర స్థూల ఉత్పత్తుల వృద్ధి పెంచడానికి కృషి చేస్తాము.

ప్రస్తుతం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉన్న పరిశోధన మరియు అభివృద్ధిని ఇంకా మెరుగుపరిచే విధంగా ప్రణాళిక రూపొందించడం జరుగుతుంది. వరి, వేరుశనగ, పప్పుధాన్యాలు మరియు ఇతర ముఖ్య పంటల్లో అధిక దిగుబడినిచ్చే వంగడాలను, చీడపీడలను, వరదలను, బెట్టను తట్టుకునే వంగడాలను వివిధ ప్రాంతాలకు అనువుగా ఉండే రకాలను రూపొందించడంపై శ్రద్ధ చూపబడుతుంది.

మా ప్రభుత్వం ఈ క్రింది ప్రవచనాన్ని గాఢంగా నమ్ముతుంది.

**"ఎద్దు మీద వాడు (ఈశ్వరుడు ) ఎప్పుడోగాని,**
**ఎద్దు వెనకవాడు (కర్షకుడు ) ఇప్పుడే ఇస్తాడు"**

రైతు సోదరులు మనం జీవించడానికి కావలసిన ఆహారము మరియు ఇతర ఆవశ్యకత లను తీర్చుతున్నారు. అందుకే రైతు ఒకవిధంగా దేవుడికన్నా మిన్న.

ఈ ప్రభుత్వం గౌరవ సభ్యుల సహకారాన్ని మరియు అమూల్యమైన సలహాలను, ఉత్సా దకత మరియు ఉత్పత్తిని తగు రీతిలో పెంచడానికి, తద్వారా వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ శాఖల మరియు రైతు అభ్యుదయానికి తోడ్పడుతారని ఆశిస్తున్నాము.

ఈ బడ్జెట్‌ను సభవారి ఆమోదం కోసం సమర్పిస్తున్నాను.

జైహింద్.

* * *

MR. SPEAKER: The House is adjourned for tea break for 15 minutes.

**(The House then adjourned for tea break for 15 minutes at 11.15am)**

...

**(తేనీటి విరామానంతరం సభ ఉదయం 11.36 గంటలకు తిరిగి సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR.SPEAKER: Now, let us take up General Discussion on the Budget. It is mandatory to start the discussion today itself.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు మైక్ కావాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట)ః రాష్ట్రంలోని శాంతిభద్రతలపై 344 నిబంధన క్రింద నోటీసు ఇచ్చాము. దానిపై చర్చ జరపండి. సభ మొదటిరోజు నుంచి చర్చ జరపండని అడుగుతున్నాం. ఈ రోజు చర్చకు అనుమతిస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్ః సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత ఒక రోజు గ్యాప్ ఇవ్వడం సభా సంప్రదాయం. We can have short discussion in detail. ముందుగా బడ్జెట్‌పై చర్చించండి. We will provide an opportunity for detailed discussion. Budget discussion you can start to-day and if it cannot be completed today, you can get an opportunity tomorrow. ఎందుకంటే బడ్జెట్‌పై చర్చలో సమయాన్ని 60ః40గా కేటాయించాం. 40 శాతం మీరు ఉపయోగించుకోండి, మీలో ఎవరు మాట్లాడుతారో మీరే నిర్ణయించుకోండి. ప్రోరేటా ప్రకారం మీకు తగిన సమయం ఉంటుంది. సంఖ్యాపరంగా ఆలోచించాలి. మీరు మాట్లాడండి. Please do not waste the time of the House.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః సభా కార్యక్రమాలు మొదలైన రోజు నుంచి శాంతిభద్రతలపై మొదటగా వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాం. తరువాత మీరు కలుగజేసుకొని వాయిదా తీర్మానం వద్దన్నారు. మొదటగా నిబంధన 344 ను మూవ్ చేయండన్నారు. మీరు చెప్పిన విధంగా నిబంధన 344 ను మూవ్ చేశాం. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు మనుషుల ప్రాణాలకన్నా బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు లేదా ఆ తరవాత ఆ అంశం

కాకుండా అంతకంటె ముఖ్యమైన చర్చ ఉంటుందా? దయచేసి దానికి అనుమతి ఇవ్వండని పదే పదే కోరాము. మీరు ఈ రోజు శాంతిభద్రతలపై Short discussion on the Law and Order situation in the State. వాటిపై చర్చ ఉంటుందని ఈ రోజు Supplementary Business లో సూచించారు.

...

అది ఇంపార్టెంట్ అని ఎందుకు చెబుతున్నానుంటే ఇక్కడ ప్రతి రోజూ మనం చర్చలు జరుపుకుంటూనే వున్నాము. మేం ప్రతి రోజూ దానిపై చర్చ కోసం పట్టుపడుతూనే వున్నాము. మరోవైపు చూస్తే నిన్న వినుకొండలో, బొల్లేపల్లిలో ఇద్దరు చనిపోయారు. ఈ రోజు సింగనమలలో ఇద్దరి మీద దాడి జరిగింది. ఒకరు చనిపోయారు.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ లిజన్‌టు మి. ఐ అడ్వయిజ్ యు టు లుక్ ఇన్‌టుది అజెండా. మీరు అజెండా ఒక్కసారి చూసుకోండి.

( వైసీపీ సభ్యులచే అంతరాయం )

దయచేసి వినండి..... మీరు 344 నిబంధన కింద డిస్కషన్ ఆన్ లా అండ్ ఆర్డర్ అని నోటీసిచ్చారు. 344 కింద షార్ట్ డిస్కషన్ మాత్రమే వుంటుంది. నేను చెప్పేదేమంటే బడ్జెట్ మీద డిస్కషన్ అన్నది చాలా సేపు జరుగుతుంది కాబట్టి మీ పార్టీకి ప్రపోర్షనేట్‌గా వచ్చే టైమ్‌ను మీరు వినియోగించుకోవచ్చు. కాబట్టి మీరు బడ్జెట్ మీద డిస్కషన్ స్టార్ట్ చేసి ఆ బడ్జెట్ డిస్కషన్‌లో మీరు మాట్లాడాల్సిన లా అండ్ ఆర్డర్ అంశాలన్నీ అందులో మాట్లాడవచ్చు. ఒకవేళ ఈ రోజున మీ బడ్జెట్ డిస్కషన్ పూర్తి కాకపోతే రేపు కూడా కంటిన్యూ అవుతుంది కాబట్టి రేపు కూడా మాట్లాడవచ్చు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, నేను బడ్జెట్ డిస్కషన్‌ను ఇనీషియేట్ చేసినట్లుగానే భావించండి. రేపు నేను సుదీర్ఘంగా రెండున్నర గంటల సేపు బడ్జెట్ మీద మాట్లాడతాను. మీరు ముందుగా చెప్పినట్లు ఈ రోజున లా అండ్ ఆర్డర్ మీద డిస్కషన్ తీసుకోమని నేను సవినయంగా ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: బడ్జెట్ డిస్కషన్ స్టార్ట్ చేసినట్లుగా భావించడం కాక బడ్జెట్ మీద ఒక పది నిమిషాలు మీరు మాట్లడవచ్చు కదా?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): స్టార్ట్ చేసి ఒక పది నిమిషాలు మాట్లాడమని చెబుతున్నారు. ఐదు నిమిషాలు మాట్లాడినా పది నిమిషాలు మాట్లాడినా లేక ఒక నిమిషం లేదా రెండు నిమిషాలు మాట్లాడినా ఇనీషియేట్ చేసినట్లేకదా? దానర్థం అదే కదా? వుయ్

ఆర్ యాక్సెప్టింగ్ దట్ వుయ్ హేవ్ ఇనీషియేటెడ్ ది డిస్కషన్ ఆన్ బడ్జెట్. రేపు దానిపై సుదీర్ఘంగా మాట్లాడతాము. ఈ రోజు దయవుంచి చనిపోయిన వారి మీద మాట్లాడడానికి అనుమతించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓకే.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్) ః అధ్యక్షా, ఈరోజు తమరిచ్చిన అజెండా ప్రకారం బడ్జెట్ మీద డిస్కషన్ జరగాలి. బడ్జెట్ మీద డిస్కషన్ జరగకుండా 344 ఎలా అనుమతిస్తారు?

( శాంతిభద్రతల అంశంపై చర్చ చేపట్టాలంటూ వైసీపీ సభ్యులచే అంతరాయం )

**మిస్టర్ స్పీకర్ః ఓకే. దయచేసి అందరూ కూర్చోండి. Now, Short Discussion on Law and Order in the State Now, Sridhar Reddy Garu..**

*** * ***

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి(నెల్లూరు రూరల్)ః అధ్యక్షా........

(అధికార పక్షం వైపు నుంచి అంతరాయం )

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి(నెల్లూరు రూరల్)ః అధ్యక్షా, ఎవరైనా సభ్యులు మాట్లాడేటప్పుడు అటునుంచైనా, ఇటునుంచైనా రన్నింగ్ కామెంటరీ మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ః నో క్రాస్ టాకింగ్ ప్లీజ్...... కో ఆపరేట్ చేయండి.

శ్రీ కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి(నెల్లూరు రూరల్)ః అధ్యక్షా, ఎట్టకేలకు రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ హత్యల మీద వైసీపీ సభ్యుల మీద జరుగుతున్న దాడుల మీద, రాజకీయ ప్రత్యర్థులన్న కారణంతో వైసీపీ కార్యకర్తలకు సంబంధించిన ఆస్తుల విధ్వంసం మీద చర్చ జరపడానికి అనుమతించిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. చరిత్రలో తొలిసారిగా బడ్జెట్ ప్రసంగాలు ఇంకా పూర్తి కాకముందే ఈ తొలి సమావేశాలో శాంతి భద్రతల అంశం చర్చకు వచ్చినందుకు చాలా బాధగా వుంది. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదు. కాని రాష్ట్రంలో ఈనాడు శాంతిభద్రతలు పూర్తిగా దిగజారి ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ కార్యకర్తల మీద దాడులు చేసే పరిస్థితులున్నప్పుడు మా ప్రాణాలు మేం కాపాడుకోవడానికి, ప్రజల

గొంతుకతో మాట్లాడడానికి, మేం ప్రాణాలతో వుండే పరిస్థితి లేదు కాబట్టి, ఈ సభలో మేం ఈ చర్చకు పట్టుపడుతున్నాం. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటింది. ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి అడుగు ముందు పడడం లేదు కాని ప్రతిపక్ష వైయస్సార్‌సీపీ కార్యకర్తల మీద దాడులు చేసే విషయంలో, వాళ్లను వూచ కోత కోసే విషయంలో వారి ఆస్తులను ధ్వంసం చేసే విషయంలో మాత్రం ఈ ప్రభుత్వం జెట్ వేగంతో ముందుకు పోతోంది. అధ్యక్షా, నేనంటాను. వాళ్లు ఇండియా కాదు. మేం పాకిస్తాన్ కాదు. పోనీ మేం ఇండియా కాదు. వాళ్లు పాకిస్తాన్ కాదు. రాజకీయాల్లో ప్రత్యర్థులను పోటీదారుల్లాగా చూడాలి. కాని దురదృష్టమేంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గౌరవ చంద్రబాబు నాయుడుగారు వచ్చిన తరువాత రాజకీయ ప్రత్యర్థుల్ని ఆగర్భశత్రువుల్లాగా చూసే ఒక దారుణమైన, దుర్మార్గమైన పరిస్థితి ఏర్పడింది.

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలు)

అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ఎంత దుర్మార్గమైన పరిస్థితి వుందంటే రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ వైయస్సార్సీపీ కార్యకర్తల మీద పక్కా వ్యూహంతో దాడులు, దౌర్జన్యాలు,దుర్మార్గాలు, విధ్వంసాలూ, హత్యలూ జరుగుతున్నాయి. మామూలుగా ఒక ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్లకో లేక మూడేళ్లకో ఆ ప్రభుత్వం మీద వ్యతిరేకత ప్రారంభమవుతుంది. కాని రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఈ రాష్ట్రంలో ఇప్పుడు తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక కేవలం రెండు నెలలోనే ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఈ పరిస్థితుల్లో ......

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

అయ్యా, తెలుగుదేశం సభ్యులారా, నేను కొత్తగా ఈ సభలోకి వచ్చిన సభ్యుడిని. దయచేసి నేను చెప్పేది సానుకూలంగా వినమని కోరుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, ఈ రోజు వైఎస్సార్సీపీ కార్యకర్తల మీద జరుగుతున్న రాజకీయ దాడుల వెనక పక్కా వ్యూహముంది. ఈ రోజు ప్రభుత్వం మీద ప్రజల ఆగ్రహానికి ప్రతిపక్షం గొంతు కలపకుండా వుండడానికి, ప్రజల ఆగ్రహానికి ప్రతిపక్షం తోడై ప్రజా ఉద్యమాలు ముందుకు రాకుండా వుండడానికి ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేయాలని, ప్రతిపక్షాన్ని భయభ్రాంతులకు గురిచేయాలన్న పక్కా వ్యూహంతో రాష్ట్ర ప్రభుత్వంలో వుండే పెద్దల ప్రత్యక్ష, పరోక్ష సహాయ సహకారాలతో వైయస్సార్సీపీ కార్యకర్తల మీద దాడులు, హత్యలు జరుగుతున్నాయి. అందుకే ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ కార్యకర్తల మీద జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు విధ్వంసాలు, హత్యలు అన్నీ

కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేత జరుగుతున్నవని వైయస్సార్సీపీ ప్రకటిస్తున్నది. (అధికార పక్షం వైపు నుంచి తీవ్ర అభ్యంతరాలు)

అధ్యక్షా, ఒకసారి వివరాల్లోకి వస్తాను. విజయనగరం జిల్లా నెల్లిమర్ల గ్రామంలో సన్యాసి రావు అనే వైయస్సార్సీపీ కార్యకర్త హత్యకు గురయిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలో కాశయ్య అనే వైయస్సార్సీపీ కార్యకర్త దారుణ హత్యకు గురయిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. తూర్పుగోదావరి జిల్లా మా నెహ్రూ గారి జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన వెంకటేశ్వర రావు అనే వైయస్సార్సీపీ కార్యకర్త దారుణంగా హత్యకు గురయిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

(అధికార పక్షం వైపు నుంచి తీవ్ర అభ్యంతరాలు)

మీకు అంత అసహనంగా వుంటే ఎక్కువ రోజులు మీరు అక్కడ వుండలేరు. త్వరలోనే ఇక్కడకొస్తారు. అధ్యక్షా, నేను ఇంతకుముందు చెప్పినట్లు సన్యాసిరావు, కాశయ్య, వెంకటేశ్వర రావు అనే వైయస్సార్సీపీ కార్యకర్తలు దారుణమై పరిస్థితుల్లో హత్యలకు గురయ్యారు.

కృష్ణా జిల్లా నందిగామ గురించి చెప్పాల్సింది చాలా ఉంది, ఆఖరులో చెబుతాను. కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో సురేశ్ అనే వైఎస్సార్ పార్టీ కార్యకర్త నెత్తి మీద బాంబు పెట్టి దారుణంగా కాల్చి చంపారు. గుంటూరు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో పెద మునెయ్య అనే వైఎస్సార్ పార్టీ కార్యకర్తను దారుణంగా చంపారు. ఎంత దారుణమంటే, ఒక్క పక్క మూడు రోజుల నుంచి మేం ఇక్కడ చర్చకు పట్టుబడుతుంటే మరొకపక్క నరసరావుపేటలో ఎలమంద అనే గ్రామంలో వైఎస్సార్ పార్టీ కార్యకర్తలపై కత్తులతో, వేటకొడవళ్లతో దాడి చేశారు. అంతే కాదు మొన్న మీరు చర్చకు అనుమతించారు. ఈ రోజు గుంటూరు జిల్లాలో మేళ్లపాక గ్రామంలో పెద్ద నాగిరెడ్డి, చిన్న నాగిరెడ్డి అనే వైఎస్సార్ పార్టీ కార్యకర్తలను దారుణంగా చంపారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో సింగయ్య అనే వైఎస్సార్ పార్టీ కార్యకర్తను దారుణంగా చంపారు. అదే జిల్లా కొండేపి నియోజకవర్గంలో వెంకయ్య అనే వైఎస్సార్ పార్టీ కార్యకర్తను దారుణంగా చంపారు. గిద్దలూరు నియోజకవర్గంలో పోలీసుస్టేషన్‌లో మా పార్టీ శాసనసభ్యుడు శ్రీ అశోక్‌రెడ్డి బంధువు భాస్కరరెడ్డిమీద తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రోత్సాహంతో పోలీసులు చేసిన దాష్టీకానికి భాస్కరరెడ్డి ప్రాణాలు కోల్పోయారు. కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలో మాజీ సర్పంచ్ ఓబులేశును చంపించిన మాట వాస్తవం కాదా? కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం రుద్రవరం గ్రామంలో భాస్కరరెడ్డి అనే వైఎస్సార్ పార్టీ కార్యకర్తను దారుణంగా చంపించిన మాట వాస్తవం కాదా, నిజం కాదా? అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గంలో సూర్యప్రకాశ్ శెట్టి అనే మాజీ ఎంపీటీసీని దారుణంగా చంపించిన మాట వాస్తవం కాదా? ఇందాక చెప్పాను, నందిగామ నియోజకవర్గంలో జరిగింది చెప్పాల్సింది చాలా ఉంది, ఆఖరున చెబుతానని చెప్పాను. నందిగామ, మైలవరం నియోజకవర్గాలలో ఒక

రకమైన అరాచకం సృష్టించారు. నందిగామ నియోజకవర్గం గొట్టిముక్కల గ్రామంలో అలోకం కృష్ణారావు అనే వైఎస్సార్ పార్టీ కార్యకర్తను దారుణంగా హత్య చేశారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

తెలుగుదేశం పార్టీ సభ్యులు మౌనంగా ఉంటే జరిగిన సంఘటన తీరు చెబితే మానవత్వం ఉన్న వారు ఎవరికైనా కళ్లలో నీరు వస్తుంది. కృష్ణా జిల్లా నందిగామ నియోజకవర్గంలో గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ కృష్ణారావు. సాయంత్రం ఏడు గంటల సమయంలో సెల్వరాజ్ అనే వైఎస్సార్ పార్టీ కార్యకర్తపై దాడి జరిగింది. సెల్వరాజ్ పోలీసుస్టేషన్‌కు వెళ్లి కేసు పెడితే, పోలీసు స్టేషన్‌కు వస్తావా అంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మళ్లీ కొట్టారు. సెల్వరాజ్ పోలీసుస్టేషన్‌కు వెళ్లి కేసు పెట్టే పరిస్థితి లేక నేరుగా హాస్పిటల్‌కు వెళ్లాడు.

**(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ బుడే రంగారావు పోలీసులకు ఫోన్ చేసి సి.ఐ. రాజ్‌కుమార్, ఎస్.ఐ. దుర్గాప్రసాద్‌కు గొట్టిముక్కల గ్రామంలో దారుణమైన పరిస్థితి ఉందని, హత్యలు జరగబోతున్నాయని రాత్రి 8.00 గంటల నుంచి చెప్పినా పోలీసులు ఆ గ్రామానికి రాలేదు. రాత్రి 11.30 గంటల సమయంలో కృష్ణారావు మీద తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటి మీద దాడి చేసి దారుణంగా చొక్కా పట్టుకొని ఇంటి నుంచి బయటికి లాగి దారుణంగా చంపుతుంటే కృష్ణారావు భార్య తెలుగుదేశం పార్టీ నాయకుల కాళ్లు పట్టుకొని బాబూ దండం పెడతా నా భార్తను చంపవద్దని అని వేడుకుంటుంటే దుర్మార్గంగా, దారుణంగా నడిరోడ్డు మీద చంపారు.

అనంతపురం జిల్లాలో సూర్యప్రకాశ్ శెట్టిని ఎందుకు చంపారంటే ఆయన ఇంటిలోని ఒక షాపును బాడుగకు ఇస్తామంటే తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ షాపును బాడుగకు ఇవ్వవద్దని బెదిరించారు. అయ్యా నాకు బాడుగ వస్తుందని తద్వారా తన జీవనం సాగించాలని చెబితే తెలుగుదేశం పార్టీ నాయకుల మాటలను బేఖాతరు చేస్తూ షాపు బాడుగకు ఇచ్చారని సూర్యప్రకాశ్ శెట్టిని దారుణంగా చంపారు.

అవనిగడ్డ నియోజకవర్గంలో కొత్తపల్లి గ్రామంలో ఎన్నికలు పూర్తయిన తరవాత తెలుగుదేశం పార్టీ నాయకులు బాణాసంచా కాలుస్తుంటే ఆ గ్రామంలోని సురేశ్ అనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇంటి ముందు 20 నిమిషాలు టపాసులు కాలుస్తుంటే, ఇంటిలో పెద్దవారు, పసివారు ఉన్నారు, కాల్చింది చాలు ముందుకు వెళ్లమంటే ఆయనను బయటికి లాగి నెత్తి మీద బాంబుపెట్టి దారుణంగా కాల్చి చంపారు. కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం

బేతంచెర్ల మండలంలోని రుద్రవరం గ్రామంలో భాస్కరరెడ్డి చేసిన తప్పు ఏమిటంటే ఆ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చింది. కౌంటింగ్ జరిగిన రోజు నడిరోడ్డు మీద తెలుగుదేశం పార్టీ నాయకులు అతనిని నీకు నూకలు చెల్లాయి, త్వరలో నిన్ను చంపుతామని బెదిరించి మరీ చంపారు.

(బెల్)

ఏమిటీ దుర్మార్గం? ఈ విధంగా రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద, రాజకీయ ప్రత్యర్థులు అనే ఒక్క విషయం మీద, ఎంత దారుణంగా హత్యాకాండ జరుగుతుందో ఒకసారి మీరు ఆలోచించండి. ప్రతి రోజూ, ప్రతి నియోజకవర్గంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద దాడులు జరుగుతున్నాయి. ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్‌కు వెళితే కేసు తీసుకోరు. ఎంత దారుణమంటే కంచికచర్ల పోలీసుస్టేషన్‌లో సెల్వరాజ్ కేసు పెట్టడానికి వెళితే పోలీసు స్టేషన్‌లో సిఐ, ఎస్ఐ ముందు దుర్మార్గంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీసుస్టేషన్‌లో కొట్టారు. ఏమిటీ దారుణం, దుర్మార్గం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః తొందరగా ముగించండి.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి(నెల్లూరు రూరల్)ః అధ్యక్షా, రాష్ట్రంలో నాయకులు, కార్యకర్తల పరిస్థితి ఇలా ఉంది. మీ పార్టీలో మైనారిటీ వర్గాల నుంచి శాసనసభ్యులెవరూ లేరు. మైనారిటీ వర్గానికి చెందిన గుంటూరు జిల్లా ముప్పాళ్ల ఎంపిపి సభ్యుడిని నడి రోడ్డు మీద ముసుగులు వేసుకొని దుర్మార్గంగా దాడి చేస్తే, మా పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యులు శ్రీ అంబటి రాంబాబు మీద దాడి చేస్తే ఇప్పటిదాకా అరెస్ట్‌లు లేవు. దాడులు చేసినవారు ముసుగులు వేసుకొని వచ్చారు కాబట్టి గుర్తించలేకపోయామని పోలీసులు చెబుతున్నారు. ముసుగులు వేసుకొని వచ్చారు కాబట్టి గుర్తించలేకపోయామని పోలీసు యంత్రాంగం చెప్పడానికి నోరు ఎలా వచ్చింది? గిద్దలూరులో మా పార్టీ శాసనసభ్యునికి సమీప బంధువు పోలీసు స్టేషన్‌కు వెళ్లి పోలీసుల దాష్టీకానికి గురై చనిపోయారు. మా పార్టీ శాసనసభ్యుడు పోలీసు స్టేషన్‌కు వెళ్లి డిఎస్పీతో మాట్లాడుతుంటే, పోలీసు స్టేషన్ బయటఉన్నవారు ఒక జీపును తగలపెడితే పోలీస్ స్టేషన్‌లోనే కూర్చున్న శాసనసభ్యులు శ్రీ అశోక్‌రెడ్డి మీద కేసు పెట్టారు. చంద్రగిరి శాసనసభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి మీద ఇష్టం వచ్చినట్లు అక్రమ కేసులు పెట్టారు, పోలీసుల వేధింపులకు గురిచేస్తున్నారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మీకు కూడా ఏదో ఒక రోజు ఇలాంటి పరిస్థితే వస్తుంది. దయచేసి చెవిరెడ్డి భాస్కరరెడ్డి సమస్యను అర్థం చేసుకోండి. చెవిరెడ్డి భాస్కరరెడ్డి ప్రాణాలకు ముప్పు ఉంది. ఆయనకు ఏదైనా జరిగితే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారే అని చెబుతున్నాను. శాసనసభ్యుల పరిస్థితే ఇలా ఉంది. నెల్లూరు జిల్లాలో జిల్లా పరిషత్ ఎన్నికలు జరుగుతుంటే జిల్లా కలెక్టర్ మరియు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన ఐఎఎస్ అధికారి మీద తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దౌర్జన్యానికి పాల్పడితే, ప్రభుత్వ ఆస్తులను మీడియా సాక్షిగా ధ్వంసం చేస్తే, పోలీసులకు కేసులు పెట్టడానికి కూడా ధైర్యం లేదు. ఒక ఐఎఎస్ అధికారి మీద దౌర్జన్యం చేస్తే, మైకులు విరగకొడితే, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే, అన్ని టీవీ ఛానళ్లు ఆ సంఘటనలను ప్రసారం చేస్తే ఎన్నికల కమీషన్ జోక్యం చేసుకొని కన్నెర్ర చేసిన దాకా పోలీసు యంత్రాంగం ఎందుకు కేసులు పెట్టే ధైర్యం చేయడం లేదు?

అధ్యక్షా, ఎన్నికల కమీషన్ జోక్యం చేసుకున్న తరువాత ఘనత వహించిన నెల్లూరు జిల్లా పోలీస్ యంత్రాంగం పెట్టిన కేసులు ఏమిటంటే.... కలెక్టర్ మీద దాడి చేసిన వ్యక్తుల మీద స్టేషన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. ఇంత కంటే ప్రభుత్వానికి సిగ్గుచేటు మరొకటి ఉందా? ఒక ఐఏఎస్ అధికారి మీద దాడి చేసిన వ్యక్తుల మీద బెయిలబుల్ కేసులు పెడతారా? దిష్టిబొమ్మ తగలబెడితే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. ఐఏఎస్ అధికారి మీద దాడి చేస్తే, దౌర్జన్యం చేస్తే, ఆస్తులను ధ్వంసం చేస్తే స్టేషన్ బెయిలబుల్ కేసు పెట్టారు. అధ్యక్షా, ఏమిటి ఈ దారుణం? మనం ఎటు పోతున్నాం? అధ్యక్షా, దీనికి కారణం ఇటీవల విజయవాడలో ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల సమావేశం జరిగితే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆ సమావేశంలో భారత ప్రజాస్వామ్యం, అమెరికా ప్రజాస్వామ్యం, బ్రిటన్ ప్రజాస్వామ్యం ఈ విధంగా ప్రజాస్వామ్యాల గురించి చెబుతూ మీరు ముక్కుసూటిగా పోతే లాభం లేదు, ముక్కుసూటిగా పోకూడదు. మా కార్యకర్తలను జాగ్రత్తగా చూసుకోండి, మీరు ముక్కుసూటిగా పోతే మేము ఇబ్బంది పడతాం అని చెప్పారు. అధ్యక్షా, ఒక ముఖ్యమంత్రి ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల మీటింగులో మీరు ముక్కుసూటిగా పోవద్దు, మీరు ముక్కుసూటిగా పోతే మేము ఇబ్బంది పడతామని చెప్పే పరిస్థితి వస్తే ఈ రాష్ట్రంలో ఎలాంటి సంకేతాలను ప్రజలకు మీరిస్తున్నారు.

అధ్యక్షా, నాకు గన్‌మెన్లు లేరు. నేను ఎంఎల్ఏగా గెలిచిన తరువాత నాకు ఎవరూ శత్రువులు లేరు, నన్ను ఎవరేమి చేస్తాలేరులే అని నా గన్‌మెన్‌లను వాపసు చేశాను. కానీ ఈ రాష్ట్రంలో ఇప్పుడుండే పరిస్థితి చూస్తుంటే భయమేస్తోంది. గన్‌మెన్‌లను వాపసు చేసి పొరపాటు చేశానేమో అన్న భయమేస్తోంది. రాష్ట్రంలో వున్న పరిస్థితులను చూస్తుంటే భయమేస్తోంది. గతంలో జరిగిన సంఘటనలు ఎన్నో గుర్తుకు వస్తున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి ముగించండి.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(నెల్లూరు రూరల్)ః అధ్యక్షా, అయిదు నిమిషాల్లో ముగిస్తాను. ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను చూస్తుంటే భయమేస్తోంది, గత సంఘటనలు ఎన్నో గుర్తుకు వస్తున్నాయి. విజయవాడలో జరిగిన వంగవీటి మోహన రంగా దారుణ హత్య గుర్తుకు వస్తోంది. ఎన్‌కౌంటర్ పత్రికా సంపాదకుడు, జర్నలిస్టు పింగళి దశరధరామ్ హత్య గుర్తుకు వస్తోంది. జాతీయ పతాక రూపశిల్పి, జర్నలిస్టు, పింగళి వెంకయ్య గారి మనవడు పింగళి దశరధరామ్ హత్య గుర్తుకు వస్తోంది. ఐఏఎస్ అధికారి రాఘవేంద్రరావు గారి అనుమానాస్పద మరణం గుర్తుకు వస్తూ ఉంది. మల్లెల బాబ్జి ఆత్మహత్య గుర్తుకు వస్తూ ఉంది. కరెంటు ఛార్జీలు తగ్గించాలని పోరాటాలు చేస్తే ఆ పోరాటాల్లో మరణించిన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి మరణాలు గుర్తుకు వస్తున్నాయి. అధ్యక్షా, అన్నింటికి మించి ఎన్‌టి రామారావు గారి మరణం గుర్తుకు వస్తున్నది. అధ్యక్షా, "జామాతా దశమగ్రహం"అని ఎన్‌టిఆర్ గారు చెప్పిన మాట గుర్తుకు వస్తోంది. భయమేస్తోంది.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః శ్రీధర్ రెడ్డి గారూ, మీరు సబ్జెక్ట్‌లోకి రండి.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(నెల్లూరు రూరల్)ః అధ్యక్షా, వాళ్లు ఆ విధంగా సభను ఆర్డర్‌లో లేకుండా చేస్తుంటే మీరు అటు చూడకుండా నావైపు చూసి ముగించండి అంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీకు ఇవ్వాల్సినంత సమయం ఇచ్చాను. త్వరగా ముగించండి.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(నెల్లూరు రూరల్)ః అధ్యక్షా, వాళ్లను కూర్చోమని చెప్పండి. వాళ్లను చూస్తుంటే భయమేస్తోంది. నాకు మాటలు రావడం లేదు. వాళ్లను చూస్తుంటే భయమేస్తోంది.(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః బి.ఉమామహేశ్వర రావు గారూ మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః సార్, టాపిక్ గత మూడు నెలల కాలంలో నిన్న మొన్నటి దాకా జరిగిన 11 మర్డర్లు, నిన్న వినుకొండలో జరిగిన 2 మర్డర్లు, ఇవాళ సింగనమలలో జరిగిన 2 మర్డర్లు.... ఇవాళ సింగనమలలో కూడా దాడి జరిగి ఒకరు చనిపోయారు. టాపిక్ ఈ మూడు నెలల కాలంలో జరిగిన ఈ 14 మర్డర్ల గురించి మాత్రమే

చర్చ పెడితే, ఆ చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫు నుంచి ఏ రకమైన సహాయ సహకారాలు అందుతాయి, ఆ కుటుంబాలకు మీరు ఏమి చెబుతారో తెలియచేయండి. దయచేసి నేను కూడా మా సభ్యులకు చెబుతున్నాను. దయవుంచి ఈ 3 నెలల కాలంలో జరిగిన ఈ ఘటనలకే పరిమితం కావాలని మా సభ్యులను కూడా కోరుతున్నాను. మీ తరఫు నుంచి మీరు ఆ కుటుంబాలకు ఏమి న్యాయం చేస్తారో మీరు చెప్పండి. వినడానికి ఆ కుటుంబాలన్ని కూడా ఎదురు చూస్తున్నాయన్న విషయాన్ని మరచిపోవద్దని చెబుతున్నాను. మా సభ్యులను కూడా ఈ మూడు నెలల్లో ఈ 14 ఘటనలకు సంబంధించిన విషయాలకే పరిమితం కావాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీ సభ్యులు గత 3 నెలల కాలం గురించి కాకుండా పాత చరిత్ర అంతా మాట్లాడుతున్నారు.

శ్రీ డి.నరేంద్ర కుమార్(పొన్నూరు)ః స్పీకర్ సార్, మాకు అర్థం కాని విషయం ఒకటుంది. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య లేదు. ప్రజలు ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్నారు. అటువంటి పరిస్థితుల్లో లేని సమస్యను తీసుకుని వచ్చి ప్రభుత్వం మీద, అధికార పార్టీ మీద బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నేను అడుగుతున్నాను, ఎందుకంటే మేము ఎప్పుడూ 10 సంవత్సరాల్లో ప్రతిపక్షంలో వున్న రోజుల్లో కూడా అధికార పక్షం మీద రాజకీయంలో వున్న ప్రత్యర్థులుగానే మేము పోరాటం చేశాం. ఇవాళ ఈ ప్రభుత్వం పార్టీ పరంగా ఎవర్నీ శత్రువులుగా చూడటం లేదు. కానీ ఇక్కడ ఒక్క విషయం నేనడుగుతున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ వారికున్న వాగ్ధాటిని ఉపయోగించి చాలా విషయాలు చెప్పారు. వంగవీటి రంగా హత్య గురించి, ఎన్‌టి రామారావు గారి గురించి చాలా విషయాలు మాట్లాడారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు మొన్నా చెప్పారు, ఇవేళ కూడా మాట్లాడాల్సిందంతా మాట్లాడించి చివరకు ఈ ప్రభుత్వం వాస్తవాలు బయటపెడితే, వాస్తవాలపై ఈ సభలో చర్చ జరిగితే తమ వాదనకు బలం లేదు, తమ వాదన నిలబడదు అనే ఉద్దేశంతో ఈ 14 హత్యల వరకే మాట్లాడండి, ఈ మూడు నెలల గురించి మాత్రమే మాట్లాడండి అని సూచన చేస్తే వారి సభ్యులేమో చరిత్ర అంతా మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, వంగవీటి మోహన రంగా హత్యలో వారు చెప్పిన వాళ్లో లేక భాగస్వాములుగా ఉన్న వాళ్లకో నజరానా ఇచ్చింది ఎవరు? ప్రతిపక్ష నాయకుడి తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారికి నజరానాలు ఇవ్వలేదా? వాళ్లకు కోట్ల విలువైన ఆస్తులను ఇవ్వలేదా? ప్రభుత్వాన్ని వారి కోసం వినియోగించలేదా? చెప్పుకుంటూ పోతే చాలా విషయాలు వస్తాయి. సహజంగా ఎన్నికలైన తరువాత గ్రామాల్లో జరిగే చిన్న చిన్న సంఘటనలను భూతద్దంలో చూపెట్టి ఈ ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధంగా మాట్లాడితే చాలా విషయాలున్నాయి. హైదరాబాద్‌లో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో హైదరాబాద్

నగరంలో మత ఘర్షణలకు గాను వందల మంది చనిపోవడానికి కారకులెవరో కూడా చర్చించాలి. సాక్షాత్తూ ఈ దేశానికి ప్రధాన మంత్రి గారైన పి.వి.నరసింహారావు గారు నంద్యాల వస్తే ప్రధానమంత్రి మీద చెప్పులు వేయించిన ఘన చరిత్ర ఎవరిదో కూడా మాట్లాడవలసిన అవసరముంది.

(ఈ సందర్భంలో వైసిపి సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

నేను కోరేది ఒక్కటే. ఇవాళ కేవలం గ్రామాల్లో ఎన్నికలైన తరువాత జరిగే సహజమైన చిన్న చిన్న సంఘటనలను దృష్టిలో పెట్టుకుని అధికార పక్షం మీద, ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇవాళ రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య లేదు. ముఖ్యమంత్రి గారు ఒక్కటే చెప్పారు. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. ఈ రాష్ట్రంలో భయపడాల్సిన వాళ్లెవరైనా ఉంటే తప్పు చేసిన వాళ్లు భయపడాలి గానీ తప్పు చేయని వాళ్లు గుండె మీద చేయి వేసుకుని స్వేచ్ఛగా బతికే హక్కు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఉందని తెలియచేస్తున్నాను. నేను మొన్న కూడా చెప్పాను. ప్రతిపక్ష నాయకులు విజయవాడ వెళ్లినప్పుడు ఈ రాష్ట్రంలో 19 రాజకీయ హత్యలు జరిగాయని చెప్పారు. ఇవాళ 11 హత్యలు జరిగాయని మాట్లాడారు, మిగిలిన 8 మంది ఏమయ్యారు? లెక్కలు గాడితప్పాయా? మీ లెక్కలో ఉన్న ఆ 8 మంది ఏమైపోయారు? కేవలం బురదజల్లే ప్రయత్నంలో భాగంగా ఈ చర్చలో ఈ విధంగా ప్రభుత్వం మీద, ప్రధానమైన హోదాల్లో ఉన్న వ్యక్తుల మీద, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. సభాపతుల మీద కావచ్చు, ఉపసభాపతుల మీద కావచ్చు, ప్రభుత్వం మీద కావచ్చు, బురదజల్లే ప్రయత్నం మంచిది కాదు, ఇది తగదు అని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ బి. ఉమామహేశ్వరావు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా ఇప్పటి వరకు గౌరవ ప్రతిపక్ష సభ్యులు చాలా విషయాలను ప్రస్తావించారు. తెలుగుదేశం పార్టీని స్థాపించింది "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అనే తెలుగు జాతి గుండె చప్పుడైన ఎన్.టి.ఆర్ గారి సూత్రంతో ఈ పార్టీని స్థాపించడం జరిగిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అలాగే నారా చంద్రబాబు నాయుడు గారు తొమ్మిది సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ రాష్ట్రంలో హింసను, ***, ***ఉక్కు పాదంతో అణచివేసిన ఘనత మా ప్రభుత్వానిదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అటువంటి మంచి పరిపాలనను ఇచ్చిన చంద్రబాబు నాయుడు గారి తర్వాత 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడే గౌరవ శాసనసభ్యులు చాలా

*** Expunged as ordered by the Chair

విషయాలను ప్రస్తావించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇట్లా జరుగుతోందని మాట్లాడుతున్నారు. మేము వారికి ఒక్క విషయాన్ని గుర్తు చేస్తున్నాము, కావాలంటే రికార్డులను కూడా పరిశీలించుకోమని కోరుతున్నాము. 2004వ సంవత్సరంలో మొదటి సమావేశాల్లోనే ఆరోజు ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలో పని చేసిన సభలో అయిదు హత్యల మీద చర్చ జరిగింది. జూన్ 2004లో ఒకసారి, ఫిబ్రవరి 2005లో మరొకసారి ఇదే అంశం మీద చర్చ జరిగింది. ఇప్పుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్‌రెడ్డి గారు మొన్న మాట్లాడుతూ 19 మంది అన్నారు తర్వాత 18 మంది అన్నారు తర్వాత 14 మంది అన్నారు, ఇవాళ 11 మంది అంటున్నారు. మేము ఒక్కటే కోరుతున్నాము. ఆ 11 మంది ...

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (కొత్తపేట): (మైక్ లేకుండా) ఒప్పుకుంటున్నారా లేదా?

**శ్రీ బి. ఉమామహేశ్వరావు(విజయవాడ సెంట్రల్):** ఆ విషయానికే వస్తున్నాను. మీ శాసన సభ్యుడు ఏదైతే ఇంతకు ముందు సభకు సూచన చేశాడో దానిని మీరు పాటించండి. మాట్లాడుతున్నప్పుడు అబ్జెక్షన్ చెయ్యొద్దని మీ శాసనసభ్యుడే కోరాడు. ఆ రోజు 2004వ సంవత్సరంలో వైఎస్ రాజశేఖరరెడ్డి గారి పరిపాలన ఈ రాష్ట్రంలో ఒక *** సృష్టించిన ఘనత ఆ నాటి రాజశేఖరరెడ్డి గారిదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే, ఒక్క నిమిషం..

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలను వ్యక్తం చేయసాగారు)

*** జరిగింది.***.. ఒక *** లాంటి ముఖ్యమంత్రి ఉంటే ఏ విధంగా ఉంటుందో చూపించిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారిదేనని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి అభ్యంతరాలను వ్యక్తం చేయసాగారు)

వైఎస్ రాజశేఖరరెడ్డి గారి హయంలో *** ఈ రాష్ట్రంలో విస్తరించి, ఇష్టారీతిన దొరికిన వారిని దొరికినట్లే 189 మందిని హత్య చేసింది ఆనాటి రాజశేఖరరెడ్డి *** ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair

ఈ రాష్ట్రానికి అతి పవిత్రమైన ఈ శాసనసభలో ఒక్కసారి గుర్తు తెచ్చుకోమని వారిని కోరుతున్నాను. ఆ రోజు ఇదే పవిత్రమైన శాసనసభలో పరిటాల రవి అనే ఒక శాసనసభ్యుడు, ఈ రాష్ట్ర ప్రభుత్వం వల్ల నాకు ప్రాణ భయం ఉంది, ప్రాణ రక్షణ కావాలని నిండు శాసనసభలో శాసనసభ స్పీకర్ దగ్గర నుండి ఆ నాటి ముఖ్యమంత్రి, రాష్ట్రపతి వరకు, అలాగే ప్రధాన మంత్రి గారికి కూడా ఆనాటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో ఎన్నోసార్లు, నాకు ఈ ప్రభుత్వం వల్ల హాని ఉందని ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా కనీసం ఒక శాసనసభ్యుడికి రక్షణను ఇవ్వలేని *** *** ప్రభుత్వం ఆనాటి రాజశేఖరరెడ్డి ప్రభుత్వమని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. ఆ రోజు 189 మంది తెలుగుదేశం పార్టీ నాయకుల్ని ఎమ్మెల్యేలను హత్యలు చేసి, ఇదిగో అధ్యక్షా.. (కప్పట్రాళ్ల హత్య అనే పేపర్ ప్లకార్డును ప్రదర్శించారు).

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తీవ్రఅభ్యంతరాలను వ్యక్తం చేయసాగారు)

SRI K.GOVARDHANA REDDY: Sir, I Would like to draw the attention of the House to Page No. 962 of Practice and Procedure of Parliament.

" It was against the Rules of Parliamentary debate and decorum to make defamatory statements, allegations of incriminatory nature against any person, if such allegations were made against persons who were not in a position to defend themselves on the Floor of the House." దీని మీద మీరు రూలింగ్‌ని ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎవరైతే ఈ సభలో లేరో సభలోకి వచ్చి సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఉన్నారో వాళ్ల మీద నేరారోపణలు, నిందారోపణలు చేయడం సరైన విధానం కాదు. దీని మీద స్పష్టమైన రూలింగ్‌ని ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నేను ఎగ్జామిన్ చేసి రూలింగ్ ఇస్తాను.

(ఈ దశలో "రూలింగ్ ఇవ్వండి సార్ .. అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యర్థించసాగారు)

శ్రీ బి. ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్) ః అధ్యక్షా, ఒక్క విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇవాళ వీళ్లు ఏదైతే మాట్లాడుతున్నారో, మేము మాట్లాడేదంతా రికార్డులు ఉన్నాయి. మేము వాస్తవాలను చెబుతున్నాము. కాంగ్రెస్ పార్టీ హయంలో జరిగిన నేరాలను, ఘోరాలను గురించి చెబుతుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాళ్లకు అంత ఉలుకుపాటు ఎందుకని అడుగుతున్నాను. నేను గత పది సంవత్సరాల కాలంలో జరిగిన *** ను గురించి చెబుతుంటే

*** Expunged as ordered by the Chair

వై.ఎస్.ఆర్.సి.పి. సభ్యులకెందుకు అంత ఉలికిపాటని నేను అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ చేసిన ***గురించి చెబుతుంటే వీళ్లకెందుకంత ఉలికిపాటని నేను అడుగుతున్నాను. ఇందాక వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యుడు "నాకు భయమేస్తోంది, నా ప్రాణానికి రక్షణలేదు" అని చెప్పాడు. నేను ఈ సందర్భంగా సభలోని గౌరవ సభ్యులందరికీ మీద్వారా ఒక విషయాన్ని తెలియజేయాలని అనుకుంటున్నాను.

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వ శ్రీ భూమా నాగిరెడ్డి, జ్యోతుల నెహ్రూ, శ్రీమతి ఆర్.కె.రోజ, శ్రీమతి జి.చరితా రెడ్డి, చిర్ల జగ్గిరెడ్డి, వై.ఎస్.రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పోడియం వద్దకు చేరి "సభలో లేని నాయకుడి గురించి ప్రస్తావించతగదు, పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్రింద రూలింగ్ ఇవ్వాలని" నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(అంతరాయం)

పచ్చకామెర్లు వచ్చినోడికి ఊరంత పచ్చగా ఉన్నట్టుగా వీళ్లు మాట్లాడుతున్నారు. నిత్యం ***, *** చేసేటటువంటి వ్యక్తులు వీళ్లు. ఈరోజున శాంతిభద్రతల గురించి వీళ్లు మాట్లాడటమనేది కరెక్టు కాదు. అట్లాగే గతంలో స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఒక శాసనసభ్యుడిని పట్టపగలు, ప్రజాస్వామ్యాన్ని *** చేసే విధంగా, పార్టీ ఆఫీసులో అందరి సమక్షంలో *** సృష్టించి, హత్య చేయించినటువంటి వ్యక్తి వారు.

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వ శ్రీ భూమా నాగిరెడ్డి, జ్యోతుల నెహ్రూ, శ్రీమతి ఆర్.కె.రోజ, శ్రీమతి జి.చరితా రెడ్డి, చిర్ల జగ్గిరెడ్డి, వై.ఎస్.రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పోడియం వద్దకు చేరి "సభలో లేని నాయకుడి గురించి ప్రస్తావించతగదు, పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్రింద రూలింగ్ ఇవ్వాలని" నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఉమామహేశ్వరరావు గారు సంగ్రహంగా మీరు చెప్పే విషయం చెప్పండి. త్వరగా మీ ప్రసంగాన్ని ముగించండి.

నాగిరెడ్డి గారు మీరు మరియు మీ పార్టీ సభ్యులు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. నేను ఎగ్జామిన్ చేసి రూలింగ్ ఇవ్వడం జరుగుతుంది. దయచేసి సభ సజావుగా జరిగేందుకు సహకరించండి. ఉమామహేశ్వర రావు గారు త్వరగా ముగించండి.

---

*** Expunged as ordered by the Chair

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, చెప్పాలంటే చాలా విషయాలున్నాయి. ఒక అనంతపురం జిల్లాలోనే 1988-89 వ సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలు నడిపింది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ భూమా నాగిరెడ్డి పోడియం వద్ద నిల్చొని "వారి మాటలను రికార్డుల్లోనుంచి తొలగించండి" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఎగ్జామిన్ చేసి చెబుతాం. దయచేసి వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ భూమా నాగిరెడ్డి పోడియం వద్ద నిల్చొని "ఇది చాలా అన్యాయం సార్" అంటూ సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు(విజయవాడ సెంట్రల్): నేరాలు చేయడం, ఘోరాలు చేయడం, హత్యలు చేయడమంటూ తెలిసింది డా.రాజశేఖర రెడ్డి గారికే. అన్ని వారి పరిపాలనలోనే జరిగాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఉమామహేశ్వర రావు గారు దయచేసి మీరు కూర్చోండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

జ్యోతుల నెహ్రు గారు, నాగి రెడ్డి గారు మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తినారు. మేం దాన్ని ఎగ్జామిన్ చేసి రూలింగ్ ఇస్తాం. సభ సజావుగా జరగడానికి సహకరించండి.

(అంతరాయం కొనసాగింపు)

తప్పనిసరిగా పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద ఎగ్జామిన్ చేసి రూలింగ్ ఇస్తాం. దయచేసి కూర్చోండి. అభ్యంతరకరమైన మాటలుంటే వాటిని తొలగిస్తాం. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్(పొన్నూరు): అధ్యక్షా..............

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్రొసీడింగ్స్‌ను ఎగ్జామిన్ చేసి స్పీకర్ గారు రూలింగ్ ఇస్తారు. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మీకు కూడా మాట్లాడే అవకాశం కల్పిస్తాను. దయచేసి సభ సజావుగా సహకరించండి. సభా సంప్రదాయాలను అందరం గౌరవించాలి. ప్రొసీజర్స్‌ను తప్పనిసరిగా అందరం పాటించాలి. అభ్యంతరకరమైన విషయాలుంటే తప్పనిసరిగా రికార్డుల్లో నుంచి తొలగించడం జరుగుతుంది. నరేంద్ర కుమార్ గారూ మీరు మాట్లాడండి.............

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్(పొన్నూరు): స్పీకర్ సార్, అదే కౌల్ అండ్ షక్థర్ పుస్తకంలో అడ్జార్న్‌మెంట్ మోషన్‌కున్న ప్రాధాన్యత ఏమిటనే దాని గురించి చెప్పడం జరిగింది. ఏమిటంటే, "The practice has been; nothing will be introduced extraneously in the order paper of the day, unless the occasion is of such character that something very grave something which effects the whole country, its safety, its interest and all that is happening, to which House must pay attention immediately." ఇంకో చోట పుస్తకంలో చాలా స్పష్టంగా చెప్పారు. ఏ సబ్జక్ట్‌లను పరిగణనలోకి తీసుకోవాలనే విషయంలో స్పష్టంగా చెప్పడం జరిగింది.

అధ్యక్షా, అడ్జార్న్‌మెంట్ మోషన్‌లో ఎటువంటి సబ్జక్ట్‌లను పరిగణనలోకి తీసుకోకూడదనేది చాలా స్పష్టంగా కౌల్ అండ్ షక్థర్ పుస్తకంలో చెప్పబడింది.

(ప్రతిపక్షపార్టీ సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజ పోడియం వద్ద నిల్చొని "అన్యాయం సార్, రూలింగ్ ఇవ్వమంటే అధికార పక్షానికి మాట్లాడే అవకాశం కల్పించారు" అంటూ అంతరాయం కల్గించసాగారు)

అమ్మా రోజాగారు మీరు లోనికి వచ్చారు, జగన్ గారు ఔటయ్యారు. కొద్దిగా ఆగమ్మ. నేను మాట్లాడుతున్నప్పుడు ఆటంకం కల్గించవద్దు. "Roja in, Jagan out" అని అనుకుంటున్నారు. దయచేసి కొద్దిగా ఆగండి.

(అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, నేను ఈ సందర్భంగా కోరేదొకటే. కౌల్ అండ్ షక్థర్ పుస్తకంలోని పేజీ నెంబర్ 502 నందు స్పష్టంగా, "not be couched in general terms nor cover a great number of cases. An adjournment motion which seeks to raise a general issue like political situation in the country, or appalling conditions leading to unparalleled economic upheaval in India, due to unemployment of middle classes, etc., or lawlessness in a State, or attitude of Government ; when Government have not disclosed any attitude". కానీ వీళ్ల వైఖరి అందుకు భిన్నంగా ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయచేసి నరేంద్ర కుమార్ గారు మీరు కూర్చోండి.

జ్యోతుల నెహ్రూ గారు మీకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడండి. నెహ్రూ గారు మీరు మరియు మీ పార్టీ సభ్యులను వెళ్లి కూర్చోమనండి. ఎగ్జామిన్ చేసి రూలింగ్ ఇస్తాం. అభ్యంతరకరమైన విషయాలుంటే తప్పనిసరిగా రికార్డుల్లోనుంచి తొలగించడం జరుగుతుంది.

జగన్మోహన్ రెడ్డి గారికి మాట్లాడేందుకు అవకాశం ఇస్తున్నాను మీరు వెళ్లి కూర్చోండి. ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

నరేంద్ర గారు, మీరు ఒక నిమిషం మాట్లాడి ముగించండి.

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు): సార్, వీరి వైఖరి నాకు అర్థ కావడం లేదు. ఈ సభలో నాకు అర్థంకాని విషయమేమంటే, వారి సభ్యులు మాట్లాడుతూ చనిపోయిన వంగవీటి మోహన్ రంగా గురించి చెప్పారు. స్వర్గీయ ఎన్టి. రామారావు గారి పేరు చెప్పారు. చాలామంది పేర్లు తెలిపారు. అవన్నీ తీసుకొచ్చి ఈ సభలో చర్చించగలరా? ఆ విధంగా వాగ్వాదంగా మాట్లాడుతూ మా మీద బురద చల్లే పరిస్థితుల్లో గత ప్రభుత్వాల పరిపాలన నేతల పనితీరు గురించి మేము మాట్లాడ వద్దని కోరటం ఎంతవరకు సమంజసం?

శ్రీ భూమా నాగిరెడ్డి (నంద్యాల): (మైకు లేకుండా) సార్, వారు రూల్స్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. వారు మాట్లాడడానికి మీరు ఏ విధంగా అనుమతి ఇస్తున్నారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు..

(పోడియం ముందున్న వై.ఎస్.ఆర్‌సీ సభ్యులు వెనుతిరిగి వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు. )

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా,

(ఈ దశలో అధికార పార్టీకి చెందిన కొంతమంది సభ్యులచే అంతరాయం )

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, ఇక్కడ ఇంతమంది సభ్యులం ఉన్నాం. ఇక్కడేమి జరుగుతుందో రాష్ట్రం మొత్తం టీవీలలో చూస్తున్నారు.

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం )

మనం ఇక్కడ వ్యవహరిస్తున్న తీరుకూడా రాష్ట్రం మొత్తం చూస్తోంది. నేను ఒకే ఒకటి చెప్ప దలచుకున్నాను. ఈ మూడు నెలల్లో మొన్న చర్చ మొదలు పెట్టే సమయానికి 11 హత్యలు జరిగాయి. చర్చ మొదలు పెట్టిన తరువాత, చర్చకోసం పట్టు పడుతున్న నేపథ్యంలోనే నిన్న వినుకొండలో రెండు హత్యలు జరిగాయి. ఈ రోజు ఉదయం శింగనమలలో ఇద్దరు వ్యక్తులమీద దాడి జరిగి ఒక వ్యక్తి చనిపోవడం.

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం )

నేను ఒకటే అడుగుతున్నాను. ఈ మూడు నెలలు కాలంలోనే జరిగిన 14 హత్యల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు చూస్తే వారు కరెక్ట్‌గా అనుసరిస్తున్నారా లేదా అనే విషయంలో అనుమానం వస్తోంది. ఆ తీరులో మార్పు రావాలనే విషయంపై ఈ రోజు ఇక్కడ చర్చ జరగాలి. ఎంత సేపటికీ గతంలోకి వెళ్లి అవాస్తవాలను మాట్లాడుకుంటూ పోతే ఈ చర్చ కొనసాగదు. నేను ఒకటే అడుగుతున్నాను ఈ చర్చను తప్పుదోవ పట్టించేందుకు పరిటాల రవి అంటారు. నేను ఒక్కటే అడగదలచుకున్నాను.

పరిటాలరవి హత్యపై విచారణ జరింది. తరువాత దోషులను గుర్తించారు. కోర్టులు తీర్పులు ఇచ్చాయి. దోషులకు శిక్ష కూడా పడింది. చంద్రబాబు నాయుడు గారికి కూడా తెలుసు. అధ్యక్షా, తాము చేస్తున్నవి సత్య దూరమైన ఆరోపణలు అని, చంద్రబాబు నాయుడు గారికి తెలుసు. చంద్రబాబునాయుడు గారికి తెలిసినప్పటికీ కూడా వారు ప్రభాకర్ రెడ్డి గారికి , జేసి.దివాకర్ రెడ్డి గారికి ఎంఎల్ఏ, ఎంపీ టికెట్స్ ఇచ్చి తమ పార్టీలోకి చేర్చుకున్నారు. నిజంగా అది వాస్తమే అయితే, తప్పే జరిగి ఉండి ఉంటే వారిని తమ పార్టీలోకి ఎందుకు చేర్చుకుంటారు? ఎంపీ, ఎంఎల్ఏ టికెట్స్ ఎందుకు ఇస్తారు అని వారిని అడుగుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అది అవాస్తవం కాబట్టే ప్రభాకర్ రెడ్డి, దివాకర్ రెడ్డి గారిని ఎంపీ, ఎంఎల్ఏ టికెట్స్ ఇచ్చి తమ పార్టీలోకి చేర్చుకున్నారు అన్నది జగమెరిగిన సత్యం.

(ఈ దశలో అధికార పార్టీకి చెందిన సభ్యులచే అభ్యంతరం)

ఈ చర్చ అన్నది పాజిటివ్‌గా జరగాలి అంటే, ఈ చర్చలద్వారా ఒక అర్థం రావాలి అంటే, చనిపోయిన 14మంది కుటుంబాలకు మంచి చేయాలి అని ఉంటే దయఉంచి ఈ రకంగా గతానికి  వెళ్లి గతంలో చేస్తున్న అవాస్తవమైన ఆరోపణలు చేయడం కాదు. వారు పరిటాల రవి అంటారు. మా వారు వంగవీటి మోహన్ రంగా అంటారు. ఎందుకు ఈ రాజకీయాలు అని నేను అడుగుతున్నాను.

(ఈ దశలో అధికార పార్టీకి చెందిన సభ్యులచే అభ్యంతరం)

దయచేసి వారు పరిటాల రవి అని చెప్పడం మానేయండి, వంగవీటి మోహన్ రంగా గారి పేరును మా వాళ్లు చెప్పడం మానేస్తారు. ఈ చర్చను చనిపోయిన 14మందిని గురించి కొనసాగించండి. చనిపోయిన ఆయా కుటుంబాలకు ఏమి చేస్తారన్నది చెప్పమనండి. పోలీసుల దగ్గరకు వెళ్లిన కేసులు నమోదు చేయని పరిస్థితుల్లో ఈ వ్యవస్థ నడుస్తోంది. ఆ పోలీసులచేత ఎంక్వైరీలు కరెక్ట్‌గా జరిపించమని చెప్పండి. కరెక్ట్‌గా ఎంక్వైరీలు జరిపించి చనిపోయిన కుటుంబాలకు మేలుచేసే కార్యక్రమాలు చేయమని చెప్పండి. మనకు తెలియని వ్యక్తులు ఎవరైనా ఉంటే, ఎక్కడో తమిళనాడు రాష్ట్రంలోనో మరెక్కడనో మనుషులు చనిపోతే, మనిషి చేసిన తప్పకు మనుషులు చనిపోతే, చనిపోయిన వారి కుటుంబాలకు కొంతమందికి రూ.5లక్షల వరకు మరికొంతమందికి ఇంకా ఎక్కువగా పరిహారం చెల్లిస్తున్నాం. అటువంటిది ఇక్కడ ఒక పథకం ప్రకారం ఒక మనిషిని ****** చేసే స్థాయికి ఈ రాజకీయ వ్యవస్థ దిగజారిపోతే, ఇక ఆ కుటుంబాన్ని ఎవరు ఆదుకుంటారు? ఇప్పటికైనా నేను అడుగుతున్నాను. నేను ఎవరిమీద పలానా పని చేశారు అని వేలెత్తి చూపలేదు. నేను అడుగుతున్నది ఒక్కటే ఈ వ్యవస్థలో మార్పు రావాలి. పోలీసు అధికార్లుకు అధికారం ఇవ్వండి. తప్పు చేసిన వారిని శిక్షించే అధికారం ఇవ్వండి. ఈ వ్యవస్థలో మార్పు వస్తుంది. ఈ రోజు అధికారంలో మీరున్నారు. రేపు అధికారంలోకి మేము వస్తాం. ఎవరు అధికారం లోకి వచ్చినా కూడా హత్యా రాజకీయాలకు పురికొల్పడం కరెక్ట్ పద్ధతి కాదు అని చెప్పి దయచేసి తెలుసుకోమని సలహా ఇస్తున్నాను.

(ఈ దశలో అధికార పార్టీకి చెందిన సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి సభ్యులు అందరూ సహకరిస్తే, చక్కగా చర్చించుకునేందుకు అవకాశం ఉంటుంది. భాస్కరరెడ్డి గారు మాట్లాడుతూ దివంగతులైన కొంతమంది వ్యక్తుల గురించి, చరిత్ర గురించి మాట్లాడారు. తరువాత ఇటు పక్షానికి చెందిన వారు మాట్లాడారు. అలా కాకుండా శాంతి భద్రతల గురించి ఈ రోజు చర్చించాల్సిన అంశంపై మాట్లాడాల్సిందిగా కోరుతున్నాను. ఉమా మహేశ్వర రావు గారూ, మీరు సంక్షిప్తంగా ఉన్న అంశంపై మాట్లాడండి.

శ్రీ బి. ఉమామహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారు, అలాగే వాళ్ల ఎం.ఎల్.ఏ.లు కొన్ని విషయాలు చెప్పారు. సభలో లేని వాటి గురించో, లేని వాళ్ల గురించో చెప్పారు. సభలో లేని వాళ్లు గురించి

*** Expunged as ordered by the Chair

ఎత్తింది వాళ్లే అధ్యక్షా. మేం మాట్లాడుతున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గురించి. మీది వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని మీరు మర్చిపోతున్నారు. అది కూడా వాళ్లు తెలుసుకోవాలి. అలానే సభలో లేనివాళ్ల గురించి మాట్లాడవద్దు అంటే, అసలు ఆ ఎం.ఎల్.ఏ. హత్యలో పాత్రధారి, సూత్రధారి అయిన శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారు ఇక్కడే ఉన్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు)

ఆయన గురించి మాట్లాడాలి. ఇది ఎవరో చెప్పింది కాదు అధ్యక్షా వాళ్ల పి.ఎ. సూట్‌కేస్ బాంబు కేసులో నిందితుడు శ్రీ దంతులూరి కృష్ణ చెప్పారు. పులివెందులలో ఇంటిపక్కన ఉన్న వాళ్ల పి.ఎ. చెప్పారు అధ్యక్ష. ఇంకో విషయం అధ్యక్షా.

(ప్రతిపక్ష పార్టీ నాయకులు వెల్‌లోకి వచ్చి, మరియు పోడియాన్ని కూడా చుట్టిముట్టారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఉమా మహేశ్వరరావు గారూ, సబ్జెక్ట్‌కి పరిమితమై మాట్లాడండి.

శ్రీ బి. ఉమామహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్): ఇంకో సహచరుడు మంగలి కృష్ణ చెప్పారు.

(ప్రతిపక్ష పార్టీ నాయకులు వెల్‌లోకి మరియు పోడియం దగ్గరికి వచ్చి రూలింగ్ ఇవ్వాలని పట్టుపట్టారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఉమా మహేశ్వరరావు గారూ, ఇక ముగించండి.

శ్రీ బి. ఉమామహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్): ఇది నేను చెప్పినవి కాదు. మా దగ్గర పోలీసులకి ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్లు ఉన్నాయి అధ్యక్షా. 2001 వ సంవత్సరంలో ఈ సూత్రధారి జగన్మోహన్ రెడ్డిగారి సూచన మేరకే మొట్టమొదటిసారి పులివెందుల నుంచి వచ్చిన కిరాయి హంతకులు ఆరోజున సూట్‌కేస్ బాంబు పెట్టి పరిటాల రవిగారిని చంపాలని చూశారు. ఆవిషయం ఆరోజున ముందే పసిగట్టి ఇన్ఫర్మేషన్ ఇచ్చిన పరిస్థితిలో పోలీసులు అరెస్ట్ చేస్తే ఆరోజున పూర్తిగా వాళ్ల పి.ఎ.ను వాళ్ల అనుచరులు చంపారు అధ్యక్షా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఉమా మహేశ్వరరావు గారూ, ఇక ముగించండి.

శ్రీ బి. ఉమామహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఇంకో విషయం. సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి గారు, శ్రీమతి రోజాగార్లు చెబుతున్నారు. శ్రీ భూమానాగిరెడ్డి

గారి సతీమణి దివంగత  మహిళ శ్రీమతి శోభానాగిరెడ్డిగారు ఆరోజు ఆయనతోనే ఉన్నారు. ఆమె ప్రత్యక్షంగా బయటికి వచ్చి మాట్లాడారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఉమా మహేశ్వరరావు గారూ,  ఇక ముగించండి.

శ్రీ బి. ఉమామహేశ్వర రావు(విజయవాడ): శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి సెలవిచ్చిన హత్య అని చెప్పి,  ఆరోజున శ్రీమతి శోభానాగిరెడ్డిగారు మాట్లాడారు.  ఇదే సభలో ఉన్న శ్రీ భూమా నాగిరెడ్డిగారు, శ్రీమతి రోజాగారు మాట్లాడారు. ఇవాళ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూగారు కూడా మాట్లాడారు. ఇవాళ వీళ్లు గతం మర్చిపోయి శ్రీ వంగవీటి మోహన్ రంగాపేరు ఎత్తుతున్నారు.  వంగవీటి మోహన్ రంగా పేరు ఎత్తే అర్హత కూడా వీళ్లకి లేదు అధ్యక్ష.  వంగవీటి మోహన్ రంగా పేరు ఎత్తే అర్హత  శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారికి లేదు.

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు మైక్ కట్‌చేయమని గౌరవసభాపతిని కోరడమైనది)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఉమా మహేశ్వరరావు గారూ,  ఇక ముగించండి.

శ్రీ బి. ఉమామహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్): ఎందుకంటే ఆరోజు ఇదే ప్రతిపక్షనేతగా ఉన్న ఆనాటి  వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విజయవాడకు వచ్చి నేరస్తులను శిక్షిస్తానని చెప్పి, నేరస్తులను కారులలో తిప్పుకుని, వాళ్లని ఎం.ఎల్.ఏ.లుగా చేసి, వాళ్లకి ఆస్తులను అప్పజెప్పిన ఘనత శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారిది.  ఈరోజు వీళ్లు మాట్లాడుతున్నారు.  ఈరోజు ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలను సర్వనాశనం చేస్తున్నది ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే.  అది కప్పిపుచ్చుకోవటానికి 19మంది అని, 18 మంది అని మళ్లీ 14 మంది అని వాళ్లు మాట్లాడుతున్నారు. ఇది కరెక్ట్ కాదు.  రాజమండ్రి ఎ.టి.ఎం.లో శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి రూ.7 కోట్లు [****]***  ఘన చరిత్ర వీళ్లకుంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఉమా మహేశ్వరరావు గారూ,  ముగించండి.

---

[***] Expunged as ordered by the Chair

అలాగే వైజాగ్‌లో నాగమల్లేశ్వరి అనే మహిళతో దొంగనోట్లను చలామణి చేయిస్తున్న ఘనత వీళ్లది. బంగారపు దుకాణాల్లో ఎం.ఎల్.ఏల పేర్లు చెప్పి దొంగ బంగారం అమ్మించిన ఘనత వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీదే. మేం ఒకటే మాట్లాడుతున్నాం. మేం దీనిమీద ఎంత సమయానికి అయినా చర్చకు సిద్ధమే. ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి చరిత్ర, మా చరిత్ర రెండింటినీ కూడా పూర్తి స్థాయిలో చర్చిద్దాం.

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు మైక్ కట్‌చేయమని గౌరవసభాపతిని కోరడమైనది)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మీరు కూర్చోండి, మీకు కూడా అవకాశం ఇస్తాను.

శ్రీ బి. ఉమామహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్)ః వాళ్ల తాతల దగ్గర నుంచి హత్యలు చేసి బతికినటువంటి ఘనత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారిది అయితే, పరిపాలనలో ***, *** ఉక్కుపాదం మోపి, అడుగులు తొక్కినటువంటి చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిది అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః దయచేసి మీ స్థానాల్లో కూర్చోండి.. ఉమా మహేశ్వరరావు గారూ, కూర్చోండి. యామిని బాలగారూ, మాట్లాడండి.

(ప్రతిపక్ష నాయకులు రూలింగ్ ఇవ్వమని గౌరవ ఉపసభాపతిని కోరారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః స్పీకరు గారు ప్రొసీడింగ్స్ చూసి రూలింగ్ ఏదైనా ప్రకటిస్తారు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ప్రొసీడింగ్స్ చూస్తే రూలింగ్ ఇవ్వబడుతుంది. దయచేసి కూర్చోండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి మైకు లేకుండా మీరు రూలింగ్ ఇస్తారనుకొని మేం వెల్ లోంచి మా సీట్లలోకి వచ్చాం సర్. మీరు మళ్లీ వాళ్లకే మైకు ఇస్తే ఎలా సర్ అన్నారు)

---

*** Expunged as ordered by the Chair

మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌: యామిని బాలగారూ, మాట్లాడండి.

శ్రీమతి యామిని బాల (సింగనమల): అధ్యక్షా, ఎక్కడైతే ఎర్రచందనం దొంగలు, ఎక్కడైతే ఎటిఎం దొంగలు, ఎక్కడైతే హత్యా రాజకీయాలు, ఎక్కడైతే హత్య చేసి, మళ్లీ మేం ఓదారుస్తాం, ఏది చేసినా కేరాఫ్ అడ్రెస్ 101, 108, అమెరికాలో అయితే 911 అనేటట్టు ఒకే అడ్రెస్. అన్నీ ప్రతీ ఒక్కటి కూడా మాయను కప్పిపుచ్చుకుని...

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ప్రతిపక్ష సభ్యులు వినాలి. ఎక్కడైతే, ఏదైతే చెడు అనేదానికి కేరాఫ్ అడ్రస్ ప్రతిపక్షం. దయచేసి గౌరవ సభ్యులందరూ కూడా చక్కగా వినాలి. ఎక్కడైతే అవినీతి ఉందో, ఎక్కడైతే ఆర్థిక నేరాలున్నాయో గత ప్రభుత్వం గురించి చర్చించేటప్పుడు ఇక్కడున్న సభ్యులకు ఎందుకంత బాధ? అంటే ఎక్కడైతే అవినీతి ఉందో, కేరాఫ్ అవినీతి అడ్రెస్ మాదే అన్నట్టు, వారెందుకు స్పందిస్తున్నారో గమనించాలి. ప్రతిపక్ష నాయకులుగారు ప్రశాంతంగా కూర్చున్నారు సంతోషం. వారి సభ్యుల్ని కూడా కూర్చోబెడితే నిజాలు మాట్లాడుకుందాం.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : ఉమా మహేశ్వర రావు గారూ దయచేసి ముగించండి.

శ్రీ బి.ఉమామహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, వాస్తవాలు మాట్లాడినా కూడా ఆన్ రికార్డులో ఉన్నవి చెప్పినా కూడా వినే ఓపిక లేని ప్రతిపక్ష నాయకుణ్ణి, ఎం.ఎల్.ఏ.లను ఇక్కడే చూస్తున్నాం. అధ్యక్షా, మేము రికార్డుల్లో ఉన్నవి చెప్తున్నాం. లేనివేమీ చెప్పట్లేదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : ఉమా మహేశ్వర రావు గారూ, దయచేసి ముగించండి.

శ్రీ బి.ఉమామహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, వాళ్ళు 14మంది చనిపోయారని అంటున్నారు. అనంతపురం జిల్లాలోని ఒక చిన్న ఘర్షణలో ఇంట్లో అన్నదమ్ములు కొట్టుకొని చనిపోతే దానిని కూడా ప్రభుత్వ హత్య అంటే ఎలా? ప్రభుత్వ హత్యలు చేసీ చేసీ అలవాటు పడిపోయిన ప్రతిపక్ష నాయకుడికి అన్నీ అలాగే కనబడుతున్నాయి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : ఉమా మహేశ్వర రావు గారూ, దయచేసి ముగించండి. మీరు విషయానికి పరిమితమై మాట్లాడండి.

శ్రీ బి.ఉమా మహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్)ః అధ్యక్షా, పంపుల దగ్గర కొట్టుకొని చనిపోయినా ప్రభుత్వం హత్యలు చేయించినట్లు ఎర్రచందనం దొంగలు వాటాలు కుదరక తన్నుకొని చనిపోయినా అది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హత్య అంటున్నారు. ఇది కరెక్టు కాదు. గతంలో ఈరాష్ట్రాన్ని తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు పరిపాలించిన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఈప్రభుత్వం నడుస్తోంది. మేము ఎటువంటి పరిస్థితుల్లో శాంతికి విఘాతం కలిగించం.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ః దయచేసి ముగించండి.

శ్రీ బి.ఉమా మహేశ్వర రావు(విజయవాడ సెంట్రల్)ః *** ***ఎవరైనా సరే, వారి పీచమణచి, మహిళలకి, ప్రజలకి రక్షణ కల్పించడమే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యంగా ఉన్నదని తమద్వారా మనవి చేస్తున్నాను.

(మైకు కట్ చేయబడింది. అయినా సభ్యులు శ్రీ బి.ఉమా మహేశ్వర రావు మాట్లాడే ప్రయత్నం చేశారు.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః (ఉమా మహేశ్వరరావుగారిని ఉద్దేశించి) దయచేసి మీరు కూర్చోండి. ఎస్ కొడాలి నాని గారూ,

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని) (గుడివాడ)ః అధ్యక్షా, మొన్న మేము శాంతి భద్రతలపై చర్చ పెట్టమని అడిగే సమయానికి గత మూడు నెలల్లో 11 మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హత్యగావించబడ్డారు. ఈ రెండు, మూడు రోజుల్లో గుంటూరు జిల్లాలో ఇద్దరు, అనంతపూర్ జిల్లాలో ఒక్కరు హత్యకు గురయ్యారు. గత ప్రభుత్వాలో లేక అంతకు ముందు ఏమి చేశారో... అనేదానిని గురించి చర్చ పెట్టమని మేము అడగడంలేదు.

(కొందరు అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం.)

అధ్యక్షా, మా పార్టీకి సంబంధించిన 14 మంది మరణించారు.

(శ్రీ బి.ఉమా మహేశ్వర రావు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు.)

*** Expunged as ordered by the Chair

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఉమా మహేశ్వర రవుగారూ, మీరు కూర్చోండి.

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని) (గుడివాడ): అధ్యక్షా, మొన్న జరిగిన ఎన్నికల సందర్భంగా కొన్నిచోట్ల తెలుగుదేశం కార్యకర్తలకు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు చిన్న చిన్న ఘర్షణలు జరిగాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని హత్యలు దాకా వెళితే వారు *** *** కావచ్చు. ఈ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని, వారెవరైనా కూడా 'వారిని మేము వదిలి పెట్టము' అనే మెసేజ్ ఇవ్వమని మేము ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే అధ్యక్షా, ఈరోజు కొందరు పార్టీ పెద్దలు మాట్లాడుతూ, వారు చెప్పిన వాదనలను విన్నట్లైతే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వారి పది సంవత్సరాల పరిపాలనలో 180మందినో, 200ల మందినో చంపారు. ఇప్పుడు మేము అధికారంలోకి వచ్చాం కాబట్టి, మీ కార్యకర్తల్నో, నాయకుల్నో చంపుతామని చెప్పేవిధంగా వాళ్ళు చర్చించే పద్ధతి ఉంది.

(కొందరు అధికార పక్ష సభ్యులు అభ్యంతరం తెలియజేసారు.)

ఈరోజు మా కార్యకర్తలు, నాయకులు దాడులకు గురై, హత్యలకు గురై పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి కేసులు పెడితే, పోలీసులు కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. పోలీసు యంత్రాంగం అక్కడున్నటువంటి తెలుగుదేశం నాయకులు చెప్పే మాట వింటోంది. కానీ, ఇద్దరికీ న్యాయం చేయాలనేటువంటి పరిస్థితుల్లో పోలీసు యంత్రాంగం లేదు. కాబట్టి ఈ విషయమై చర్యలు తీసుకుని పోలీసులను నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశాలివ్వవలసిందిగా కోరడానికి మేమీ చర్చను కోరాం. గత పది సంవత్సరాల నుంచి చర్చిద్దామని వీళ్ళంటున్నారు. దానికంటే ముందున్న వాళ్ళ పాలన జరిగిన 10 సంవత్సరాల గురించి మేము కూడా చర్చించదలిస్తే, ఎవరు ఎంత నిజాయితీపరులో ఈ రాష్ట్ర ప్రజలకు తెలుస్తుంది.

( అధికార పక్ష సభ్యులు శ్రీ ఉమా మహేశ్వర రావు, మరికొంత మంది అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

బాబూ, కూర్చో నాన్నా నువ్వు ప్రొద్దున్నే టీ.వీ.లో చర్చకు వెళతావు కాదా. కూర్చో అన్నా. నన్ను ఒక్క నిముషం మాట్లాడనీ.

(సభలో సభ్యుల నవ్వులు)

*** Expunged as ordered by the Chair

గతంలో మా ప్రభుత్వం అధికారంలో లేదు. ఇక్కడున్నటువంటి శ్రీ వై.ఎస్.జగన్ మోహన రెడ్డి గారు గతంలో ముఖ్యమంత్రి కాదు. ఆయన పార్టీ స్థాపించి మూడు సంవత్సరాలవుతోంది. మేము అధికారంలో లేనప్పుడు, మా పార్టీ తరపునుంచి వారి మీద దాడులు జరిగేటువంటి అవకాశమే లేదు. గతంలో ఐదు సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న రోశయ్య గారి ప్రభుత్వానికీ, శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వానికీ మద్దతు తెలిపి, ఆ పార్టీని అధికారంలో ఉంచిన ఘనత కూడా వీళ్ళదే.

(కొందరు వైఎస్సార్‌సీపీ సభ్యులు షేమ్, షేమ్ అంటూండగా, కొందరు అధికార పక్ష సభ్యులు అభ్యంతరం తెలియజేయసాగారు)

ఆరోజు ఒక ప్రతిపక్ష శాసనసభ్యుడిగా, అది పనికిరాని ప్రభుత్వమని శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డి గారికి వ్యతిరేకంగా ఓటు వేసినందుకు, అప్పటి ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించినందుకు, నన్ను డిస్‌క్వాలిఫై చేసి, సంవత్సరం ఇంటిదగ్గర కూర్చోబెట్టినటువంటి వాళ్ళు అధ్యక్షా, వీళ్ళు.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అదేవిధంగా, నందిగామ నియోజకవర్గం, కృష్ణాజిల్లాలోని గొట్టిముక్కల గ్రామం నేషనల్ హైవేకు, కంచికచర్ల గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో గూడే సెల్వరాజ్ అనే మాపార్టీ కార్యకర్త తలను పగలగొట్టడం జరిగింది. హాస్పిటల్‌కు తీసుకువెళితే కుట్లుకూడా పడ్డాయి. అక్కడున్న సర్పంచ్ శ్రీ రామారావుగారు పోలీసులకు ఫోన్ చేసి 'మా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులున్నాయి. కాబట్టి మీరు మా గ్రామానికి వచ్చి అల్లరి మూకలను అరెస్ట్ చేయమ'ని అడిగారు. ఆయన స్టేషన్‌కు వెళ్ళి చెప్పడం కూడా జరిగింది. అయితే, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

అదే గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వైస్‌సర్పంచ్‌గా శ్రీ అల్లోకం కృష్ణారావు గారు చాలా యాక్టివ్‌గా పనిచేసే వారు. ఆయనకు 60 సంవత్సరాల వయస్సు. ఆరోజు సమారు 11.00 గంటల ప్రాంతంలో, దాదాపు 40, 45 మంది తెలుగుదేశం నాయకులైతేనేమి, కార్యకర్తలైతేనేమి స్వైరవిహారం చేస్తూ, ఆయన ఇంటికి వెళ్ళి, ఆయనను బయటకు లాక్కొచ్చి, కర్రలతో, రాడ్లతో కొట్టి చంపినటువంటి పరిస్థితి ఉంది. ఆయన భార్య వీళ్ళ కాళ్ళా, వేళ్ళా పడినా కూడా వాళ్ళు ఆయనను వదలలేదు. ఆ తరువాత అక్కడి నుండి గుదే అప్పారావు గారింటికి వెళ్ళి ఆయన ఇల్లంతా కూడా పగులగొట్టారు. ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు, గ్రామానికి కనీసం ఒక్క కానిస్టేబుల్ కూడా రాకుండా, పోలీసు యంత్రాంగం పనిచేయకుండా..., మరి ఆ గ్రామంలో ఆయన చావుకు కారణమైనది ఈ ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. గౌరవ మంత్రిగారు శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు గారి ఇంటికి ఆ గ్రామం రెండు కిలోమీటర్ల

దూరంలో ఉన్నటువంటి పరిస్థితి. ఆ గ్రామానికి నేనూ, మా నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు వెళ్ళినప్పుడు, ఇది పక్కాగా రాజకీయ హత్య, ఇక్కడున్న మంత్రి ప్రోద్బలంతోనే జరిగిందని అక్కడ అందరూ తెలిపిన పరిస్థితి ఉంది.

(అధికార పక్ష సభ్యుల అభ్యంతరంతో సభకు అంతరాయం.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః త్వరగా ముగించండి.

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని) (గుడివాడ)ః ఒక్క నిముషం అధ్యక్షా. శ్రీ పరిటాల రవి గారు హత్య గావించబడిన తరువాత తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రబాబునాయుడు గారు ఆరోజు ఎన్.టి.ఆర్.ట్రస్టు భవన్ నుంచి మాట్లాడుతూ ఆ హత్య కేసులో శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు, శ్రీ జె.సి.దివాకర రెడ్డిగారు, శ్రీ జె.సి.ప్రభాకర రెడ్డి గారు కూడా ఉన్నారని అభియోగాలు మోపడం జరిగింది. ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు దానిపైన సి.బి.ఐ. ఎంక్వైరీ వెయ్యడం, వీళ్ళకి ఆ కేసులో ప్రమేయం లేదని చెప్పి సి.బి.ఐ. తెలపడం, ఆ తరువాత కోర్టు కేసులో ముద్దాయిలకు శిక్ష పడటం, శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారికి, శ్రీ జె.సి.దివాకర రెడ్డి గారికి, శ్రీ జె.సి.ప్రభాకర రెడ్డి గారికి ఆ కేసులో సంబంధంలేదని జడ్జిమెంట్ కూడా ఇచ్చారు.

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరం, సభకు అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, అదేవిధంగా శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి గురించి అక్కడ (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) ఉన్న వారు *** *** అని అనేక రకాలైన అభియోగాలు నిండు సభలో చేశారు. ఆయన లేరు కాబట్టి వారి తరపున రెండు మాటలు చెబుతాను. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారంటే డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి. ఆయనకు పది మందికి ప్రాణం పోయడం తెలుసు గాని ప్రాణం తీయడం తెలియదు.

(అధికారపక్షం నుంచి సభకు అంతరాయం)

నిరుపేద, అనారోగ్యంతో చనిపోతున్న వారిని బ్రతికించడానికి 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం వల్ల ఎంతో మందికి ప్రయోజనం కలిగింది, ఎంతో మందికి ప్రాణం పోశారు. మానవ రూపంలో ఉన్న దేవుడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

*** Expunged as ordered by the Chair

ఈ రాష్ట్రంలో 5 సంవత్సరాలు శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, పేదల కోసం పాటుపడిన విధానం ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చనిపోయిన తరువాత ఆయన తనయుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 67 సభ్యులను రాష్ట్ర ప్రజలు గెలిపించారు. రాష్ట్రంలో బీజేపి, జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీకి కలిపి 1,34,00,000 ఓట్లు వస్తే, మా పార్టీకి 1,30,00,000 ఓట్లు వచ్చాయి. ఈ రాష్ట్రానికి ప్రతిపక్ష హోదాలో ఉండమని ప్రజలు మమ్మలను దీవించి ఈ సభకు పంపించారు.

గతం గురించి మాట్లాడవలసి వస్తే, శ్రీ వంగవీటి మోహనరంగా హత్య, తెలుగుదేశం పార్టీ స్థాపకుడు–పదవి, పార్టీ కోసం ఆయనను ఏ రకంగా అవమానించి, ఆయన చావుకు కారణమయ్యారో వాటిని కూడా చర్చించాల్సి ఉంటుంది.

(అధికారపక్షం నుంచి అభ్యంతరాలు)

ఇటీవల జరిగిన 14 హత్యలపై సిట్టింగ్ న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించి, ఇటువంటి హత్యలు పునరావృతం కాకుండా చూడాలని మిమ్మలను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దేవినేని ఉమమహేశ్వర రావు(మైలవరం)ః అధ్యక్షా, కంచికచర్ల గ్రామం గొట్టిముక్కలలో దాదాపు 29 రాజకీయ హత్య కేసులు నమోదయ్యాయి. అందులో సుమారు 20 కేసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై పెట్టడం జరిగింది. ఆ గ్రామంలో జరిగిన సాధారణ హత్యకి రాజకీయ రంగు పులిమి తెలుగుదేశం పార్టీ చేయించిందని శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు ఆ గ్రామానికి రావడం జరిగింది. అదేవిధంగా అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో సాధారణ హత్య జరిగితే దానికి రాజకీయం ముడిపెట్టి దానిని కూడా 11 హత్య కేసులలో కలిపి రాజకీయ హత్యగా చూపిస్తున్నారు. సర్కారీ హత్య అంటే తండ్రి రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని ఆ రోజు శ్రీ పరిటాల రవిని పట్టపగలు పార్టీ ఆఫీసులో చంపించింది శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కాదా? అది రాజకీయ హత్యా? సర్కారీ హత్యా?

ఆ రోజు శ్రీ గాలి జనార్ధన్ రెడ్డితో కలిసి ఐరన్ ఓర్ దోచుకోడానికి తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని శ్రీ పరిటాల రవిని హత్య చేయించింది శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కాదా? గుండె మీద చేయివేసుకొని చెప్పమనండి.

శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఆరోజు ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడుతూ చీఫ్‌విప్‌గా ఈ పాపాలు కడగడానికి నాకు 3 నెలలు పట్టింది, తనను స్పీకర్‌గా చేస్తామని హామీ ఇవ్వడం వలన తాను ఆ విధంగా చేశానని చెప్పిన మాట వాస్తవమో, కాదో అని శ్రీ జగన్మోహన్ రెడ్డి గారిని చెప్పమనండి. శ్రీ పరిటాల రవి హత్యలో శ్రీ జగన్మోహన్ రెడ్డి పాత్రధారి కాదా? గుండె మీద చేయి వేసుకొని సమాధానం చెప్పమని సవాల్ చేస్తున్నాను.

(అధికారపక్ష, ప్రతిపక్ష పార్టీ సభ్యుల మధ్య వాదోపవాదాలు)

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, మంత్రి గారు ఎక్కడకి వెళ్లారో కనపడ్డం లేదు. ఏదేదో మాట్లాడారు. నేను, నాని కొందరు ఎంఎల్ఏలు గొట్టిముక్కల గ్రామానికి వెళ్ళాం. హత్యలో పోలీసులు ఏ మాత్రం చర్యలు తీసుకోకుండా ఉండడానికి కారణం మంత్రి గారు అని గ్రామస్థులు ఆరోపించారు.

(అధికారపక్షం నుంచి అభ్యంతరాలు)

గ్రామంలో వారు ఆరోపణలు జరిగాయనే చెబుతున్నాము తప్ప, అటువంటి కడుపుమంటలో, ప్రాణాలుపోయిన బాధలో నుంచి వారు చెబుతున్నారే తప్ప, అంతకన్నా నాని మాట్లాడింది ఏదీ లేదు. ఏ పాపం తెలియని నాపై..............

(అధికారపక్షం నుంచి అంతరాయం)

వాస్తవం చెబుతున్నాను. మీరు (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి), కాంగ్రెస్ పార్టీ ఇద్దరూ కలిసి కోర్టులో నాపై కేసులు వేస్తారు. శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడడానికి శ్రీ చంద్రబాబు నాయుడు అవిశ్వాస తీర్మానంలో ఓటు వేయకుండా ఆ ప్రభుత్వాన్ని కాపాడారు. ఈ రోజు జరుగుతున్న చర్చాంశనీయం ద్వారా చనిపోయిన 14 మంది కుటుంబాలకు భరోసా ఇవ్వమని కోరుతున్నాం. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించేలా ఆదేశాలివ్వమని కోరుతున్నాం. ఎక్కడో చనిపోతే రూ.5 లక్షల పరహారం ఇస్తున్నారు. నరకబడిన వారికి కనీసం రూ.20 లక్షలు ఇవ్వాలని దానిపై చర్చ పెట్టమని ఆ చనిపోయిన కుటుంబాలకు తోడుగా ఉండాలని కోరుతున్నాం.

(అధికారపక్ష పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఈ రోజు జరుగుతున్న చర్చ ఏమంటే కేవలం బురదజల్లడమే తప్ప ఇలాంటి పరిణామాలు భవిష్యత్తులో జరగకుండా చూస్తామని ఏ మంత్రి దగ్గర నుంచి భరోసా రాకపోవడం నిజంగా దౌర్భాగ్యం. ఇప్పటికైనా గ్రామాలలో ఏమి జరుగుతున్నదో తెలుసుకోండి. మంత్రి గారు మాట్లాడుతూ 20 కేసులు నమోదయ్యాయన్నారు. ఏ ఒక్కరు కూడా ఒకరినొకరు

పొడుచుకున్న పరిస్థితికి ఎవరూ పోలేదన్న విషయాన్ని మంత్రి గారు గమనించాలి. మనం రెచ్చగొట్టి హత్యల దాకా తీసుకొనిపోతే ఈ వ్యవస్థ కుప్పకూలిపోతుందన్న విషయం మరచిపోవద్దని, ఇప్పటికైనా కళ్లు తెరవాలని అధికారపక్షానికి తెలియజేస్తున్నాను. ఈ విధంగా రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదు. ఈ రోజు మీరు అధికారంలో ఉండొచ్చు, రేపు మేము వస్తాం కాని ఈ విధంగా రాజకీయాలు చేయడం సరైనది కాదు. అధికారపక్షాన్ని డిమాండ్ చేస్తున్నాను. సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని, పోలీసులకు తగు ఆదేశాలు ఇవ్వాలని అధికారపక్షాన్ని కోరుతూ, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి(చంద్రగిరి): అధ్యక్షా, వారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, పది సంవత్సరాలు ప్రధాన ప్రతిపక్షనాయకులుగా ఉన్నారు. ఈ చట్ట సభల్లో తాను చాలా కాలంగా సభ్యునిగా ఉన్నారు. అది నిజం కూడా. ఇటువంటి వ్యక్తి పరిపాలన కిరణ్‌కుమార్ రెడ్డి లాగా ఉండదు, మమ్మల్ని రాజకీయ ప్రత్యర్థులుగా చూస్తారు తప్ప శత్రువులుగా చూడరు, ప్రతిపక్షంలో ఉండవచ్చునని నేను అనుకున్నాను. నేను కొత్త శాసనసభ్యుడిని కాబట్టి సభ ముందు ప్రమాణం చేసి చెబుతున్నాను. నేను అబద్ధం చెప్పే వ్యక్తిని కాను. ఆ స్థాయి, వయస్సు, అనుభవం నాకు లేదు. నేనొక మాట చెబుతాను. ఒక రోజు తెల్లవారుజాముననే పేపర్ చూశాను. చెవిరెడ్డి భాస్కరరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైందని ఉండడంతో నాకు అర్థం కాలేదు. నేను పోలీసు అధికారులకు వెంటనే ఫోన్ చేసి అడిగాను. (మైక్ కట్)

(అంతరాయం)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్): అధ్యక్షా, చెవిరెడ్డి భాస్కరరెడ్డి గారు బహుశా యువకుడు కావచ్చు. నాకు మతిభ్రమణ లేక కాదు. 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయాలలో మచ్చ లేని చరిత్ర, పోలీసు స్టేషన్ గడప తొక్కని చరిత్ర బుచ్చయ్య చౌదరిది. శేషాచలం అడవులలోకి నేను ఎర్ర చందనంకోసం వెళ్లలేదు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులను కబ్జా చేయలేదు. పి.వి.నరసింహారావు గారి మీద చెప్పులు వేయలేదు. (శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి) మీలాగా నేను చెప్పులు వేసినవాడిని కాదు. క్లీన్ ఇమేజ్‌తో వచ్చాను. మతిభ్రమణతో కాదు, మతి ఉండే మాట్లాడుతున్నాను. మీ శాసనసభ్యుడు నీకు ప్రాణరక్షణ కోరితే నీ పేరు ఎత్తాను తప్ప నాకు అంత కర్మ పట్టలేదు, పట్టబోదు. జాగ్రత్త సుమా. *** అహంకారంతో

*** Expunged as ordered by the Chair

పెచ్చరిల్లిపోతే జరగబోయే పరిణామాలు తెలుసుకో. నా కళ్ల ఎదురే నేను ఎన్నో చూశాను, నీవు ఒక్క లెక్క కాదని తెలియజేస్తున్నాను.

(శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌ః దయచేసి కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, శాంతిభద్రతలు కాపాడాలి. అదే సందర్భంలో నీతులు చెప్పడం కాదు, మనం ఏ విధంగా వ్యవహరిస్తున్నామో, ఏ విధంగా చేశామో, గత చరిత్ర కూడా దృష్టిలో పెట్టుకోవాలి. (ప్రధాన ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి) జగన్మోహన్ రెడ్డి గారూ, నవ్వవద్దండీ.

(శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌ః భాస్కరరెడ్డి గారూ, బుచ్చయ్య చౌదరి గారు ఏ సందర్భంలో మీ పేరు ప్రస్తావించారో చెప్పారు. మీరు తరవాత మాట్లాడారు. దాని గురించి ఉపన్యసించాల్సిన అవసరం లేదు. మీకు మరో సందర్భంలో అవకాశం ఇస్తాను. మీరు పేరు ఇవ్వండి. దయచేసి కూర్చోండి. మీరు చెప్పాల్సింది చెప్పేశారు, ఇక కూర్చోండి. మీ సభ్యులు మాట్లాడేటప్పుడు అవకాశం ఇస్తాను. అప్పుడు మాట్లాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు రెండు మూడు విషయాలు చెప్పారు. ఆనాడు విజయవాడలో రెండు కుటుంబాల మధ్య ఉన్న పోరులో విజయవాడ నగరం మీద పెత్తనం చేయడం కోసం అటూ ఇటూ రెండుపక్కలా కూడా హత్యకు గురయ్యారు. వంగవీటి మోహనరంగా, దేవినేని నెహ్రూ కుటుంబాల మధ్య జరిగిన పోరాటంలో వారి అన్నదమ్ములు హత్యకు గురయ్యారు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఆ రోజున దేవినేని నెహ్రూ గారి తమ్ముడిని చిలకలూరిపేట దగ్గర దాడిచేసి హత్య చేసిన పర్యవసానంగా వంగవీటి మోహన రంగా హత్య జరిగింది. వంగవీటి మోహన రంగా హత్య జరిగిన తర్వాత రాజశేఖర రెడ్డి గారు కుల వైషమ్యాలు రెచ్చగొట్టి దహనకాండ చేసి కృష్ణా, గుంటూరు జిల్లాలను సర్వ నాశనం చేసిన విధానాన్ని ఒకసారి గమనంలోకి తీసుకొంటే రాజకీయ స్వార్థం కోసం ఏ విధంగా ప్రజలను బలిచేశారో ఒకసారి ఆలోచించాలి. జగన్మోహన్ రెడ్డిగారిని ఒక విషయం అడుగుతున్నాను. మంగలి కృష్ణతో మీకు పరిచయం ఉందా, లేదా? లేక

బాల్య స్నేహితుడిని మరిచిపోయారా? అలాగే బాలికన్ను ఎవరో తెలుసా, తెలియదా అని నేను అడుగుతున్నాను. ఒకసారి జైలు సందర్శకుల రికార్డులు చూస్తే తమరు జైలుకు వెళ్లి కూడా పరామర్శించి వచ్చిన సంఘటనలు కూడా జైలు రికార్డులలో ఉన్నాయి. ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారి మీద బాంబు దాడి చేస్తే .....................

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడతారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఎంక్వైరీలు జరిగాయి. అది కాక అడ్డగోలుగా ఆయన ఆరోపణలు చేస్తుంటే కనీసం నేను చెప్పేది వినడానికి కూడా ఓపిక లేకపోతే ఎలా ఉంటుంది? చేయని తప్పుకు మీ అందరు *** *** మాటలు అనిపించుకోవాలంటే నాకు ఎలా ఉంటుంది?

**(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)**

MR.DEPUTYSPEAKER: Jaganmohan Reddy garu, control yourself. దయచేసి కూర్చోండి.

**(అధికారపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చారు)**
**(అంతరాయం)**

These comments will not go on record**.** Please control yourself.

(Treasury Bench Members rushed to the podium)

(YSRCP Members trooped into the Well of the House)

(Interruptions)

Jaganmohan Reddy garu, please sit down.

(Interruptions continued)

(అధికార పార్టీ సభ్యులు వియ్ వాంట్ జస్టిస్ అంటూ పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair

The House is adjourned for 10 minutes.

**(The House then adjourned for 10 minutes at 1-27pm.)**

...

**(విరామానంతరం సభ తిరిగి మ.1.44 గం.లకు ప్రారంభమైనది**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)**
**--xx--**

(సభ ప్రారంభం కాగానే శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి "పాయింట్ ఆఫ్ ఆర్డర్" అన్నారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్): అధ్యక్షా, డిబేట్ నడుస్తున్నప్పుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు అనుభవరాహిత్యం అనుకోవాలా, లేక అహంకారం అనుకోవాలా లేక *** *** అనుకోవాలా మమ్మల్ని అందరూ *** అని ఎలా మాట్లాడారు? తక్షణం ఆయన ఈ సభకు క్షమాపణ చెప్పాలి. 16 నెలలు జైల్లో చిప్పకూడు తిన్నాకూడా మార్పు వచ్చినట్లుగా లేదు. దయచేసి తక్షణం ఆయన ఈ సభకు క్షమాపణ చెప్పాలి. మాకే కాదూ, మమ్మల్ని అందర్నీ ఎన్నుకున్న కోట్లాది మంది ఓటర్లకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలి. *** ఆయనా లేక మనమా?

(ఈ సందర్భంలో వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER: Buchaiah Chowdary garu, please control yourself. దయచేసి కూర్చోండి. దయచేసి సభ్యులందరూ కూర్చోండి.

శ్రీ పి.శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): సార్, ఈరోజు ప్రతిపక్ష నాయకులుగా ఉన్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఈ సభను, ఇక్కడున్న సభ్యులను అతి దారుణంగా అవమానం చేసిన పరిస్థితుల్లో ఆ గౌరవ సభ్యుణ్ణి సస్పెండ్ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉంది. 16 నెలలు జైలులో ఉండి, జైలు జీవితాన్ని గడిపి, జైలు తిండి తిన్న ఆయన *** లేకుండా ఈరోజు గౌరవ సభ్యులను అవమానించేలా మాట్లాడినందుకు ఆయన బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. ఆయన మాట్లాడిన పదాన్ని రికార్డుల నుంచి తొలగించమని మిమ్మల్ని కోరుతూ ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఆయన క్షమాపణ చెప్పాలని మీద్వారా మనవి చేస్తున్నాను.

---

*** Expunged as ordered by the Chair

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి సభ్యులందరూ కూర్చోండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః స్పీకర్ సార్, నాకైతే ఈరోజు ఈ సంఘటన చూసిన తరువాత చాలా బాధ కలుగుతున్నది. వాళ్లకు నవ్వు రావచ్చు, కానీ ఈ సభలో దాదాపు 20 సంవత్సరాల సుదీర్ఘకాలం శాసన సభ్యుడిగా ఉన్నాను. నాతోపాటు చాలా మంది సభ్యులు సుదీర్ఘకాలం శాసన సభ్యులుగా అటు ప్రతిపక్షంలోనూ, ఇటు అధికార పక్షం లోనూ ఉన్నారు. కానీ సభలో ఇటువంటి పరిస్థితి గానీ, సంఘటన గానీ ఎప్పుడూ చూడలేదు. ఇది ఒక అత్యున్నతమైన సభ. ఎందరో మహానుభావులు ఈ సభలో వున్నారు. గతంలో పుచ్చలపల్లి సుందరయ్య గారు, తరిమెల నాగిరెడ్డి గారు లాంటి మహానుభావులు ఎంతో మంది ఉన్న సభ ఇది. ఇటువంటి సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వ్యక్తి సంయమనం కోల్పోయి మాట్లాడారు. అధ్యక్షా మేము వారి దయా దాక్షిణ్యాల మీద ఇక్కడకు రాలేదు. మీరు గానీ, మేము గానీ అందరూ ప్రజలచేత ఎన్నుకోబడిన వారం. అటువంటి మమ్మల్ని ఉద్దేశించి వారు వాడిన పదజాలం ఏమిటి? వారు వాడిన పదజాలంలో వారి యొక్క భావజాలం ఏమిటి? వారి యొక్క అహంకారపూరితమైన వైఖరి ప్రస్ఫుటంగా కనబడుతోంది. నేను కోరేది ఒక్కటే. ఇది అత్యున్నత సభ. సభా గౌరవానికి భంగం కలిగే విధంగా సభను అవమానించే విధంగా, సభలో వున్న సభ్యులను అవమానించే విధంగా, ప్రజలను అవమానించే విధంగా మాట్లాడిన గౌరవ ప్రతిపక్ష నాయకులు బేషరతుగా సభకు క్షమాపణ చెప్పిన తరువాతనే మీరు ఏ ఎజెండానైనా తీసుకోండి. ఖచ్చితంగా వారు సభకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉంది. సభా గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత కూడా మీమీద వుంది. కాబట్టి ఈ సభా గౌరవాన్ని కాపాడే ప్రక్రియలో వారు ఈ సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి)ః అధ్యక్షా, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. సామాన్యుడికి కూడా ఎటువంటి న్యాయం జరిగే పరిస్థితి లేదు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వాళ్లు మొరపెట్టుకుంటే కూడా పోలీసులు చెవుల్లో దూది పెట్టుకుంటున్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సభ జరుగుతున్నది.

ఈ సభ ద్వారా ఒక మెసేజ్ పంపిద్దాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా మనమందరం ప్రవర్తిద్దామని ఈ చర్చలో మాట్లాడుతుంటే బాధ్యత కలిగిన మంత్రులు, సీనియర్ సభ్యులు కూడా కనీస బాధ్యత లేకుండా సభలో లేని వ్యక్తిని గురించి,[***] *** పూర్తిగా రూపుమాపిన వ్యక్తిని గురించి నరరూప రాక్షసుడని రకరకాల మాటలు మాట్లాడుతుంటే, ఒక మనిషి

[***] Expunged as ordered by the Chair

ఆశయంతో, ఏ మనిషైతే పేద ప్రజలకు మేళ్లు చేశాడో ఆ రకంగా పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చి, పేద ప్రజల దగ్గరకు వెళ్లితే వారు చూపిన  ఆదరణను చూసి కుళ్లుతో కుతంత్రంతో వీళ్లు మొదటి నుంచి ఆరోపణలు చేస్తున్నారు.

ఎటువంటి సంబంధం లేకుండా అవినీతి పైన మాట్లాడతారు. ఆ విషయాలను తేల్చడానికి కోర్టులు ఉన్నాయి, కోర్టులు తేల్చాల్సి ఉంది. అన్యాయంగా ఏ విధంగా ఇరికించారో దేశ వ్యాప్తంగా అందరికీ తెలుసు. కోర్టులో ఉన్న విషయాన్ని మరిచి, బాధ్యత లేకుండా అన్-పార్లమెంటరీ పదాలను వాడుతూ సభ్యులను సభను తప్పుత్రోవ పట్టించే విధంగా మాట్లాడుతున్న మాటల మీద రూలింగ్ అడిగాము. అప్పుడు రూలింగ్ రాలేదు. వాళ్లు చేసే ఆరోపణలన్నీ కూడా సత్యదూరమైనవే. అటువంటి ఆరోపణలు చేయొద్దు. సభను ఆర్డర్లో పెట్టుకుందాం. కేవలం ఈ మూడు నెలల్లో జరిగిన సంఘటనల మీద మాట్లాడదామని మా నాయకుడు కోరితే దాని మీద ఇష్టానుసారం మాట్లాడటతారు. ఏది ఏమైనా ఈ సభలో గౌరవం అన్నది ఉండాలి. ఆ గౌరవం తప్పి మాట్లాడుతున్నది ఎవరో ఒక్కసారి రికార్డులను వెరిఫై చేయండి.

(అంతరాయం)

శ్రీ కాలువ శ్రీనివాసులు (రాయదుర్గం)ః అధ్యక్షా, ఇక్కడ శాంతిభద్రతల మీద చర్చ జరుగుతున్నది. వాళ్ల అభిప్రాయాలు  వాళ్లు చెబుతున్నారు, మా అభిప్రాయాలు మేము చెబుతున్నాము.  శాసనసభలో కొన్ని సాంప్రదాయాలు, కొన్ని పద్ధతులు, కొన్ని నియమాలు ఉంటాయి. లక్షల మంది ప్రజలచేత ఎన్నుకోబడిన శాసనసభ్యులను అవమానపరచే విధంగా మాట్లాడిన ప్రతిపక్ష నాయకుడి చేత మీరు క్షమాపణలు చెప్పిస్తారా లేక వారిని ఈ సభ నుండి బయటకు పంపిస్తారా అనేది చెప్పకుండా ఈ సభ జరిగే అవకాశం లేదు. ఎందుకంటే ఈరోజు ఆయన అవమానకరంగా మాట్లాడింది మమ్మల్ని గురించి కాదు. మమ్మల్ని ఎన్నుకున్న ప్రజానీకాన్ని గురించి. ఈ రాష్ట్రంలో మూడు దశాబ్దాల పాటు [***]*** రాజకీయాలను నమ్ముకొని, రాజకీయ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వంశానికి వారసుడు ఆయన. మూడు తరాలుగా నేరాలను నమ్ముకొని నేరాలను రాజకీయాలుగా మార్చుకొని, వందల మందిని హత్యలు చేయించి అనేక ఆర్థిక నేరాలకు పాల్పడిన ఒక ఆర్థిక *** శాసనసభకు వస్తే ఏ విధంగా ప్రవర్తిస్తాడో ఈరోజు మనం కళ్లారా  చూశాము. కాబట్టి కచ్చితంగా ఆయన మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి. చెప్పిన తర్వాతనే శాసనసభ ముందుకు వెళ్లుతుంది. ఖచ్చితంగా

[***] Expunged as ordered by the Chair

మేము డిమాండ్ చేస్తున్నాం బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలి, అది మాకు కాదు మమ్మల్ని ఎన్నుకున్న ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలి.

(అంతరాయం)

MR.SPEAKER: Please listen to what I say. Jagan Mohan Reddy garu, you are the Leader of the Opposition. లీడర్ ఆఫ్ ది హౌస్ తర్వాత ప్రాధాన్యత మీకు ఉంటుంది.

(అంతరాయం)

Let me speak. Please control yourself and co-operate with the Chair. Please be seated and listen to me. Whenever you stood and asked for an opportunity, it was given. Your priority is No.2 in the House. లీడర్ ఆఫ్ ది హౌస్ తర్వాత, ఎప్పుడు మీరు అడిగినా అవకాశం ఇచ్చాము. మీరు మాట్లాడుతున్నారు. కానీ ఈ రోజు మీ అబ్జర్వేషన్స్‌లో, మీ ఫీలింగ్స్‌లో అన్-పార్లమెంటరీ మాట దొర్లింది అంటున్నారు. But to your stature, it is not good. You made a sweeping remark in the House that I never heard. కాబట్టి హుందాతనంగా మీరు ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. Please listen. I will also verify the records today. If there are any derogatory and unparliamentary words, they will be removed from the records. So, please be seated. The sweeping remark made by you is not only unparliamentary but is also. irresponsible. This is my observation. I leave to the Leader of the Opposition to make a comment on it. I will also go through the records and if there are any unparliamentary and derogatory words, the same will be removed from the records.

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, నా గురించి మాట్లాడిన వారి గురించి నేను ఉపయోగించిన ఒక్క పదం ఇంతగా మీకు ఇబ్బంది కరంగా ఉందా?

MR.SPEAKER: It is not to me alone but pertains to the entire House. నేను సిన్సియర్‌గా, సీరియస్‌గా, వెల్ విషర్‌గా చెబుతున్నాను.

(ఈ దశలో అధికార పక్షానికి చెందిన కొందరు సభ్యులు వారి స్థానాలను విడిచి గౌరవ సభాపతి పోడియం వద్దకు వచ్చి "క్షమాపణ చెప్పాలి.. అంటూ నినాదాలను చేశారు.)

ప్లీజ్.. దయచేసి కూర్చోండి. He is speaking. You please listen to what he says. ఏమి మాట్లాడతారో వినండి. మీరందరూ దయచేసి కూర్చోండి. ప్లీజ్.. వారు మాట్లాడటానికి

నిలబడ్డారు. ఏమి మాట్లాడతారో వినండి. వినకుండా తొందరపడతారేమిటి. Please resume your seats. Please withdraw from the Well and go back to your seats.

(ఈ దశలో అధికార పక్షానికి చెందిన కొందరు సభ్యులు "క్షమాపణ చెప్పిన తర్వాతనే మాట్లాడే అవకాశాన్ని వారికి ఇవ్వండి.. అంటూ గౌరవ సభాపతికి విజ్ఞప్తి చేయసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, నా గురించి, నేను అన్న ఒక్క మాట గురించి, నా గురించి మాట్లాడిన వారి మీద నేను అన్న ఒక మాట గురించి ఇంతగా చెబుతున్నారు. ఇదే సభలో మీరు నన్ను *** *** అన్నారు. ఏ మాదిరిగా అది న్యాయము అని మిమ్మల్ని అడుగుతున్నాను.

MR.SPEAKER: Confine yourself with regard to the derogatory and sweeping remark made by you.

SRI Y.S.JAGANMOHAN REDDY(PULIVENDULA): Yes, you please verify the records. సీ ద రికార్డ్స్ అధ్యక్ష, వాళ్లు అన్న మాటలు, *** అన్నారు, *** అన్నారు. మా పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఉద్దేశించి *** అన్నారు. ఈ మాటలన్నింటినీ వారు వాడారు.

MR.SPEAKER: No.

(ఈ దశలో అధికార పక్షానికి చెందిన కొందరు సభ్యులు వెల్‌లోకి వచ్చి తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేయసాగారు)

...

మిస్టర్ స్పీకర్: జగన్ మోహన్ రెడ్డి గారు మీకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. Please come to the point. Confine yourself to the point which you have mentioned. దయచేసి వెళ్లి కూర్చోండి. Let him explain. Please co-operate and withdraw from the well.

(వెల్‌లో ఉన్న అధికారపక్షం సభ్యులు సర్వ శ్రీ కె.అచ్చెన్నాయుడు, చింతమనేని ప్రభాకర్, శ్రీమతి యామినిబాల తదితరులు వారి స్థానాలకు వెనుదిరిగారు)

(అంతరాయం)

పితాని సత్యనారాయణ గారూ, మీరు మాట్లాడండి.

---

*** Expunged as ordered by the Chair

శ్రీ పితాని సత్యనారాయణ (ఆచంట): అధ్యక్షా, ఈరోజు గౌరవ ప్రతిపక్షనాయకులు సభలో మాట్లాడిన పదజాలం సభలోని సభ్యులందరినీ బాధించింది. అందరూ బాధాతప్తంతో ఉన్న మాట వాస్తవం. సభలో జరిగే చర్చలో అనేక అంశాలు ప్రస్తావనకొస్తాయి. రాజకీయనాయకులకుండే ఒక అర్హత అనుకోండి, అనర్హతో అనుకోండి రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ఎవరికైనా సరే రాజకీయ విమర్శలొస్తాయి, పొగడ్తలొస్తాయి, అవినీతి ఆరోపణలొస్తాయి, సద్విమర్శలొస్తాయి, ఇంకా అనేకం రావడమనేది సహజం. సభ జరిగేసమయంలో వచ్చే వాటిని ప్రతిపక్షం నుంచి గానీ, అధికారపక్షం నుంచి గానీ సమస్యలొస్తాయి. కానీ విమర్శలను తిప్పికొట్టడమనే అంశంపైనే దృష్టి సారించాలి తప్ప ఆవేశపూరితమైన మాటలు మాట్లాడితే అది రాజకీయ జీవితంలో మచ్చగా మిగిలే కార్యక్రమమే అవుతుంది. అందుచేత గౌరవ ప్రతిపక్షనాయకులతో పాటు అధికారపక్షం సభ్యులు అందరం సభా సాంప్రదాయాలను గౌరవించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రస్తుతం ఎదురైన పరిస్థితిని సరిదిద్దుకునే ప్రయత్నాన్ని గౌరవ ప్రతిపక్షనాయకులు చేయవలసిన అవసరముంది. సభలో ప్రతిపక్షనాయకులు వాడినటువంటి పదజాలాన్ని విత్‌డ్రా చేసుకుంటే సభా సాంప్రదాయాలను వారు గౌరవించినవారవుతారు. కాబట్టి భేషజాలకు పోకుండా హుందాగా గౌరవ ప్రతిపక్షనాయకులు సభకు క్షమాపణలు చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): స్పీకర్ సార్, ఈ ప్రజాస్వామ్యం పట్ల, ఈ సభ పట్ల మీకున్న గౌరవంతో ఈరోజున నిర్దేశించిన అజెండాను ప్రక్కన బెట్టి ప్రతిపక్షనాయకుల మాటను మన్నించి అజెండా చివరన ఉన్న సబ్జక్ట్‌ను ముందుకు తీసుకువచ్చి మీరు అజెండాను సవరించారు. అది ఈ హౌస్‌కు మరియు ప్రజాస్వామ్యానికి మీరిచ్చిన గౌరవంగా నేను భావిస్తున్నాను. ఈనాటి అజెండా ఏమిటంటే ప్రశ్నోత్తరాలు, వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టే కార్యక్రమం, తదుపరి సాధారణ బడ్జెట్‌పైన చర్చ తరువాత లా అండ్ ఆర్డర్ సబ్జక్ట్. కానీ గౌరవ ప్రతిపక్షనాయకులు కోరారు కాబట్టి మీరు చర్చకు అనుమతించారు. మీరిచ్చే రూలింగ్ పైన గానీ, మీరు చెప్పే ప్రతి మాటను గౌరవించాల్సిన అవసరం సభలోని ప్రతి సభ్యుడిపైన ఉంది. తద్వారా మా యొక్క ఉనికి మరియు తదుపరి కార్యక్రమాలుంటాయని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా ఎవరూ భేషజాలకు పోకూడదు. సభా సాంప్రదాయాలు తెలిసో, తెలియకో ఎవరైనా సభ్యుడు సభలో ఒక అన్ పార్లమెంటరీ పదాన్ని వాడినప్పుడు ఆ పదాన్ని మీరు గమనిస్తారు. తప్పక సరిదిద్దే సర్వాధికారం మీకుంది. మీరు ఆ దిశగా చెప్పే ప్రతి మాటను మేం గౌరవించాల్సిన అవసరముంది. గౌరవ ప్రతిపక్షనాయకులకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి భేషజాలకు పోకండి. ఎవరో నిర్మించినటువంటి సభ కాదిది. ఎప్పటినుంచో వస్తున్న సభా సాంప్రదాయాలను సభ్యులందరూ గౌరవించాల్సి ఉంది. ప్రజా విలువలతో కూడుకున్న సభ ఇది. మీరు సమానంగా అధికారపక్షాన్ని, ప్రతిపక్షాన్ని చూస్తున్నారు. ఇరువురికీ మాట్లాడే అవకాశాన్ని సమానంగా ఇస్తున్నారు. ఇందాక ప్రతిపక్షపార్టీ సభ్యుడు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడారు. కానీ వారి మాటలు సభను రెచ్చగొట్టే విధంగా ఉంది. అలాకాకుండా హుందాగా

సభ్యులు మాట్లాడాలి. మీరిచ్చిన ఆదేశాన్ని గౌరవించి గౌరవ ప్రతిపక్షనాయకులు సభకు క్షమాపణ చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి): అధ్యక్షా, ఈరోజు గౌరవ ప్రతిపక్షనాయకుడు సభలో శాసనసభ్యులనుద్దేశించి ప్రసంగించిన మాటలు మాత్రం చాలా అభ్యంతరకరంగా ఉన్నాయి. ఆక్షేపణీయకరంగా ఉన్నాయి. నాకు తెలిసి ఇది పద్నాల్గవ శాసనసభ. ఈ పద్నాల్గవ శాసనసభ వరకు కూడా ఏ ప్రతిపక్షనాయకుడు ఇంత కఠోరమైన వ్యాఖ్యలు చేసి ఉండరని నేను భావిస్తున్నాను. శాసనసభ చరిత్రలోనే ఈ సంఘటన మరచిపోలేని మచ్చగా నిల్చిపోతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ప్రతిపక్షనాయకుడు చేసిన ప్రసంగం మాకందరికీ అవమానమే గాకుండా మమ్మల్ని ఎన్నుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలకు కూడా జరిగిన అవమానంగా నేను భావిస్తున్నాను. అంతేగాకుండా ఈరోజున రాష్ట్రంలోని శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కు గానీ, విలువలు గానీ వై.ఎస్.ఆర్.సి.పి.కి లేదని నేను భావిస్తున్నాను. కారణమేమిటంటే, అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో వీళ్లు [***]*** పెంచి, పోషించి, పెద్దచేసి, నీరు పోసి, నారు పోసి ఒక మహా వటవృక్షంగా మార్చిన ఘనత ఒక డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుందని మేం భావిస్తున్నాం. వారి హయాం అంతా అరాచకాలు, అక్రమాలు,అన్యాయాలు, దౌర్జన్యాలు, దోపిడీలతో పరిపాలన జరిగింది. లక్షలాది మంది ప్రజలు ప్రాణాలను కోల్పోయారు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జ్యోతుల నెహ్రూ, భూమా నాగిరెడ్డి, జి.రవికుమార్ తదితరులు వారి స్థానాల్లో నుంచి వెల్ వైపుకు రాసాగారు)

(సభకు అంతరాయం)

**MR.SPEAKER: The House stands adjourned to meet again at 9.00 a.m. tomorrow.**

**(Then the House adjourned at 2.06 p.m. to meet again at 9.00 a.m. on Saturday, the 23rd of August, 2014.)**

---

[***] Expunged as ordered by the Chair